# విద్యుత్ ఘాతంతో రెండు ఇల్లు దగ్ధం

- ఒక వ్యక్తి సజీవ దహనం..
- సంఘటన స్థలాన్ని సందర్శించిన ఎమ్మెల్యే - తహశీల్దార్..
- బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి పలు సంఘాల నాయకులు డిమాండ్..







2లో

సూర్య www.suryaa.com 18వ వసంతంలోకి...
ఖమ్మం భద్రాద్రి కొత్తగూడెం
శుక్రవారం 4, ఏప్రిల్ 2025 8 పేజీలు





# డ్రైవర్లు...
## "ఖాకీ చొక్క" ధరించండి...!

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)- మనం ఏ వృత్తిని చేసినా... ఆ వృత్తికి గౌరవం వచ్చేలా... ప్రభుత్వ నియమ, నిబంధనలకు అనుగుణంగా నడవాల్సి ఉంటుంది. ఈ విషయంలో ఏ ఒక్కరూ అతీతులు కాదనే విషయం అందరికీ తెలిసిందే. కానీ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో కొందరి వ్యవహార శైలి అందుకు పూర్తి భిన్నంగా ఉంటుంది. ఇక అసలు విషయానికి వస్తే కొందరు ఆటో డ్రైవర్లు, టాక్సీ డ్రైవర్లు వాహనాలు నడిపే సమయంలో ఖాకీ చొక్కా ధరించాలనే నిబంధన ఉంది. బస్టాండ్ సెంటర్లో ఉన్న టాక్సీ సర్వీస్ పాయింట్‌లో ఏ ఒక్క డ్రైవర్ కూడా ఖాకీ చొక్క ధరించిన పాపానపోవట్లేదు. అదేవిధంగా ఒకప్పుడు వందల సంఖ్యలో ఉన్న ఆటోలు ప్రస్తుతం వేల సంఖ్యలో ఉన్నాయి. బాధ్యత ఉన్న కొందరు ఆటో డ్రైవర్లు మాత్రం ఖచ్చితంగా ఖాకీ చొక్క ధరించి తమ ఆటోలను నడుపుకుంటూ జీవనోపాధి పొందుతున్నారు.

2లో




- భగ్గుమన్న భారతీయ జనతా పార్టీ
- ఖమ్మంలో బీజేవైఎం నిరసన సెగ
- ప్రకృతి సంరక్షణ కోసం బి పోరాటం ఉధృతం
- భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు

# పచ్చని భూములను కొల్లగొట్టొద్దు



2లో

**ఖమ్మం , సూర్య బ్యూరో :** హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల వేలంపై ఆందోళన మిన్నంటుతోంది. విద్యార్థులు, విద్యార్థి సంఘాల నేతలు, పర్యావరణవేత్తలు, ప్రజాసంఘాలు నిరసన రథాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు. విద్యార్థుల నిరసనలపై పోలీసుల నిర్బంధ చర్యలతో దేశవ్యాప్తంగా విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. విద్యార్థులపై లాఠీచార్జ్, అరెస్టులపై ఆగ్రహంతో, ప్రజల గొంతుకు అన్యాయం చేస్తున్న ప్రభుత్వ తీరును ప్రశ్నిస్తూ భారతీయ జనతా పార్టీ (బీజేపీ), బీజేవైఎం సమరశంఖం పూరించింది. ఖమ్మం జిల్లాలో బీజేవైఎం ఆధ్వర్యంలో పెద్దఎత్తున నిరసన కార్యక్రమాలు జరిగాయి. నల్లబ్యాడ్జీలతో వీధుల్లోకి దిగి ప్రభుత్వ మొండివైఖరిని వ్యతిరేకిస్తూ పెద్ద ఎత్తున ర్యాలీలు నిర్వహించారు.



## చివరి గింజ వరకు ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు

రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి

- సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుంది



7లో

- 25 లక్షల 65 వేల మంది రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ
- కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి




## రైతులు నేరుగా రైతుబజార్‌లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు

- దళారులకు రైతు బజార్లో అవకాశం ఇవ్వకూడదు
- మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం



44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో పునఃనిర్మించిన రైతు బజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల

7వ పేజీలో...

# డ్రైవర్లు... "ఖాకీ చొక్కా" ధరించండి...!

మొదటి పేజీ తరువాయి

కానీ, కొందరు ఆకతాయిల తీరు వల్లే అసలు సమస్యలు వచ్చి పడుతున్నాయి. కొద్దిరోజుల క్రితం బస్టాండ్ సెంటర్లో ఒక ఇన్నోవా కారు యూ టర్న్ తీసుకునే క్రమంలో బస్టాండ్ సెంటర్లో ఆటో ట్రాలీని వెనుక భాగం నుంచి ఢీ కొట్టింది. ఆ ఆటో ట్రాలీలో డ్రైవర్ తో పాటుగా అతని కుమార్తె కూడా ఉంది. తప్పు ఇన్నోవా కార్ డ్రైవర్ దే కావడంతో కొద్దిసేపు వాగ్వివాదం జరిగినా చివరికి అంతా సద్దుమణిగింది. కానీ, సందులో సడే మియా అన్నట్లు ఒక ఆటోలో దూసుకువచ్చిన యువకుడు సదరు ఆటో ట్రాలీ డ్రైవర్ ను , అతని కుమార్తె పై ఒంటి కాలు మీద చిందులు తొక్కాడు. ప్రమాదం జరిగి ఎలాంటి ప్రాణనష్టం జరగకుండా ఊపిరి పీల్చుకున్న ఆ తండ్రికూతుళ్ళు కొద్దిసేపటి వరకు షాక్ లోనే ఉన్నారు. ఇంతలోనే ఆటోలో వచ్చిన యువకుడు ఆటోను రోడ్డుకు అడ్డంగా పెట్టి బస్టాండ్ సెంటర్లో సుమారు 20 నిమిషాల పాటు నానాయాగి చేశాడు. రూల్స్ అంటూ... రోడ్డు మీ తాత జాగిరా... అంటూ హడావిడి చేసిన ఆ యువకుడు తాను కూడా నిబంధనలకు అనుగుణంగా ఖాకీ చొక్కా ధరించాలని మర్చిపోయినట్లున్నాడు. అతన్ని క్షుణ్ణంగా పరిశీస్తే ఆటో డ్రైవర్ కి ఉండే ఒక్క లక్షణం కూడా లేదని స్థానికులే ముక్కున వేలేసుకున్నారు. ఇలాంటి ఘటలు రోజూ ఎక్కడో ఒక చోట తరుచూ జరుగుతూనే ఉన్నాయి. ముందు మనం బాధ్యత గా వ్యవహరించి... అవతల వారికి సుద్దులు చెప్తే బాగుంటుందని పలువురు బహిరంగంగానే విమర్శిస్తున్నారు. కొత్తగూడెం రైల్వే స్టేషన్ కి కూడా అర్ధరాత్రి, తెల్లవారు జామున రైళ్ల రాకపోకలు ఉంటాయి. రాత్రి సమయాల్లో బస్సులు దొరకని మహిళా ప్రయాణికులు కూడా ఖాకీ చొక్క ధరించకుండా వచ్చే డ్రైవర్ల పట్ల కొంత అనుమానం వ్యక్తం చేస్తున్నారు. కొంతమంది ఆటో డ్రైవర్లు ఖాకీ చొక్కాను ధరించి వాహనాలను నడపడం తమకేదో నామోషి అన్నట్లుగా తెగ ఫీలవుతున్నారు. ప్రయాణికులను అత్యవసరంగా వారి గమ్యస్థానాలకు చేర్చే టాక్సీ , ఆటో డ్రైవర్లు గౌరవప్రదంగా జీవించడం ఏమాత్రం తప్పు కాదని తెలిసినప్పటికీ... ఎవరో...ఏదో అనుకుంటారని భ్రమలో కొందరు వ్యవహరించడం వల్లే సమస్యలు వస్తున్నాయి. ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా టాక్సీ, ఆటో డ్రైవర్లు ఖచ్చితంగా వాహనాలు నడిపే సమయంలో ఖాకీ చొక్క ధరించేలా సంబంధిత అధికారులు నిక్కచ్చిగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

# పచ్చని భూములను కొల్లగొట్టొద్దు

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వానికి హెచ్చరికగా బీజేపీ నిరసనలను మరింత తీవ్రతరం చేయనున్నట్లు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు ప్రకటించారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీకి చెందిన 400 ఎకరాల భూమిని తెలంగాణ ప్రభుత్వం వేలానికి పెడతామని ప్రకటించడంతో తీవ్ర కలకలం రేగింది. విద్యార్థులు, అధ్యాపకులు, పర్యావరణవేత్తలు ఈ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు. పచ్చని చెట్లు నరుకుతుంటే, ప్రకృతి నాశనమైపోతుంటే, ప్రభుత్వం లాభాల కోసం భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులకు అప్పగించడాన్ని సమర్థించలేమని ఖమ్మం జిల్లా భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు నెల్లూరి కోటేశ్వరరావు స్పష్టం చేశారు. ఈ వ్యవహారంపై విద్యార్థుల నిరసనలను అణచివేయడానికి పోలీసులు లాఠీచార్జ్ చేయడంతో, ఈ విషయాన్ని తప్పుబడుతూ బీజేపీ నిరసన బాట పట్టింది. ఖమ్మం నగరంతో పాటు పలు మండలాల్లో భారీ స్థాయిలో నిరసనలు జరిగాయి. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా నాయకులు నల్లబ్యాడ్జీలతో రోడ్డెక్కి, ప్రభుత్వం తక్షణమే ఈ వేలాన్ని విరమించుకోవాలని డిమాండ్ చేశారు. ఖమ్మం జడ్పీ సెంటర్ వద్ద బీజేపీ కార్యకర్తలు బైఠాయించి ఆందోళన చేపట్టారు. భారతీయ జనతా పార్టీ ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. భాజపా జిల్లా అధ్యక్షుడు నెల్లూరి కోటేశ్వరరావు మాట్లాడుతూ, "సెంట్రల్ యూనివర్సిటీ భూమిని రియల్ ఎస్టేట్ మాఫియాకు అప్పగించేందుకు ప్రభుత్వం కుట్ర పన్నుతోంది. ఇది చెల్లదని, భూములను పరిరక్షించేందుకు తాము పోరాటం కొనసాగిస్తామని" హెచ్చరించారు. భూములను కాపాడాలని 22,000 మందికి పైగా ప్రజలు సంతకాలు చేసి పిటిషన్ సమర్పించారని, ప్రభుత్వం వెంటనే ఈ వ్యవహారంపై సమీక్ష జరపాలని ఆయన డిమాండ్ చేశారు. భూముల రక్షణ కోసం భాజపా నిరసన కార్యక్రమాలను మరింత ఉధృతం చేయనున్నట్లు ప్రకటించింది. "ఈ భూములను వేలం వేయాలని చూస్తే, భాజపా దీన్ని నిలువరించకుండా ఉండదు. ప్రభుత్వానికి మా పోరాట శక్తిని చూపించాల్సిన సమయం ఆసన్నమైంది" అని నేతలు స్పష్టం చేశారు. విద్యార్థులు, పర్యావరణవేత్తలు, రాజకీయ నేతలు భూమిని కాపాడాలన్న సంకల్పంతో ముందుకు సాగుతున్నారు. భవిష్యత్తులో ఈ నిరసన తారాస్థాయికి చేరుకునే అవకాశముంది.

**ప్రకృతి రక్షణకు ప్రజల సంఘీభావం.**

సెంట్రల్ యూనివర్సిటీ పరిసర ప్రాంతం నెమళ్ళు, జింకలు, అరుదైన తాబేళ్ల వంటి వన్యప్రాణులకు ఆశ్రయం ఇస్తోంది. ఈ భూమిని అభివృద్ధి చేయాలంటే, అటవీ సంరక్షణ చట్టం-1980 ప్రకారం కేంద్ర అనుమతి అవసరం. కానీ ప్రభుత్వం ఎలాంటి అనుమతి లేకుండానే ఈ ప్రదేశాన్ని వేలం వేయాలని చూస్తోంది. సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న వీడియోలు చెట్లను నరికి, భూమిని మునుపటి రూపాన్ని కోల్పోయేలా చేస్తున్న దృశ్యాలను చూపిస్తున్నాయి. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్ గౌడ్ , జిల్లా ఉపాధ్యక్షుడు దుద్దుకూరు కార్తీక్, బీజేవైఎం రాష్ట్ర నాయకులు ఈదుల భద్రం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు గోంగూర వెంకటేశ్వర్లు, రాష్ట్ర నాయకులు శీలం పాపారావు, సీనియర్ నాయకులు మందడపు సుబ్బారావు, దొడ్డ అరుణ, మంద సరస్వతి,జిల్లా నాయకులు సుదర్శన్ మిశ్రా,నల్లగట్ల ప్రవీణ్ కుమార్,రేఖ వెంకట సత్యనారాయణ, నల్లగట్టు ఉపేందర్ ఏలూరి నాగేశ్వరరావు, తౌడుపునూరి రవీందర్, భూక్య నాయక్, కుమిలి శ్రీనివాస్, జ్యోతుల యుగంధర్, నెల్లూరి బెనర్జీ, ఆచంటి కోటేశ్వరరావు, గడీల నరేష్ పిల్లలమర్రి వెంకట్, డికొండ శ్యామ్, రీగన్ ప్రతాప్, వలల రమేష్ , కందుల కృష్ణ , రుద్ర ప్రదీప్ రాహుల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ ఘాతంతో రెండు ఇల్లు దగ్ధం



**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండలంలో ప్రమాదవశాత్తు విద్యుత్ ఘాతకాని గురి అయి రెండు ఇల్లు దగ్ధమై, ఒక వ్యక్తి సజీవ దహనమైన సంఘటన బుధవారం జరిగింది. గ్రామస్తులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని పెద్దిరెడ్డిగూడెం పంచాయతీ టిడి బజార్లో బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ అవ్వడంతో షేక్ యాకుబ్ షేక్ గౌస్ పాషాలకు చెందిన ఇల్లు పూర్తిగా దగ్ధమయ్యాయి కుటుంబ సభ్యులు అర్వులు కేకలు వేస్తూ బయటకు రావడంతో పక్షవాతంతో బాధపడుతున్న షేక్ గౌస్ పాషా(35) మంటల్లో చిక్కుకొని సజీవ దహనం అయ్యాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. ఒక్కొక్క ఇంటిలో సుమారు అయిదు లక్షల మేర ఆస్తి నష్టం సంబంధించిందని బాధితులు కన్నీటితో వాపోయారు.

**సంఘటన స్థలాన్ని పరిశీలించిన తహశీల్దార్ :-** మండల పరిధిలోని టీడీ బజార్లలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో రెండు ఇల్లు దగ్గిరమైన సంఘటన స్థలాన్ని గురువారం తహశీల్దార్ దోమల జగదీశ్వర్ ప్రసాద్ పరిశీలించి ప్రమాదానికి గల కారణాలను బాధితులను అడిగి తెలుసుకున్నారు . దగ్ధమైన రెండేళ్ల కుటుంబాలకు ఒక్కొక్క కుటుంబానికి రూ 5 వేలు ఆర్థిక సహాయం, 30 కేజీల బియ్యం నిత్యవసర సరుకులు అందజేశారు., సంఘటన గురించి ఉన్నత అధికారుల దృష్టికి తీసుకువెళ్లి నష్టపరిహారం వచ్చేలా చర్యలు తీసుకుంటానన్నారు.

**బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి:-** ప్రమాదవశాత్తు విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తో ఇల్లు దగ్ధమైన రెండు ఇళ్లకు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలని, సజీవ దహనమైన వ్యక్తిని ప్రభుత్వ నష్టపరిహారం చెల్లించాలని సిపిఐ (ఎమ్) మండల కార్యదర్శి జంగిలి వెంకట రత్నం డిమాండ్ చేశారు.

**బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకుంటుంది ఎమ్మెల్యే జారే ఆదినారాయణ:** సంఘటన స్థలాన్ని ఎమ్మెల్యే జారే ఆదినారాయణ సందర్శించి బాధిత కుటుంబ సభ్యులను ఓదార్చారు. బాధితులను అన్ని విధాల ప్రభుత్వం ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు.

# వ్యవసాయ భూమి లో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది

**మండల కార్యాలయాల్లో రాజీవ్ వికాసం హెల్ప్ డెస్క్ లు ఏర్పాటు చేయాలి**

**సంపదను పెంచే పరిశ్రమలను స్థాపించాలి**

**ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులు త్వరితగతిన చేపట్టాలి**

**వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్**





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** వ్యవసాయ భూములలో ఫామ్ పాండ్ నిర్మాణం రైతుల ఆర్థిక అభివృద్ధికి నాంది అని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. జిల్లాలో పురోగతిలో ఉన్న ఉపాధి హామీ పనులు, జల్ సంచెయ్ జెన్ భాగీదారి, నర్సరీలలో మొక్కల పెంపకం, త్రాగునీటి పైపుల మరమ్మత్తు పనులు, ఇందిరమ్మ ఇండ్లు, రాజీవ్ యువ వికాసం, అంగన్వాడీలలో విద్యుదీకరణ తదితర అంశాలపై గురువారం ఐడిఓసి కార్యాలయం వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి సంబంధిత అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత ఆర్థిక సంవత్సరం ఉపాధి హామీ లక్ష్యాలను సాధించినందుకు అధికారులను అభినందించారు. ఉపాధి హామీ పథకంలో భాగంగా జిల్లాలో అన్ని వ్యవసాయ భూముల్లో ఫాం పాండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. జిల్లా వ్యాప్తంగా సుమారు 52 వేల బోర్లు వ్యవసాయ భూముల్లో ఉన్నాయని, కనీసం 50 వేల ఫామ్ పౌండ్ నిర్మాణాలను చేపట్టాలన్నారు. ఫాం పాండు నిర్మాణం ద్వారా చేపల పెంపకం, అజోల్ల పెంపకం వంటి వాటిని సాగు చేయడం ద్వారా రైతు ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చు అన్నారు. జిల్లాలో చేపడుతున్న ఫాం పౌండ్ త్రవ్వకాలు, మునగ సాగు వంటి వాటిని ఆదర్శంగా ఇతర జిల్లాలు తీసుకుని ముందుకు సాగుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ఉపాధి హామీ పథకం కూలీల అందరికీ జీవన జ్యోతి, జీవన సురక్ష పథకం గురించి పెద్ద ఎత్తున అవగాహన కల్పించాలని ప్రతి ఒక్కరికి ఆ పథకాల ప్రయోజనాలు వివరించాలని అధికారులను ఆదేశించారు. ఉష్ణోగ్రతలు అధికంగా ఉన్నందువలన ఉపాధి హామీ కూలీలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఎంపీడీవోలు క్షేత్రస్థాయిలో పర్యటించి కూలీలకు అన్ని సౌకర్యాలు అందుతున్నాయా లేదా అనే పర్యవేక్షించాలని ఆయన ఆదేశించారు. జల్ సంచెయ్ , జెన్ భాగీదారి కార్యక్రమంలో భాగంగా గ్రామాలలో ప్రభుత్వ కార్యాలయాలు, ఆసుపత్రులు, రెసిడెన్షియల్ పాఠశాలలు, వసతి గృహాలు మరియు ప్రభుత్వ స్థలాలో ఎన్ని ఇంకుడు గుంతలు త్రవ్వడానికి అవకాశం ఉందో సోమవారం లోగా నివేదికలు అందించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పాఠశాలలో ఉపాధ్యాయులు, అమ్మ ఆదర్శ కమిటీ సభ్యులతో కలిసి ఉద్దేశించిన పరిమాణంలో ఇంకుడు గుంతల నిర్మాణాలు సమన్వయంతో చేపట్టాలన్నారు. ఏ గ్రామంలో అయితే ఎక్కువ ఇంకుడు గుంతలు నిర్మాణం చేపడతారు వారిని ఆగస్టు 15న 5 గురికి సన్మాన కార్యక్రమం చేయడం జరుగుతుంది అని తెలిపారు. స్వచ్ఛభారత్ లో భాగంగా మంజూరైనటువంటి మరుగుదొడ్ల నిర్మాణం వారంలోగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల పరిష్కారం కోసం చేపడుతున్న పైప్ లైన్ల మరమ్మత్తుల వివరాలను ప్రజా ప్రతినిధులకు తెలియజేయాలని, పనులు పూర్తి చేయడంలో నాణ్యత పాటించాలని, ఇంకా ఎక్కడైనా త్రాగునీటికి అవసరమైన పైప్ లైన్ ల వివరాలను అందించాలన్నారు. మారుమూల ప్రాంతాలలోని ప్రతి ఇంటికి త్రాగునీటి సరఫరా జరిగేలా తగు చర్యలు చేపట్టాలని కలెక్టర్ ఆదేశించారు. జనవరి 26న మంజూరైనటువంటి ఇందిరమ్మ ఇండ్ల గ్రౌండింగ్ పనులను త్వరిత చేపట్టాలని అధికారులను ఆదేశించారు. రాజీవ్ యువ వికాసం దరఖాస్తు చేసుకోవడానికి ఏప్రిల్ 14 వరకు గడువు ఉందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని అన్ని అంగన్వాడీ కేంద్రాలలో విద్యుత్ సమస్యలను పరిష్కరించాలని, అన్ని అంగన్వాడి కేంద్రాల్లో లైట్లు, ఫ్యాన్లు ఉండే విధంగా పనులను చేపట్టాలన్నారు. సన్న బియ్యం పంపిణీ పథకం అమలులో భాగంగా ప్రతి మండలంలో ఒకచోట స్థానిక శాసనసభ్యులచే సన్న బియ్యం పంపిణీ పథకం ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. పెన్షన్ దారుడు ఎవరైనా చనిపోతే వారి వివరాలను ఆన్లైన్లో పొందుపరుస్తూ వెంటనే పెన్షన్ దారుని భార్య కు పెన్షన్ మంజూరు అయ్యే విధంగా వితంతు పెన్షన్ లేదా 57 సంవత్సరాలు పైబడిన వారికి వృద్ధాప్య పింఛన్ మంజూరయ్యే విధంగా ఆన్లైన్లో అప్డేట్ చేయడం ద్వారా వెంటనే భార్యకు పెన్షన్ మంజూరు అవుతుందని కాబట్టి ఎంపీడీవోలు అప్డేషన్ కచ్చితంగా చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు, హౌసింగ్ పీడీ శంకర్, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,మిషన్ భగీరథ ఈఈ లు నలిని, తిరుమలేష్ ,ఎస్సీ సంక్షేమ అధికారి అనసూయ, బీసీ సంక్షేమ అధికారి ఇందిర సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా సీపీఎం ఘన నివాళులు



**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమరయ్య జయంతి సందర్భంగా సిపిఎం నేతలు కార్యకర్తలు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మన్యం మోహన్ రావు అధ్యక్షతన జరిగిన సభలో సిపిఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబి పాల్గొని మాట్లాడుతూ భూమికోసం, భుక్తి కోసం,వెట్టి చాకిరి కి విముక్తి కోసం జరిగిన పోరాటం సాయుధ రైతాంగ పోరాటం అన్నారు. నైజాం ప్రభుత్వానికి,దొరలకు,జమీందార్లు, జాగీర్దార్లకు, దేశ్ముఖ్ లకు వ్యతిరేకంగా కమ్యూనిస్టు పార్టీ ఆద్వర్యం లో సాయిధ పోరాటం జరిగిందన్నారు. వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో 4వేలమంది కమ్యూనిస్టు కార్యకర్తలు అమరులైనారని తెలిపారు. జమీందార్ జాగీరుదార్ల చెర నుండి అనేకమందిని విడిపించారని తెలిపారు. 10లక్షల ఎకరాల భూమిని కమ్యూనిస్టులు పేదలకు పంచారని,నాటి పోరాటం లో తొలి అమరుడు దొడ్డి కొమరయ్య అని ఆయన జయంతిని పురస్కరించుకొని ఇల్లందు సీపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఏలూరి భవన్ లో దొడ్డి కొమరయ్య చిత్ర పటానకి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించినట్టు ఆయన తెలిపారు. ఆయన అమరత్వం తో పోరాటం మరింత ఉధృతంగా సాగిందని అందులో 4 వేల మంది కమ్యూనిస్టు కార్యకర్తలు అమరులైనారన్నారు. ఆ పోరాటం తో నైజాం దిగివచ్చి ఇండియన్ యూనియన్ కు లొంగిపోవడం జరిగిందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో తాళ్లూరి కృష్ణ, వజ్జ సురేష్, నాగరాజు, వీరయ్య, లక్ష్మీ నారాయణ, యాసిన్, మాచర్ల బిక్షపతి,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా నిర్మించిన పలు సిసి రోడ్లను ప్రారంభించిన ఎమ్మెల్యే పాయం

### ఎమ్మెల్యే పాయంకి ఘన స్వాగతం పలికిన గ్రామ ప్రజలు



**కరకగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** మండల పర్యటనలో భాగంగా పలు సిసి రోడ్ల ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా పినపాక నియోజకవర్గ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు విచ్చేసి సీసీ రోడ్లను రిబ్బన్ కట్ చేసి గురురువారం ప్రారంభించారు. అనంతరం గ్రామస్తులు పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తేగ తక్షణమే స్పందించి తగు అధికారులతో మాట్లాడి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు. ఇచ్చిన మాట ప్రకారంగా పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయించి ప్రజల కష్టాలను తీరుస్తున్న ఎమ్మెల్యే పాయంకి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ అధికారులు, కరకగూడెం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఇక్బాల్ హుస్సేన్, పోలెబోయిన శ్రీవాణి, ఎర్ర సురేష్, రాందాస్,కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు,మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు, పాల్గొన్నారు.

## లారీ ఓనర్స్ యూనియన్ ఆఫీస్ ప్రారంభించిన :ఎమ్మెల్యే కోరం



**టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్)–** మండలపరిధిలోని సింగరేణి కోయగూడెం ఓపెన్ కాస్ట్ టిప్పర్స్, లారీ ఓనర్స్ యూనియన్ కార్యాలయాన్ని ఇల్లందు ఎమ్మెల్యే నియోజకవర్గ కోరం కనకయ్య గురువారం ప్రారంభించారు. టేకులపల్లి మండల కేంద్రం నుండి ,బోడు గ్రామానికి వెళ్లే మార్గంలోని ,సుకాలబోడు స్టేజీ సమీపంలో లారీ కార్యాలయం, లారీలు నిలుపుకునేందుకు యార్డును ఏర్పాటు చేశారు. ముందుగా టేకులపల్లి ప్రధాన రహదారి మీదుగా, బోడు రోడ్ సెంటర్ వైపు ఊరేగింపుగా చేరుకొని, బాణసంచాలు కాల్చారు. ర్యాలీ ప్రదర్శనలో ఎమ్మెల్యే పాల్గొని యూనియన్ కార్యాలయాన్ని కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యేని కోయగూడెం ఓపెన్ కాస్ట్ టిప్పర్స్, లారీ ఓనర్స్ యూనియన్ నాయకులు ఘనంగా శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కోయగూడెం ఓపెన్ కాస్ట్ టిప్పర్స్, లారీ ఓనర్స్ యూనియన్ అధ్యక్షులు నేలవెల్లి నర్సింహారావు, గౌరవ అధ్యక్షులు కోరం .సురేందర్, ఉపాధ్యక్షులు బోడ మంగీలాల్, ఇల్లందు డిఎస్పీ చంద్ర భాను, టేకులపల్లి ఎస్ఐ .పోగుల సురేష్, యూనియన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈది గణేష్,చిట్టి బాబు, మోకాళ్ళ పోషాలు, ఇస్లావత్ రెడ్యా నాయక్, బానోత్ రవి,లక్ష్మయ్య,ముచ్చా సుధాకర్, ధర్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

## వికలాంగులడు ముజాహిద్ ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు





### ప్రారంభించిన ఎమ్మెల్యే కోరం కనకయ్య

**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్ న్యూస్)** వికలాంగుడైన ఆటో కార్మికుడు ముజాహిద్ ఆధ్వర్యంలో నేను సైతం అంటూ గోవింద్ సెంటర్లో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య చేతులమీదుగా రిబ్బన్ కట్ చేసే సమయంలో మరో వికలాంగుడైన నరసయ్యచే ప్రారంభంపచేసి ఎమ్మెల్యే తన ఔధార్యాన్ని చాటారు. వికలాంగుడు ఆటో కార్మికుడైన ముజాహిద్ ఎండాకాలం ముదురుతున్న నేపథ్యంలో ఇప్పటికే మహబాద్ పోయే సర్కిల్ సింగరేణి సువర్చలాంజనేయ దేవాలయం ప్రక్కన పోలీసు వారితో చలి కేంద్రాన్ని ప్రారంభించారు. గురువారం ఎమ్మెల్యే కోరం కనకయ్యతో గోవింద్ సెంటర్లో చలివేంద్రాన్ని ప్రారంభింపచేసారు. అవిటివాడైన ముజాహిద్ ఇప్పటికే తన ఆటో ద్వారా కుటుంబాన్ని పోషిస్తూ విలువైన సామాజిక సేవ చేస్తున్నాడు. ఇప్పటికే చాలా సంవత్సరాలుగా తన ఆటో ద్వారా వికలాంగులైన స్త్రీ, పురుషులను గాని,గర్భిణీ స్త్రీలను గాని ఎక్కడైనా బజారులో కనబడితే వారిని తన ఆటోలో ఎక్కించుకొని గమ్యస్థానం దగ్గర వదిలి వచ్చేవాడు. అంతేకాకుండా పట్టణంలోని స్టేషన్ బస్తీ పోయేరైల్వే ట్రాక్ దగ్గర, ఆమ్ బజార్లో, సబ్ జైల్ బస్తి దగ్గర, ప్రధాన రహదారిలో లొందలు బొందలు ఎక్కడైనా కనబడితే తన ఆటో ద్వారా మట్టిని తీసుకొచ్చి గుంటలో నింపేవాడు. పెద్దగుంట అయితే ట్రాక్టర్ ద్వారా తన డబ్బులు ఖర్చు పెట్టుకొని మట్టిని తీసుకొచ్చి గుంతలను నింపేవాడు. ఇటీవల జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ వికలాంగులకు, గర్భిణీ స్త్రీలకు ముజాహిద్ చేస్తున్న సేవల ను గుర్తించి గర్భిణీ స్త్రీలను, నడవలేని వికలాంగులను తన ఆటోలో నుండి వీల్ చైర్ పై కూర్చోబెట్టి వాళ్ళ కోరుకున్న స్థలానికి దించేందుకు జిల్లా కలెక్టర్ వీల్ చైర్ ముజాహిద్ కు ప్రజెంట్ చేశారు. సామాన్య జీవనం గడుపుతున్న ఆటో కార్మికుడు వికలాంగుడు ఐన ముజాహిద్ చేస్తున్న సేవలను మరి కొంతమంది ఐనా స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవ చేయాలని ప్రజల కోసం పాటుపడాలని, ప్రభుత్వం, ప్రభుత్వ అధికారులు,ప్రజాప్రతినిధులు ముందుకు వచ్చి ముజాహిద్కు సహకరించాలని మద్దతు ఇస్తారని ఆశిద్దాం. ప్రభుత్వపరంగా ఆయన కుటుంబానికి ఆయనకు ఆర్థికంగా తోడ్పడాలని అధికారులను,ప్రభుత్వాన్ని, స్థానిక శాసనసభ్యులు కోరం కనకయ్యను కోరుకుందాం. ఈ కార్యక్రమంలో పీఎస్ఆర్ యువసేన జిల్లా నాయకులు బీసీ సంఘం జిల్లా నాయకులు ఆవునూరు గణేష్, శంకర్, యూసుఫ్, తాటి భిక్షం, పప్పు, శివ,నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలకు రోజుకు రూ 600 వేతనం ఇవ్వాలి

### ఉపాధి కూలిలకు బీమా వర్తింప చేయాలి

### ఏఐయుకేఎస్,ఏఐపికెఎంఎస్ నాయకుల డిమాండ్



**జూలూరుపాడు, సూర్య(మేజర్న్యూస్)–** మహాత్మా గాంధీ జాతీయ ఉపాధిహామీ పథకం లో పనిచేస్తున్న కూలీలకు రోజుకు రూ 600ల వేతనం ఇవ్వాలని అఖిలభారత ఐక్య రైతు సంఘం,అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు బానోతు ధర్మ డిమాండ్ చేసారు. గురువారం జూలూరుపాడు మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో కరుణాకర్ రెడ్డి కి జాతీయ ఉపాధి పనుల్లో కూలీలు ఎదుర్కొంటున్న సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందచేసారు. అనంతరం ధర్మ మాట్లాడుతూ పని ప్రదేశాల్లో టెంట్లు, మెడికల్ కిట్లు ఏర్పాటు చేయాలని, మంచినీటి సదుపాయం కల్పించి మజ్జిగ ప్యాకెట్లు ఇతర మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. పని ప్రదేశాల్లో అనారోగ్యానికి గురైన కూలీలకు ప్రభుత్వమే ఉచితంగా వైద్య సౌకర్యం ఉచితంగా కల్పించాలన్నారు. పని పరికరాలు పార,గడ్డ పార,తట్టలు,నీడకు టెంట్లు తక్షణమే ఉపాధి కూలీలకు అందజేయాలని కోరారు. కూలీలకు పే స్లిప్పులను అందచేసి, వారానికి ఒకసారి వేతనాలు అందే విధంగా చూడాలని డిమాండ్ చేసారు. రైతు భీమా తరహాలో ఉపాధిహామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు బీమా పథకాన్ని ప్రవేశపెట్టాలని దానికి ప్రభుత్వమే నిధులు సమకూర్చాలన్నారు. ప్రభుత్వం ఉపాధి పథకం పని దినాలను రెండు వందల రోజులకు పొడిగించాలని, కూలీలకు కొలతలు లేకుండా వేతనాలు చెల్లించాలని కోరారు. ఉపాధి కూలీలకు గత సంవత్సరం రావలసిన పెండింగ్ వేతనాన్ని తక్షణమే చెల్లించాలని లేనిపక్షంలో ఆందోళనలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సంఘ జిల్లా నాయకులు పారుపల్లి బాబురావు,రాయల సిద్ధు,మండల నాయకులు పైదా వెంకటేశ్వర్లు, కల్తి శేఖర్, లింగాల రాములు, బీ బాబు,పి కృష్ణారావు, భానొతు జగదీష్, కళ్యాణ్, వి పండు, ఎన్ బాబు, కంగాల రంజిత్ కుమార్, నరసింహారావు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ నిర్ణయం సింగరేణి మనుగడకు ప్రమాదం






### సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి రాజ్ కుమార్

**మణుగూరు, సూర్య(మేజర్న్యూస్)–** పట్టణ కేంద్రంలో సింగరేణి కాలేజెస్ వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణాలో బొగ్గ బ్లాకులు సింగరేణికి ఇవ్వడానికి నిరకరణ వల్లనే సింగరేణి భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారిదని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం రాత్రి కె యల్ మహేంద్ర భవన్ ఏఐటీయూసీ ఆఫిసులో ఇపి ఆపరేటర్స్ జనరల్ బాడి బ్రాంచి వైస్ ప్రెసిడెంట్ రామనర్సయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో ముఖ్య అతిధిగా హాజరై రాజ్కుమార్ మాట్లాడుతూ కార్మికుల హక్కులతో పాటు సంస్థ మనుగడ కోసం పోరాటం చేయడానికీ ఏఐటీయూసీ సిద్ధంగా ఉందన్నారు. బొగ్గ బ్లాకుల కోసం టెండర్లలో వేయక తప్పదని అన్నారు. ఈపి అపరేటర్స్ గ్రేడ్స్, ఇతర సమస్యల పరిష్కారనికి ఏఐటీయూసీ యాజమాన్యంతో చర్చించి పరిష్కరం చేయడం జరుగుతుందని బొగ్గ ఉత్పత్తిలో కీలక భూమిక పోషిస్తున్నరాని సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని యాజమాన్యానికి విజ్ఞప్తి చేశారు. మే 20వ తేదీన జరిగే దేశ వ్యాపిత సమ్మెను జయప్రదం చెయ్యాలని కార్మికులకు పిలుపునిచ్చారు. కార్మిక కుటుంబలకు మెరుగైన వైద్యంతో కార్మికుల కల సొంత ఇంటి పథకం రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి సంస్థ వెంటనే కమిటీ వేసి అమలు చేయాలని డిమాండు చేశారు. అనంతరం బ్రాంచి కార్యదర్శి వై.రాంగోపాల్ మాట్లాడుతూ కలిసి కట్టుగావుండి పోరాటం చేస్తే ఏదైనా సాధించవచ్చని కార్మికులను విచ్ఛిన్నం చేసేవారిపట్ల జాగ్రత్తగా ఉండాలని ఎఐటీయూసీ ఎప్పుడు కార్మికుల పక్షమే అని అన్నారు. ఆఫీస్ బేరర్స్ పుల్లారావు గంగాధర్ ఆదేర్ల సురేందర్ ఆవుల నాగరాజు బి సురేందర్ రావు ఆడెపు రాజశేఖర్ శనిగరపు కుమారస్వామి పిట్ సెక్రెటరీస్ సాయి ప్రకాష్ రవి శరత్ , కృష్ణ పాపరావు ఉసెన్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## దొడ్డి కొమరయ్య జీవితం నేటి తరాలకు ఆదర్శం : జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్



**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య(మేజర్ న్యూస్)-** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య చూపిన స్ఫూర్తి నేటి తరాలకు ఆదర్శమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. గురువారం ఐడిఓసి కార్యాలయపు సమావేశపు హాలులో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన దొడ్డి కొమురయ్య జయంతి వేడుకల్లో అదనపు కలెక్టర్ డి వేణుగోపాల్ తో కలిసి దొడ్డి కొమురయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దొడ్డి కొమరయ్య స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం తలచుకోగానే మొదటగా గుర్తుకు వచ్చేది పోరాట యోధుడు దొడ్డి కొమరయ్య అని చెప్పారు. దొడ్డి కొమురయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఆద్యుడవడం తెలంగాణ ప్రజలకు గర్వకారణం అన్నారు. దొడ్డి కొమురయ్య అమరత్వం తెలంగాణ ఉద్యమ స్ఫూర్తికి ప్రతీక అని, భూమి, భుక్తి, విముక్తి పోరాట ఉద్యమంగా మారడానికి కొమురయ్య ప్రధాన కారణమన్నారు. దొడ్డి కొమురయ్య సాయుధ పోరాటంలో చూపిన స్ఫూర్తిని కలెక్టర్ కొనియాడారు. తెలంగాణ ప్రజల కొరకు మహనీయుల చేసిన త్యాగాలు నేటి తరానికి తెలియచేసేందుకు ప్రభుత్వం ఆయన జయంతి, వర్ధంతి కార్యక్రమాలను అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తి ప్రతి ఒక్కరికి తెలియా లని, మహనీయుల వర్ధంతి, జయంతి కార్యక్రమాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తున్నట్లు చెప్పారు. వారి స్ఫూర్తిని మనమంతా కొనసాగించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి ఇందిరా, కలెక్టరేట్ ఏవో రమాదేవి అన్ని శాఖల జిల్లా అధికారులు, బిసి సంఘ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లెందుకు చేరుకున్న జన ఆశీర్వాద్ రథయాత్ర





### మేళ తాళాలు మంగళ వాయిద్యాలతో ఘనంగా ఆహ్వానం పలికిన రాజస్థానీ మార్వాడి సమాజ్

**ఇల్లందు, సూర్య (మేజర్‌న్యూస్)-** అఖిలభారత అగర్వాల్ సమ్మేళన్ ఆధ్వర్యంలో దక్షిణ భారతదేశంలో నిర్వహిస్తున్న కులదేవి ఆది మహాలక్ష్మి అమ్మవారి జన ఆశీర్వాద రథయాత్ర గురువారం ఇల్లందుకు చేరుకుంది. దక్షిణ భారతదేశంలోని విశాఖపట్నం నుండి ఈనెల 22న బయలుదేరి గురువారం నాడు ఇక్కడకు చేరుకోవడంతో స్థానిక రాజస్థానీ మార్వాడి సమాజ్ సభ్యులు రథయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో స్థానిక ప్రభుత్వ ఆసుపత్రి సెంటర్ శ్రీ కైలాష్ చంద్ జి రాకేష్ జి అగ్రవాల్ నివాస గృహం నుండి జగదాంబ సెంటర్, ఆమ్ బజార్, గాంధీ చౌక్‌ల మీదుగా కళాసి బస్తీలోని శ్రీ బాలాజీ రామ్ ఆలయానికి చేరుకుంది. దారి పొడుగునా అమ్మవారికి ప్రజలు మంగళ హారతులు పట్టి కొబ్బరికాయలు కొట్టి ఆశీర్వాదాన్ని పొందుతూ తమకున్న భక్తిని చాటుకున్నారు. అనంతరం శ్రీ బాలాజీ రామ్ మందిరంలో ఏర్పాటుచేసిన ప్రత్యేక కార్యక్రమంలో అఖిలభారత అగర్వాల్ సమ్మేళన్ జాతీయ కార్యదర్శి, ఆశీర్వాద యాత్ర దక్షిణ భారత సమన్వయకర్త చాంద్ మాల్ అగర్వాల్ ప్రసంగిస్తూ అఖిల భారతీయ అగర్వాల్ సమ్మేళన్ ఆధ్వర్యంలో జన ఆశీర్వాద రథయాత్ర దక్షిణ భారతదేశంలో ప్రారంభం అయిందని, భగవాన్ శ్రీ అగర్సేన్ మహారాజ్ వారి రాజధాని అగ్రోహ నుండి అఖండ జ్యోతి కులదేవి ఆదిలక్ష్మి అమ్మవారి ఆశీర్వాదాలు తీసుకొని ప్రయాణించడం జరుగుతుందని, కాబట్టి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని రథయాత్రను ఆహ్వానించి ఆది మహాలక్ష్మి అమ్మవారి దివ్య ఆశీర్వాదాలను పొందాలని ఆయన కోరారు.దక్షిణ భారతదేశంలో 1,090 కిలోమీటర్లు మేర అమ్మవారి రథయాత్ర జరుగుతుందని, ఈనెల 22న విశాఖపట్నం నుండి బయలుదేరిన ఈ యాత్ర విజయనగరం, శ్రీకాకుళం,కాకినాడ, రాజమండ్రి,తాడేపల్లిగూడెం, విజయవాడ మీదుగా ఖమ్మం చేరుకోవటం జరిగిందని, అక్కడనుండి ఈరోజు ఇల్లందుకు చేరుకున్నామని తెలిపారు.ప్రపంచంలోనే మొట్టమొదటి ఆది మహాలక్ష్మి అష్టలక్ష్మి అమ్మ ఆలయాన్ని అగర్వాల్ సమాజం మూలపురుషుడు అగ్రసేన్ మహారాజ్ రాజధాని హర్యానాలోని అగృహలో నిర్మిస్తున్నామని, ఎంతో విశిష్టత కలిగిన ఈ ఆలయానికి అయోధ్య రామ మందిరం నిర్మాణంలో ముఖ్య భూమిక పోషించిన వాస్తు శిల్పులు అహ్మదాబాద్ కి చెందిన సోంపుర, ఆశిష్ సోంపుర ఈ మందిర నిర్మాణంలో కీలక బాధ్యతలు నిర్వహిస్తున్నారని తెలిపారు.ఆలయం ఎత్తు 108 అడుగులు, పొడవు 108 అడుగులు,ఎత్తు, వెడల్పు 108 అడుగుల కొలతలతో అద్భుతమైన మందిర నిర్మాణం యుద్ధ ప్రాతిపదికన జరుగుతుందని, ఈ నిర్మాణంలో ఎక్కడ ఉక్కు, ఇనుము ఉపయోగించటం లేదని అమ్మవారి సింహాసనం 108 కేజీల బరువుతో ఉంటుందని తెలిపారు.అదేవిధంగా 75 అడుగుల సమావేశ మందిరం ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తుందని, అఖిల్ భారతీయ అగర్వాల్ సమ్మేళన్ జాతీయ అధ్యక్షులు గోపాల్ శరణ్ గార్గ్ సారధ్యంలో మందిర నిర్మాణం శరవేగంగా జరుగుతుందని అన్నారు. అయితే ఆలయ విశిష్టతను ప్రజలకు తెలియజేయాలన్న ఉద్దేశంతో శ్రీ ఆది మహాలక్ష్మి, అష్టలక్ష్మి అమ్మ ఆశీర్వాద్ యాత్రను నిర్వహిస్తున్నామని తెలిపారు. తెలంగాణ, తమిళనాడు, కేరళ,కర్ణాటక, పాండిచ్చేరి, గోవా, అండమాన్ నికోబార్ దీవుల్లో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు. ఇల్లందులో జరిగిన ఈ యాత్రను దిగ్విజయం చేసిన వారిలో జుగుల్ కిషోర్ ఖండేల్వాల్, నారాయన్ దాస్ లాహుటి, శ్యాంసుందర్ గోయల్, అనిల్ గోయల్, ప్రదీప్ గోయల్, రాకేష్ అగర్వాల్,రితీష్ గోయల్, ఓం నారాయణ అగర్వాల్, మనోహర్ తివారి, గోపాల్ బట్టడ్, ప్రహల్లాద తివారి, అనిల్ బుతడ, ఓం ప్రకాష్ కలోరియా, రాజు జువేల్,నార్యాంజి రాజ్ పురోహిత్, దీపక్ లహోటి తదితరులు ఉన్నారు.

## సరైన పత్రాలు చూపించండి- వాహనాలను తిరిగి పొందండి

### జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి సుధాకరరావు



**కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులకు సంబంధం ఉన్న 116 ద్విచక్ర వాహనాలు, 10 ఇతర వాహనాలను హేమచంద్రపురంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉంచడం జరిగిందని జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి ఓ.సుధాకరరావు తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను శుక్రవారం నుండి 6 నెలల లోపు పొందవచ్చునని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేషన్లలో సమర్పించి అక్కడి నుండి రుజువు పత్రాన్ని పొంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొందవచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల ప్రకారం క్లెయిమ్ చేయని వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచినట్లు తెలిపారు. వాహనాల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేయండి

### మున్సిపల్ కమిషనరును ఆదేశించిన ఎమ్మెల్యే కూనంనేని



**కొత్తగూడెం టౌన్, సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం మున్సిపాలిటీ, పాల్వంచ మున్సిపాలిటీల పరిధిలోని ప్రధాన కూడళ్లలో చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రయాణికులు, పాదచారుల దాహార్తిని తీర్చాలని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు మున్సిపల్ కమిషనరును ఆదేశించారు. కొత్తగూడెం మున్సిపాలిటీ ఇంచార్జి కమిషనర్, పాల్వంచ కమిషనరైన సుజాతకు మంగళవారం ఫోన్ చేసి పలు సూచనలు చేశారు. శ్రీరామ నవమి సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాతోపాటు ఇతర జిల్లాలు, రాష్ట్రాల నుంచి కొత్తగూడెం, పాల్వంచ మీదుగా వేలాది మంది భక్తులు భద్రాచలం సీతారాముల కల్యాణ మహోత్సవానికి వచ్చి పోతుంటారని, వీరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా చలివేంద్రాలు ఏర్పాటు చేయాలని సూచించారు. పరిసర గ్రామాల నుంచి వివిధ పనులపై కొత్తగూడెం జిల్లా కేంద్రానికి, పాల్వంచ పట్టణానికి వచ్చే ప్రజలు తాగునీరు కోసం ఇబ్బందిపడకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. స్వచ్ఛంద సంస్థలు, సంఘాలు చలివేంద్రాలు ఏర్పాటు చేసి ప్రజల దాహార్తిని తీర్చాలని సూచించారు.

## పారా లీగల్ వాలంటీర్స్‌ను అభినందించిన జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)-** జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి. భానుమతి ఆదేశాను ప్రకారం పారా లీగల్ వాలంటీర్స్ బి.బిక్షమయ్య, ఎం. జానకిరామ్ కాంట్రాక్టర్స్ కాలనీ పాల్వంచలో ఉన్న అగాపే స్కూల్ లో " మనో న్యాయ క్లినిక్ " ను ఏర్పాటు చేయడం జరిగింది. క్లినిక్ ను ఏర్పాటు చేయడం మొదలు అక్కడి సమస్యలను స్కూల్ టీచర్ క్రిసోలైట్ ను అడిగి తెలుసుకొని దరఖాస్తును స్థానిక మున్సిపల్ కమిషనర్ కు అందజేసి సమస్య పరిష్కారం అయ్యే అంత వరకు కృషి చేశారు. ఫలితంగా ఆగాపే స్కూల్ కు పైప్ లైన్ ద్వారా వాటర్ ట్యాప్ ను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి గురువారం వారిని ప్రత్యేకంగా అభినందించారు. పారా లీగల్ వాలంటీర్స్ తమ కార్యక్రమాలను సేవాభావం తో మరింతంగా విస్తృత పరచాలని న్యాయమూర్తి తెలిపారు. ఈ కార్యక్రమం లో డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి. నిరంజన్ రావు, పారా లీగల్ వాలంటీర్స్ పాల్గొన్నారు.

## స్విమ్మింగ్ పూల్ ను ప్రారంభించిన జి.యం కృష్ణయ్య




**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** గత ఏడాది మాదిరిగానే స్థానిక కే సి ఓ ఐ సింగరేణి ఆఫీసర్స్ క్లబ్లో ఈ సంవత్సరం కూడా స్విమ్మింగ్ పూల్ ను గురువారం నాడు ఏరియా జి.యం వి.కృష్ణయ్య ప్రారంభించారు. ఈ సందర్భంగా కృష్ణయ్య మాట్లాడుతూ ఆరోగ్యమే మహాభాగ్యమని, మానసిక ఉల్లాసానికి ఈత అనేది చాలా చక్కటి క్రీడ అని అన్నారు. ఇల్లందు ఏరియాలో పనిచేస్తున్న అనేక మంది ఉద్యోగులు సరైన శారీరక శ్రమ లేనందున అనారోగ్య పాలవుతున్నారని అన్నారు. స్థానిక 24 ఏరియాలో ఉన్న ఆఫీసర్స్ క్లబ్ లోని స్విమ్మింగ్ పూల్ ను ఉపయోగించుకొనుటకు ఉత్సాహవంతులైన ఉద్యోగులకు మరియు వారి పిల్లలు ఈ అవకాశాన్ని ఉపయోగించుకొవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజియం(పర్సనల్)జి.వి.మోహన్ రావు, డీ.జి. యం (సివిల్) రవి కుమార్, యం.వి.టి సి మేనేజర్ మహేష్, సి. యం. ఓ. ఏ నుంచి బి. నాగేశ్వరావు, గుర్తింపు సంఘం నుంచి నజీర్ అహ్మద్ ప్రతినిత్యం సంఘం నుంచి జే వెంకటేశ్వర్లు శిక్షకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొనారు.

# ప్రాథమిక పాఠశాల మోకాళ్ళ గుంపు విద్యార్థులకు టీ షర్ట్ వితరణ

**-ఎన్నారై దంపతులను చిన్నారిని అభినందించిన గ్రామస్తులు..**

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి (కారేపల్లి ఏప్రియల్ 3)ఎన్నారై బానోత్ వంశీ కృష్ణ -దివ్య దంపతుల గారాలపట్టి మౌక్తిక నైరా జన్మదినం సందర్భంగా టీ షర్ట్స్ పంపిణీ.కారేపల్లి మండల కేంద్రమైన మోకాల గుంపు గ్రామంలోని ఎంపిపిఎస్ మోకాళ్ళ గుంపు పాఠశాలలోని విద్యార్థినీ విద్యార్థులకు టీ షర్ట్స్ పంపిణీ ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ ఆధ్వర్యంలో పోలంపల్లి గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ ధారావత్ భద్రు నాయక్,గుగులోత్ తేజ్యు నాయక్ చేతులమీదుగా పంపిణీ చేయటం జరిగింది.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అజ్మీర వీరు నాయక్ మాజీ సర్పంచ్ దారావత్ బద్రు నాయక్,తేజ్యు నాయక్, దారావత్ మునిరామ్,పోలంపల్లి ప్రధానోపాధ్యాయులు కామల్ల సుందరయ్య,అజ్మీరా దత్రు నాయక్,అంగోత్ రమేష్,వర్మ మోహన్ చీమల అజయ్ వాసం నాగమణి, సుజాత తదితరులు పాల్గొని బానోతు వంశీకృష్ణ దంపతులకు కృతజ్ఞతలు తెలియజేసి పుట్టినరోజు వేడుకలు జరుపుకుంటున్న మౌక్తిక నైరాకు శుభాకాంక్షలు





తెలియజేశారు.మోకాళ్ళ గుంపు గ్రామస్తులు,గ్రామ పెద్దలు,విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులపై చూపిస్తున్న కృషి,మంచి కార్యక్రమం చేస్తున్న ప్రధానోపాధ్యాయులు అజ్మీరా వీరు నాయక్ ని అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాజకీయ నాయకులు గ్రామస్తులు స్నేహితులు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మాయి పుడితే పండుగ చేసుకోవాలి

**-దెందుకూరులో మా ఇంటి మణిదీపం కార్యక్రమం**

**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**

అమ్మాయి పుడితే ఇంటిల్లిపాదీ పండగ చేసుకోవాలని, అదృష్టం ఉన్న వాళ్లకు మాత్రమే ఆడపిల్లలు పుడుతుందని ఆడపిల్లలు జన్మించిన తల్లిదండ్రులు భారంగా కాకుండా వరంలా భావించాలని, ఆడపిల్ల పుట్టడం అదృష్టమని తెలుపుతూ గత బుధవారం నాడు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ 'మా పాప - మా ఇంటి మణిదీపం' కార్యక్రమాన్ని రూపొందించి ప్రారంభించిన విషయం తెలిసిందే. ఇందులో భాగంగా మధిర మండలం దెందుకూరు గ్రామంలోని ప్రకాష్ రావు ఉషారాణి దంపతులకు ఆడపిల్ల పుట్టిన విషయం తెలిసి,సి డి పి ఓ కృష్ణ శ్రీ, మండల స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసరావు, ఎంపీడీవో వెంకటేశ్వర్లు మెడికల్ ఆఫీసర్ పృధ్వి,వారి ఇంటికి వెళ్లి పాప తల్లిదండ్రులను కలిసి స్వీట్ బాక్స్, ఫ్రూట్స్, సర్టిఫికెట్ అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రెటరీ



బండి నాగేంద్రబాబు, సి హెచ్ ఓ వెంకటేశ్వరరావు, ప్రైమరీ స్కూల్ హెచ్ఎం శ్యామలరావు, లంకా కొండయ్య, ఐసిడిఎస్ సూపర్వైజర్లు టి సుజాత కుమారి ,సత్యవతి, అన్నపూర్ణ, జ్యోతి కుమారి, అంగన్వాడి టీచర్లు పగిడిపల్లి సావిత్రి, పగిడిపల్లి కృపమ్మ, ఎన్ విజయలక్ష్మి, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకృష్ణుడి ఆలయంలో చోరీ

**- సుమారు రూ. 30 వేలు నగదు అపహరణ.**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**



గుర్తు తెలియని దుండగులు ఆలయంలోకి ప్రవేశించి హుండీలోని కానుకలను చోరీకి పాల్పడిన ఘటన పెనుబల్లి మండలం పాత గూడెంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలి పిన వివరాలు ప్రకారం పెనుబల్లి మండలం పాత కారాయగూడెంలో కొలువైన శ్రీకృష్ణుడి ఆలయంలో బుధవారం రాత్రి గుర్తు తెలియని దుండగులు హుండీని పగలగొట్టి భక్తుల సమర్పించిన కానుకలను అపహరించినట్లు తెలిపారు. ఉదయం ఆలయ నిర్వాహకుడు ఆలయంలో వెళ్లేసరికి హుండీని పగలగొట్టి ఉండడం చూసి స్థానిక పెద్దలకు సమాచారం అందించారు. హుండీలో భక్తులు సమర్పించిన సుమారు 30 వేల రూపాయల నగదును చోరీకి పాల్పడినట్లు, ఆలయ నిర్వాహకుడు, గ్రామస్తులు తెలిపారు. ఈ ఘటనపై వియ్యం బంజర్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. గతంలో నాలుగైదు పర్యాయాలు ఈ ఆలయంలో గుర్తు తెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు స్థానికులు తెలిపారు.

# టేకులపల్లి మోడల్ స్కూల్ని ఆకస్మిక తనిఖీ

**- తనిఖీ చేసిన అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస ఆచారి**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....**

పెనుబల్లి మండలం టేకులపల్లి మోడల్ స్కూల్ గురువారం అడిషనల్ డైరెక్టర్ శ్రీనివాస్ చారి సందర్శించారు. రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ఆయన ఆకస్మిక తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల పనితీరు పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. పదవ తరగతి తరగతిలో పరీక్షలు ముగిసినందున మోడల్ స్కూల్లో లో విద్యార్థులు అధిక సంఖ్యలో చేరేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. పాఠశాల నిర్వహణలో ప్రత్యేక శ్రద్ధ కనబరిచినందుకుగాను, విద్యార్థులను క్రమశిక్షణతో తయారు చేసేందుకు ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని అభినందించారు. గత ఏడాదికి 800 వరకు విద్యార్థిని విద్యార్థులు



ఉన్నారని ప్రస్తుతం వారి ఆజర శాతం సగానికి పైగా పడిపోవడం తిరిగి మోడల్ స్కూల్ ను విద్యార్థుల సంఖ్య పెరిగేలా విద్యార్థుల తల్లిదండ్రులకు భరోసా కల్పించే విధంగా ఉపాధ్యాయులు అత్యుత్తమ శ్రద్ధ వహిస్తున్నారని ప్రిన్సిపాల్ టీ .రూపస్ కి వివరించారు. భవిష్యత్తులో టేకులపల్లి మోడల్ స్కూల్లో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెంచేందుకు కృషి చేస్తామని డైరెక్టర్ శ్రీనివాస చారి కి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నిర్వహణ సిబ్బంది పాల్గొన్నారు.

# రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి...



**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**

ప్రభుత్వం అధించే రాజీవ్ యువ వికాసం పథకాన్ని కి మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మండలభివృద్ధి అధికారి రోజా రాణి తెలిపారు.కార్యాలయం వద్ద గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పథకానికి దరఖాస్తు చేసే వారికి పలు సూచనలు చేశారు.పూర్తి వివరాలతో పాటు ఆదాయ ధ్రువ పత్రం,పాన్ కార్డు,ఆధార్ కార్డు,వ్యక్తి గత బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు జత పరచి మీసేవ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని ఒక వేళ ఇబ్బంది వుంటే కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ వద్ద అందించాలని అమే తెలిపారు.ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామాలలో ప్రోత్సాహం చేయాలని గ్రం కార్యదర్శులకు పలు సూచనలు చేశారు.ఈ సమావేశంలో ఎంపీఓ దుంగ్రోతు.రాజేశ్వరి,ఏపీఓ అమ్ము జాను,సునీల్,ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్ట....

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక మున్సిపాలిటీ ఆధ్వర్యంలో 4 వ వార్డ్ లో బుధవారం సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసినారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గత బి ఆర్ ఎస్ పార్టీ పాలనలో సత్తుపల్లి మున్సిపాలిటీలో ఎటువంటి అభివృద్ధి జరగలేదు అని, పనులు చెయ్యకుండా మున్సిపాలిటీలో డబ్బులు దోచుకున్నారు అని తెలిపారు.నేడు కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో ప్రతి రోజు సత్తుపల్లి మున్సిపల్ అధికారులు తో మాట్లాడుతూ సత్తుపల్లి మున్సిపాలిటీలో అన్ని వార్డు ల్లో అభివృద్ధి కార్యక్రమాలు చేస్తున్నాము అని తెలిపారు.సత్తుపల్లి నియోజకవర్గం లో అన్ని అభివృద్ధి పనులకు సహకరిస్తున్న తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి మరియు రాష్ట్ర మంత్రివర్యులు బట్టి కి, శ్రీ తుమ్మల కి, పొంగులేటి కి ప్రత్యేక ధన్యవాదములు తెలిపినారు. ఈ కార్యక్రమం లో మున్సిపల్ చైర్మన్ నరసింహ, మున్సిపల్ అధికారులు, సిబ్బంది,సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్ తోట సుజాల రాణి, కంటే నాగలక్ష్మి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, పద్మ జ్యోతి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీను,చల్లగుళ్ల కృష్ణారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు,కమల్ పాషా మరియు సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు.

## 21 డివిజన్‌లో... జై బాపు జై భీం జై సంవిధాన్ యాత్ర

ఖమ్మం సూర్య టౌన్ న్యూస్



ఖమ్మం నగరం లో 21వ డివిజన్ లో జై బాపు జై భీం జై సంవిధాన్ యాత్ర కార్యక్రమం నిర్వహించారు. మేయర్ నీరజ ,కాంగ్రెస్ జిల్లా మహిళ ప్రెసిడెంట్ సౌజన్య, డిప్యుటీ ఫాతిమా, స్థానిక కౌన్సిలర్ అళ్ళ నిరిషా అంజిరెడ్డి, కాంగ్రెస్ సీనియర్ నాయకులు 21వ డివిజన్ మాజీ కౌన్సిలర్ పాలకుర్తి నాగేశ్వరరావు, కార్పొరేటర్ కమర్తపు మురళి, వన్ టౌన్ ఇంచార్జి ఖాదర్ బాబా, కార్పొరేటర్ చావకురి వెంకన్న, మందడపు మనోహర్, 21వ డివిజన్ ముఖ్య కార్యకర్తలు కృష్ణ , రమణ, శివకుమార్, సుధాకర, వంశీ, ప్రేమ్, ఉపేందర్, భాస్కర్, ప్రసాద్, అశోక్, అన్వేష్, ఖాజాబీ, మాధవి, నాగలక్ష్మి,జరిన,స్రవంతి,లక్ష్మి బల్లు, కళ్యాణి, సుజాత,అమీనా,భవాని, తాహేర్ పాల్గొన్నారు .



## గుంపెళ్ళగూడెం గ్రామంలో "మా ఇంటి మణిదీపం" కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించిన అధికారులు..

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 3) మండల కేంద్రంలోని గుబ్బల గ్రామంలో మా ఇంటి మని దీపం కార్యక్రమా న్ని నిర్వహించిన మండల అధికారులు.జిల్లా కలెక్టర్ ఆదేశానుసారముతో "మా ఇంటి మణి దీపం" కార్యక్రమంలో భాగంగా గురువారం జరిగిన కార్యక్రమంలో గుంపెళ్లగుడెం గ్రామపంచాయతీలోని మూతి రామకృష్ణ – స్వప్న లకు ఆడపిల్ల జన్మించి నందుకు సందర్భంగా వారిని శాలువా స్వీట్ సర్టిఫికెట్ తో అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి గౌరవ మండల స్పెషల్ అధికారి నవీన్ బాబు ఎంపీడీఓ సురేందర్ సూపర్వైజర్ దేవేంద్ర గ్రామపంచాయతీ కార్యదర్శి భూక్యా వెంకటేష్ ఏఎన్ఎంలు,అంగన్వాడి టీచర్లు,ఆశా కార్యకర్తలు ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు,గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మండలంలో రాజీవ్ యువ వికాసం పథకాన్ని సద్వినియోగం చేసుకోండి...

### -మండల అభివృద్ధి అధికారి

సింగరేణి సూర్య మేజర్ న్యూస్





సింగరేణి(కారేపల్లి ఏప్రియల్3 )మండలంలోని ప్రభుత్వం అధించే రాజీవ్ యువ వికాసం పథకాన్ని మీ సేవ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని మండల అభివృద్ధి అధికారి సురేందర్ తెలిపారు. మండల పరిషత్ కార్యాలయంలో కార్యాలయం గురువారం ఏర్పాటు చేసిన సమావేశంలో పథకానికి దరఖాస్తు చేసే వారికి పలు సూచనలు చేశారు. పూర్తి వివరాలతో పాటు ఆదాయ ధ్రువీకరణ పత్రం,పాన్ కార్డు,ఆధార్ కార్డు,వ్యక్తి గత బ్యాంక్ పాస్ పుస్తకం జిరాక్స్ కాపీలు జత పరచి మీ సేవ ద్వారా ఆన్లైన్ చేసుకోవాలని ఒక వేళ ఇబ్బంది వుంటే కార్యాలయం వద్ద హెల్ప్ డెస్క్ వద్ద అందించాలని ఆయన తెలిపారు. ఈ నెల 14 వరకు దరఖాస్తు చేసే అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని గ్రామాలలో ప్రోత్సాహించాని యువతీ యువకులను గ్రామ కార్యదర్శులకు పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో మండల అభివృద్ధి అధికారి సురేందర్ ఏపీఓ రవింద్ర ప్రసాద్, మండల ప్రత్యేక అధికారి నవీన్ ఫీల్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

# ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా...

ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్ :



గురువారం ఖమ్మం రూరల్ మండలం ఎంపీడీవో కార్యాలయం ముందు ధర్నా కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది .తెలంగాణ గిరిజన సమైక్య గిరిజన సంఘం సేవాలాల్ సేన సంఘాల నాయకత్వంలో జరిగిన ఈ కార్యక్రమంలో గిరిజన సమాఖ్య జిల్లా కార్యదర్శి గౌడ వీరన్న నాయక్ సేవలాల్ సేన రాష్ట్ర అధ్యక్షులు బానోతు కిషన్ నాయక్ మాట్లాడుతూ 2019 నుండి 2023 వరకు ట్రెకార్ లోన్లు యూనిట్లు మంజూరై వారి వారి పనులలో వారు ఉన్న గిరిజన అభ్యర్థులు కిరాణా షాపులు నడుపుతూ కార్లు కొనుక్కొని నడుపుతూ ఆటోలు నడుపుతూ పాడి పరిశ్రమలు నడుపుతూ 10000 అనేక రకాలుగా వారి పనులను చేసుకుంటూ ఉన్న వారికి ఈరోజు సబ్సిడీ లోన్ అమౌంట్ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి ఒక్క సంతకం పెడితే లబ్ధిదారులందరికీ దాదాపుగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 30 వేల మంది కి 219 కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయి ఇవి ఇవ్వకుండా ఈ ప్రభుత్వం పెద్దలు నిర్లక్ష్యంగా వీటిని రద్దు చేస్తూ దీని పరిధిలో రాజీ యువ వికాసం అనే పేరుని తీసుకొస్తూ మరలా ఇప్పుడు అభ్యర్థులు ఆన్లైన్ చేయించు కోవాల్సిందిగా ప్రభుత్వ గైడెన్స్ ఉన్న విధానాన్ని మేము తీవ్రంగా వ్యతిరేకిస్తా ఉన్నాం ఖండిస్తూ ఉన్నాం రాజీవ్ వికాసం ఇస్తానంటే మాకు ఏమీ అభ్యంతరం లేదు కానీ పైకా రుణాల సబ్సిడీలు ఎగ్గొట్టి రాజీవ్ వికాసం పథకాన్ని తీసుకురావడానికి మాత్రమే మేము వ్యతిరేకిస్తా ఉన్నాం. ఈ రాష్ట్ర ప్రభు త్వం ఏప్రిల్ 5వ తారీఖు వరకు స్పష్టమైనటువంటి తమ వైఖరి తెలపకుంటే చలో హైదరాబాద్కు పిలుపునిస్తాము అభ్యర్థులను తీసుకొని గిరిజన సంఘం గిరిజన సమాఖ్య సేవాలాల్ సేన సంఘాల ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ని జయప్రదం చేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తా ఉన్నాం. ఈ కార్యక్రమంలో పాల్గొన్న గిరిజన సమైక్య నాయకులు ధరావత్ కృష్ణ బోడ రమేష్ భూక్య నరసింహ బోద భాస్కర్ సేవాలాల్ సేన నాయకులు రూరల్ మండలం అధ్యక్షుడు సురేష్ నాయక్ నరేష్ నాయక్ సంతోష్ నాయక్ రాజేష్ నాయక్ సృజన్ నాయక్ గిరిజన సంఘం మండల కార్యదర్శి భూక్య నాగేశ్వరావు భూక్య శీను భూక్య సందీప్.




## నిబంధనలకు విరుద్ధంగా వాటర్ ప్లాంట్

### -పేదల జీవితంతో చెలగాటం

### -తక్షణమే స్పందించిన మున్సిపల్ కార్పొరేషన్

ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:





పేదల నివాసంలో నిబంధనలు విరుద్ధంగా వాటర్ ప్లాంట్ వెలిసింది. ఐ ఎస్ ఐ, బి ఐ ఎస్ నిబంధనలు పాటించకుండా ఖమ్మం నగరంలోని 50 డివిజన్ రమణ గుట్టలో నీటి వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు. బోర్ వాటర్ తోనే అమ్మ కాలు చేపట్టారు. పెద్ద ఎత్తున ఫిర్యాదులు రావడంతో మున్సిపల్ కార్పొరేషన్ వర్గాలు కూడా తక్షణమే స్పందించాయి.

అసిస్టెంట్ కమిషనర్ షఫీ ఉల్లా ఆదేశాల మేరకు సానిటరీ సూపర్వైజర్ సాంబయ్య ఆధ్వర్యంలో డివిజన్ జవాన్ స్వాతి వాటర్ ప్లాంట్ నిర్వాహకులకు గురువారం నోటీస్ అందజేశారు. జి. రామారావు (వాటర్ ప్లాంట్ నిర్వాహకులు) పేరు మీద నోటీసు అంద జేశారు. ఐ ఎస్ ఐ, బి ఐ ఎస్ ధ్రువపత్రాలు అందజేయాలని సూచించారు. వారం రోజుల్లో వాటర్ ప్లాంట్ అనుమతి పత్రాలు అందజేయాలని లేదంటే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కార్పొరేషన్ యాక్ట్ ప్రకారం ప్యాకేజ్ డ్రింకింగ్ వాటర్ , ఫుడ్ సేఫ్టీ విభాగం యాక్ట్ 2006 అమలు చేస్తామన్నారు.

## ఆదిలక్ష్మిని పరామర్శించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



ఖమ్మం సూర్య న్యూస్:



ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో పాముకాటుకు గురై చికిత్స పొందుతున్న ఐ డి ఓ సి కార్మికురాలు ఆదిలక్ష్మిని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ పరామర్శించి ఆరోగ్య పరిస్థితి అడిగి తెలుసుకుని ఆదిలక్ష్మి త్వరగా కోలుకోవాలని కలెక్టర్ ఆకాంక్షి ంచారు. కలెక్టర్ తో పాటు ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ ఎల్ కిరణ్ కుమార్, వైద్యులు తదితరులున్నారు .

## పారిశుద్ధ్యం పట్ల నిర్లక్ష్యం చేయవద్దు...!

### -అభివృద్ధి పనులు శరవేగంగా పూర్తి చేయాలి

### -జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) పి.శ్రీజ



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



పారిశుద్ధ్యం పనుల పట్ల నిర్లక్ష్యం చేయవద్దని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థల) పి.శ్రీజ హెచ్చరించారు.మండల కేంద్రంలో గురువారం పర్యటించారు.తొలుత ఏళ్ల తరబడి నత్తనడక సాగుతున్న నూతన గ్రంథాలయం పనులను పరిశీలించారు. సంబంధిత అధికారుల ను పని ప్రగతి గురించి అడిగి తెలుసుకున్నారు.పనులు శర వేగంగా పూర్తి చేయాలని అందుకు తగిన చర్యలు తీసుకోవాలని అధికారులు,కాంట్రాక్టర్ ను ఆదేశించారు. అనంతరం మండల పరిషత్ కార్యాలయంలో కలియతిరిగారు.రాజీవ్ యువశక్తి పథకం కు సంబంధించిన దరఖాస్తుల స్వీకరణ కు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సెల్ ను పరిశీలించారు.ఇప్పటి వరకు వచ్చిన దరఖాస్తులను గురించి తెలుసుకున్నారు.మండల విద్యాశాఖాధికారి కార్యాలయం లో ఉన్న ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు అందించే ఏకరూప వస్త్రములను పరిశీలించారు. పాఠశాలలకు అందించే వస్త్రం సరిపడకపోతే... మిగులుగా ఉన్న పాఠశాల నుంచి వస్త్రం తెప్పించి విద్యార్థులకు సరిపడా విధంగా సర్దుబాటు చేయాలని ఆదేశించారు. నేలకొండపల్లి మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయంలో డ్రైనేజీలలో మురుగునీరు పేరుకుపోయి... దుర్గంధం వెదజల్లుతుందని... రోడ్ల వెంట చెత్తాచెదారులను పట్టించుకోవడంలేదని స్థానికులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు ఎంపీడీవో పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు.దోమ నివారణ మందులు ఫిష్ కర్రీ చేయాలని సూచించారు. పారిశుద్ధం పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎం యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సిహెచ్ శివ,ఐకెపి ఏపిఎం శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి ఆలయంలో మంత్రి పొంగులేటి పూజలు





**కూసుమంచి :సూర్య న్యూస్:**
మండలంలోని నాయకన్ గూడెం గ్రామంలో నూతనంగా నిర్మించిన గంగమ్మ తల్లి ఆలయాన్ని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి గురువారం సంద్ర్శించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ నిర్వాహకులు ఈ సంద ర్భంగా మంత్రి పొంగులేటిని ఆలయ మర్యాదలతో ఘనంగా సత్కరి ంచారు. ఆలయ అభివృద్ధికి రూ. 50వేలను విరాళంగా అందించారు.

**– గోపాల్ రెడ్డి కుటుంబానికి పరామర్శ**

ఇటీవల మృతి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ముదిరెడ్డి గోపాల్ రెడ్డి కుటుంబాన్ని మంత్రి పొంగులేటి పరామర్శించి ఓదార్చారు.

## ఏప్రియల్ 5న జరిగే నెల నెలా ఉచిత మెడికల్ క్యాంపు జయప్రదం చేయండి

**– సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై విక్రమ్**



**ఖమ్మం సూర్య టౌన్ న్యూస్**
మాజీ ఎమ్మెల్యే బోడేపూడి వెంకటేశ్వ రరావు విజ్ఞాన కేంద్రం (బివికె) మరియు భారత కమ్యూనిస్ట్ పార్టీ మార్క్సిస్టు (సీపీఎం) ఖమ్మం టూ టౌన్ కమిటీ ఆధ్వర్యంలో ఏప్రియల్ 5వ తేదీ మొదటి శనివారం ఖమ్మం మంచికంటి హాల్ లో ఉచిత మెడికల్ క్యాంపు నిర్వహిస్తున్నట్లు , ఈ అవకాశాన్ని ఉపయోగిం చుకోవాలి అని సిపిఎం పార్టీ ఖమ్మం డివిజన్ కార్యదర్శి వై.విక్రమ్, బి వి కే ట్రస్ట్ మేనేజర్ వై.శ్రీనివాసరావు ఒక ప్రకటనలో కోరారు.గత ఎనిమిది సంవత్సరాలుగా ప్రతి నెలా ఫస్ట్ శనివారం క్రమం తప్పకుండా మెడికల్ క్యాంపు జరుగుతుంది అని తెలిపారు.మెడికల్ క్యాంపు లో ప్రముఖ డాక్టర్లు పర్యవేక్షణలో బిపి, షుగర్ , మూర్ఛ వ్యాధి, మరియు పక్షవాతం, కంటి , ముక్కు, చెవి, గొంతు తదితర అనారోగ్య సమస్యలకు ఉచితంగా పరీక్షలు నిర్వహించి, మందులు పంపిణీ జరుగుతుంది అని తెలిపారు. ప్రతి నెలా ఒక ప్రత్యేకమైన విభాగం వైద్యులను పిలిచి ఉచితంగా పరిక్షలు నిర్వహించి మందులు కూడా ఉచితంగా పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు.వీరు సేవలను ఉపయోగించుకోవచ్చు అని తెలిపారు.వైద్య పరీక్షలు ఉదయం 6 గంటల నుంచి మధ్యాహ్నం 11 గంటలకు వరుకు మెడికల్ క్యాంపు జరుగుతుంది అని, ఈ ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## అంగన్వాడి కేంద్రానికి కుక్కర్ వితరణ



**ఖమ్మం రూరల్ సూర్య మేజర్ న్యూస్**
గురువారం ఎదులాపురం మున్సిపాలిటీ, ఎదులాపురం నందు గల అంగన్వాడి కేంద్రాన్ని ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ సందర్శించగ అక్కడున్న సమస్యలు అంగన్వాడి టీచర్ మేళ్ళచెరువు.దుర్గమ్మ ను అడిగి తెలుసుకొని స్కూల్ పిల్లలకు పప్పు వండుటకు కుక్కర్ అడగగా తన వంతు సహాయంగా తక్షణమే స్పందించి అంగన్వాడి కేంద్రానికి కుక్కర్ ను బహుకరించిన ఖమ్మం జిల్లా కాంగ్రెస్ నాయకులు భూక్యా సురేష్ నాయక్ .ఈ సందర్భంగా అడిగిన వెంటనే సమస్యను తీర్చినందుకు అంగన్వాడి టీచర్ మరియు ఆయా లు సురేష్ నాయక్ కు కృతజ్ఞతలు తెలిపారు.వారితో పాటు పాలేరు నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్ నాగార్జునవు.ప్రద్యుమ్న చారి,మున్సిపల్ కాంగ్రెస్ నాయకులు కళ్లెం.శేష్ రెడ్డి,బ్రహ్మం, రవీంద్రా,నవీన్ తదితరులు పాల్గొన్నారు,.

## చివరి గింజ వరకు ధాన్యం మద్దతు ధరపై కొనుగోలు....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి**
**-సన్న వడ్లకు ప్రభుత్వం 500 రూపాయల బోనస్ చెల్లిస్తుంది**
**-25 లక్షల 65 వేల మంది రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ**
**-కూసుమంచి మండలం నాయకన్ గూడెంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన మంత్రి పొంగులేటి**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు మద్దతు ధరపై ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం మంత్రి, కూసుమంచి మండలంలో పర్యటించారు. ముందు గా మంత్రివర్యులు కూసుమంచి మండలం నాయకన్ గూడెంలోని గంగమ్మ తల్లి దేవాలయంలో అమ్మవారిని దర్శించుకొని నాయకన్ గూడెంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ రాజ్యంలో రైతుల సంక్షేమానికి అధిక ప్రాధాన్యత కల్పిం చామని, రైతును రాజు చేయడమే లక్ష్యంగా ప్రజా ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలో 25 లక్షల 65 వేల రైతన్నలకు 20 వేల 687 కోట్ల రూపాయలతో 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామన్నారు.గత ప్రభుత్వం పెండింగ్ లో పెట్టిన రైతు బంధు నిధులను ప్రజా ప్రభుత్వం విడుదల చేసిందని అన్నారు. దేశ చరిత్రలో మద్దతు ధరతో పాటు క్వింటాల్ కు 500 రూపాయల బోనస్ చెల్లిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని, గత వానాకాలం పంటకు దాదాపు 1700 కోట్ల రూపాయలు బోనస్ అందించామని అన్నారు. యాసంగిలో కూడా సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లిం చి చివరి గింజ వరకు కొనుగోలు చేస్తా మని అన్నారు.గత ప్రభుత్వాలు వరి పంటపై నియంత్రణ పెట్టాయని, ప్రజా ప్రభుత్వంలో మన రైతులు పండించిన ధాన్యాన్ని విదేశాలకు ఎగుమతి చేస్తున్నామని మంత్రి తెలిపారు. రైతు భరోసా పెండింగ్ నిధులను త్వరలో రైతుల ఖాతాలలో జమ చేస్తామని అన్నారు. రాష్ట్రంలో నీటి సమస్య రాకుండా రైతుల పొలాలకు సాగునీరు సరఫరా చేస్తున్నామని అన్నారు.గత వానాకాలం పంట సమయంలో రికార్డు స్థాయిలో వరి పంట పండిందని అన్నారు. దేశ చరిత్రలో ఏ రాష్ట్రంలో లేని విధంగా వానాకాలం, యాసంగి ధాన్యం మన రాష్ట్రంలో పండుతుందని అన్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతన్నల దగ్గర నుంచి పంట కొనుగోలు చేస్తామని రైతులు ఎవరు అనవసర ఆందోళనకు గురి కావద్దని అన్నారు.కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ వానాకాలం సీజన్ లో నాయకన్ గూడెంలోని 250 రైతుల నుంచి 12 వేలకు పైగా క్వింటాళ్ల ధాన్యాన్ని మద్దతు ధరపై కోనుగోలు చేయడం జరిగిందని అన్నారు. సన్న రకం ధాన్యానికి 500 రూపాయల బోనస్ అందించామని అన్నారు. మన జిల్లాలో పండించిన సన్న రకం ధాన్యానికి బోనస్ చెల్లించి కొనుగోలు చేసిన తర్వాత వాటిని రైస్ మిల్లుల ద్వారా బియ్యం చేసి ప్రజలకు ఉచితంగా రేషన్ సరఫరా చేస్తున్నామని, సంవత్సరానికి సరిపడా సన్న రకం బియ్యం నిల్వలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. మన జిల్లా రైతన్నల కృషి ఫలితంగా ఇతర జిల్లాలకు కూడా సన్న రకం బియ్యం సరఫరా చేస్తునా ్నమని అన్నారు. యాసంగి పంట ఎండిపోకుండా మంత్రి ప్రత్యేకంగా పర్యవేక్షించారని, చివరి భూములకు నీరు అందేం దుకు ప్రత్యేక చర్యలు తీసుకున్నామని అన్నారు. గత యాసంగి కంటే అధికంగా ధాన్యం కొను గోలు కేంద్రా లకు రెండు లక్షల 50 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం వస్తుం దని అంచనా ఉందని అన్నారు. చివరి గింజ వరకు మద్దతు ధరపై కొనుగోలు చేస్తామని రైతులు అనవసర వదం తులు నమ్మకుండా ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయి ంచాలని అన్నారు.ఈ కార్యక్రమంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా పౌర సరఫరాల అధికారి చందన్ కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ జి. శ్రీలత, ఖమ్మం ఆర్డీఓ నరసింహారావు, అడిషనల్ డిఆర్డీవో నూరొద్దీన్, తహ సీల్దార్ కరుణశ్రీ, ప్రజాప్రతినిధులు, పోలీస్ అధికారులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులు నేరుగా రైతుబజార్‌లో కూరగాయలు అమ్ముకునేలా చర్యలు ...

**-రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు**
**-దళారులకు రైతు బజార్లో అవకాశం ఇవ్వకూడదు,-మొక్కజొన్న పంట కొనుగోలుకు అవసరమైన చర్యలు చేపడతాం**
**-44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో పున:నిర్మించిన రైతు బజార్ ను ప్రారంభించిన మంత్రి తుమ్మల**





**ఖమ్మం (సూర్య బ్యూరో):**
రైతులు తాము పండించిన కూరగాయలను నేరుగా రైతు బజార్ లో అమ్ముకునేందుకు వీలుగా చర్యలు చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటిం గ్, సహకార, చేనేత, జౌళీ శాఖల మంత్రివర్యులు తుమ్మ ల నాగేశ్వరరావు అన్నారు.గురువారం మంత్రి, జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం నగరం 44వ డివిజన్ శ్రీరామ్ నగర్ లో మున్సిపల్ సాధారణ నిధులు 58.50 లక్షలతో షెడ్లు, ఫ్లాట్ ఫాంలను నిర్మించి రైతు బజార్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కూరగాయలు పండించే రైతులు సొంతంగా నేరుగా అమ్ముకునేందుకు సౌకర్యంగా ఉండాలని గతంలో ఏర్పాటు చేసిన రైతు బజార్ లో నేడు ఫ్లాట్ ఫాం, షెడ్లు నిర్మించి ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు. పేద రైతుల కోసం కలెక్టర్ మంచి హృదయంతో ఈ పనులు పూర్తి చేశారని తెలిపారు. మార్కెట్ లో పంట పండించే రైతులకు మాత్రమే స్థానం ఇవ్వాలని, దళారులకు ఎట్టి పరిస్థితిలో అవకాశం ఇవ్వకూడదని, ఖమ్మం చుటు ్టపక్కల ఉన్న రైతులు నేరుగా వచ్చి అమ్ముకోవాలని, అప్పుడు రైతులకు ఒక రూపాయి మిగలడంతో పాటు స్థానిక ప్రజలకు తాజా కూరగాయలు అందుబాటులోకి వస్తాయని అన్నారు. మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియను త్వరలోనే ప్రారంభించేలా మార్కెటింగ్ శాఖ సంచాలకులకు ఆదేశాలు అందిస్తామని అన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ రైతుకు వచ్చే లాభాలు పెంచేందుకు ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాల్లో భాగంగా రైతు బజార్ ప్రారంభించామని అన్నారు. రైతులు ఏ పంటలు పండించాలి, ఎలా పండించాలి అనే అంశాలపై దృష్టి సారించి లాభసాటి సాగు గురించి జిల్లాలో మంత్రి ప్రత్యేక దృష్టి పెట్టారని కలెక్టర్ తెలిపారు. మధ్యవర్తులను నివారిస్తూ రైతులకు అధిక లాభం లభించేలా రైతు బజార్ లను ఏర్పాటు చేశామని, 35 లక్షలతో గాంధీ చౌక్ వద్ద మరో మార్కెట్ ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామని, మరో నెల రోజులలో ఆ మార్కెట్ సిద్ధం చేస్తామని అన్నారు. ఈ రైతు బజార్ వద్ద రైతులు నుంచి నేరుగా వినియోగదారులు కూరగాయలను కొనుగోలు చేయడం జరుగుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ పునుకొల్లు నీరజ, కార్పొరేటర్లు, రైతులు, ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# నేరాల కట్టడి కోసమే కార్డన్ సెర్చ్...

## -మణుగూరు డిఎస్పి వంగా రవీందర్ రెడ్డి



**మణుగూరు సూర్య మేజర్ న్యూస్)-**
మణుగూరు డివిజన్ పరిధిలోని మటన్ , చికెన్ మార్కెట్లలో మణుగూరు డిఎస్పి వంగ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో డివిజన్లోని నాలుగు మండలాల సిఐలు ,ఎస్ఐల తోపాటు 50 మంది పోలీస్ సిబ్బందితో ౧ ౦ కార్డునెంట్ సెర్చ్ నిర్వహించారు. నెంబర్ ప్లేట్లు, సరైన సర్టిఫికెట్లు లేని 34 ద్విచక్ర వాహనాలు, 4 ఆటోలను పోలీసులు సీజ్‌చేశారు. అనంతరం మణుగూరు డి.ఎస్.పి మాట్లాడుతూ కార్డన్ సెర్చ్ ముఖ్య ఉద్దేశం ప్రజలను అప్రమ త్తం చేయడమే అన్నారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధ నలను పాటించాలని, ప్రయాణించే సమయంలో వాహనాల అన్ని సర్టిఫికెట్లను వెంట ఉంచుకోవాలన్నారు. ఎవరైనా అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. చట్టవిరుద్ధ కార్యకలపాలకు పాల్పడితే చట్ట రీత్యా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో సబ్ డివిజన్ పరిధిలో నాలుగు మండలాల సర్కిల్ ఇన్స్పెక్టర్,సబ్ ఇన్స్పెక్టర్లు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



**సరైన పత్రాలు చూపించండి- వాహనాలను తిరిగి పొందండి**

**- జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి సుధాకరరావు**

కొత్తగూడెం క్రైమ్, సూర్య (మేజర్ న్యూస్)-జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో పలు కేసులకు సంబంధం ఉన్న 116 ద్విచక్ర వాహనాలు, 10 ఇతర వాహనాలను హేమచంద్రపురంలో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ లో ఉంచడం జరిగిందని జిల్లా పోలీస్ మోటార్ వాహనాల అధికారి ఓ.సుధాకరరావు తెలిపారు. ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను చూపించి తమ వాహనాలను శుక్రవారం నుండి 6 నెలల లోపు పొందవచ్చునని గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.

ముందుగా ఈ వాహనాలకు సంబంధించి సరైన పత్రాలను సంబంధిత పోలీస్ స్టేష న్లలో సమర్పించి అక్కడి నుండి రుజువు పత్రాన్ని పొంది మోటారు వాహనాల అధికారి కార్యాలయంలో సమర్పించి తిరిగి వారి వాహనాన్ని పొంద వచ్చని తెలిపారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజు సూచనల ప్రకారం క్లెయిమ్ చేయని వాహనాల జాబితాను జిల్లా పోలీస్ సోషల్ మీడియా ఖాతాల్లో ఉంచినట్లు తెలిపారు. వాహనాల యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

# అధునాతన హంగులతో గ్రంధాలయ హాలు నిర్మాణం

## - ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి రాహుల్

**భద్రాచలంఐటిడిఏ ,సూర్య (మేజర్ న్యూస్)-**
ఉత్సాహవంతులైన నిరుద్యోగులైన యువతీ, యువకులకు డీఎస్సీ ,ఎస్సై, ఇతర గ్రూపులకు సంబంధించిన పుస్తకాలు,పాఠకులు విషయాలంగా కూర్చొని చదువుకోవడానికి అధునాతన హంగులతో రీడింగ్ రూము నిర్మాణం చేపడుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ అన్నారు. గురువారం భద్రాచలం పట్టణం తాత గుడి సెంటర్లోని గ్రంథాలయమును ఆయన సందర్శించి గ్రంథాలయంలో నూతనంగా నిర్మాణం చేపడుతున్న పాఠకులు చదువుకునే హాలు నిర్మాణం పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రంథాలయంలో చదువుకోవడానికి సరైన పుస్తకాలు అందుబాటులో లేవని, దాతల సహాయంతో ఈ గ్రంథాలయం నడుస్తున్నదని, డీఎస్సీ, ఎస్సై, ఇతర గ్రూపులు ప్రభుత్వం ప్రవేశపెట్టినప్పుడు సరిపడా పుస్తకాలు లేక చాలామంది యువతీ యువకులు ఇబ్బందులు పడుతున్నారని గతంలో యువకులు నా దృష్టికి తీసుకురాగా, గ్రంథాలయానికి విశాలంగా కూర్చొని చదువుకోవడానికి వంద మంది కూర్చొని చదువుకునే విధంగా



ఖాళీగా ఉన్న ప్రదేశంలో హాలు నిర్మాణం పనులు జరుగుతున్నాయని, అలాగే మంచినీటి సౌకర్యం, టాయిలెట్లు కూడా నిర్మిస్తామని, చదువుకునే మీటింగ్ హాలులో విద్యుత్ సౌకర్యంతో టేబుల్స్ కుర్చీలు అన్ని సమకూరుస్తున్నామని అన్నారు. ఒక వారం రోజులలో రీడింగ్ రూమ్ నిర్మాణం పూర్తి కావాలని ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్కు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఈ ఈ ట్రైబల్ వెల్ఫేర్ చంద్రశేఖర్, డి హరీష్, టిఏ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు పంపిణి చేసిన ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
సత్తుపల్లి పట్టణం కు చెందిన 32 మంది లబ్ధిదారులకు 13 లక్షలు 2 వేలు రూపాయలు విలువ గల చెక్కులు మరియు సత్తుపల్లి మండలం కు చెందిన 39 మంది లబ్ధిదారులకు 12 లక్షలు 26 వేలు 500 రూపాయలు విలువ గల చెక్కులను సత్తుపల్లి నియోజకవర్గం శాసన సభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ అందించినారు .తెలంగాణ రాష్ట్రంలో ఆరోగ్య శ్రీ కీ 10 లక్షలు ఆర్థిక వైద్య సహాయం మాత్రమే కాకుండా,వైద్య ఆరోగ్య ఖర్చులు సీ ఏం అర్ ఎఫ్ ద్వారా అందిస్తున్న రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కి రాష్ట్ర మంత్రులు బట్టి కి, తుమ్మల కి, పొంగులేటి కి ధన్యవాదములు తెలియజేసినారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మండలం అధ్యక్షులు శివ వేణు,సత్తుపల్లి మాజీ





కౌన్సిలర్స్ తోట సుజాల రాణి, కంటే నాగ లక్ష్మి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, పద్మ జ్యోతి, సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీను,చల్లగుళ్ల కృష్ణారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు,కమల్ పాషా, మరియు సత్తుపల్లి పట్టణం, సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు..

# భవన నిర్మాణ కార్మికుల ఆధ్వర్యంలో చలివేంద్రం ఏర్పాటు

**జూలూరుపాడు, సూర్య(మేజర్ న్యూస్) -**



మండల కేంద్రం రాజీవ్ గాంధీ బొమ్మ సెంటర్ వెంగన్నపాలెం రోడ్డు వద్ద నిర్మాణ కార్మిక సంఘం (ఏఐటీయూసి) ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసారు. జూలూరుపాడు,వెంగన్నపాలెం గ్రామ పంచాయతీల కార్యదర్శులు ఆదూరి హరిబాబు, గోరపూడి లక్ష్మీనారాయణ రిబ్బన్ కత్తిరించి చలివేంద్రాన్ని ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న తీవ్ర ఎండల వల్ల పేద ప్రజలకు త్రాగునీటి సౌకర్యం కల్పించి వారి దాహార్తిని తీర్చేందుకు భవన నిర్మాణ కార్మిక సంఘం చలివేంద్రం ఏర్పాటు చేయడం అభినందనియమన్నారు. మండల పరిసర గ్రామాల నుంచి వివిధ పనుల నిమిత్తం మండల కేంద్రానికి వస్తుంటారని, ప్రయాణికులు రాకపోకలు సాగిస్తూ మంచి నీటి కొరకు ఇబ్బందులు పడకుండా చలివేంద్ర అందరికీ అందుబాటులో ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి సిలివేరి నరసింహారావు, గుడిమెట్ల సీతయ్య, ఎస్కె కరీముల్లా, వేముల నరసింహారావు, మోటపోతుల కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# నేడు భద్రాచలంలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పర్యటన

**భద్రాచలం,సూర్య(మేజర్ న్యూస్)-**



తెలంగాణ రాష్ట్రం వ్యవసాయ, సహకార, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం భద్రాచలంలో పర్యటిస్తున్నట్లు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి బి. రాహుల్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పర్యటనలో బాగంగా సుభాష్ నగర్ కూనవరం రోడ్డులో కొత్తగా నిర్మాణం చేపడుతున్న కరకట్ట పనులను పర్యవేక్షిస్తారని, మిథిలా స్టేడియంలో శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణం,పట్టాభిషేకం ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా వివిధ శాఖల అధికారులతో శ్రీ సీతారామ చంద్రస్వామి కళ్యాణం, పట్టాభిషేకం నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహిస్తారని, సంబంధిత అధికారులు వారికి అప్పగించిన పనులకు సంబంధించిన పూర్తిస్థాయి నివేదికలతో ఈ సమావేశమునకు సకాలంలో హాజరుకావాలని ఆయన కోరారు.

# మిడ్ డే మిల్స్" కార్యక్రమాన్ని ప్రారంభించిన రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్

## - జే వి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో....

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక జే వి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థిని విద్యార్థులకు, సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సహకారంతో నెల రోజులు "మిడ్ డే మిల్స్" కార్యక్రమాన్ని గురువారం రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ ప్రారంభించినారు.అనంతరం మట్ట దయానంద్ విద్యార్థులతో కలిసి భోజనం చేశారు.ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు,మండలం కాంగ్రెస్ పార్టీ నాయుకులు చల్లగుళ్ళ నరసింహారావు,దొడ్డా శ్రీనివాసరావు,పట్టణం కాంగ్రెస్ నాయుకులు కమల్ పాషా,సారధి రెడ్డి, పట్టణం కాంగ్రెస్ నాయుకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.

# డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో వ్యక్తులకు జరిమానా




**కొత్తగూడెం, సూర్య (మేజర్ న్యూస్)-** డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులలో పరువురు వ్యక్తులకు జరిమాన విదిస్తూ కొత్తగూడెం స్పెషల్ జ్యుడీషియల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ మెండు రాజమల్లు తీర్పు చెప్పారు. కేసులు వివరాలు ఇలా.... పాల్వంచ టౌన్ సబ్ ఇన్స్పెక్టర్ రాఘవయ్య వాహన తనిఖీ చేయుచుండగా పాల్వంచ టౌన్ కు చెందిన ఇద్దరు వ్యక్తులు అతిగా మద్యం తాగి తమ తమ వాహనం నడుపు చుండగా వారిని ఆపి బ్రీత్ ఎనలైజర్ ద్వారా పరీక్షించగా అతిగా మద్యం త్రాగినట్లు రికార్డు కాగా వారిని కోర్టులో ప్రవేశపెట్టగా రెండు కేసులలో జరిమానా చెల్లించారు.

# అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం

**అన్నపురెడ్డిపల్లి, సూర్య (మేజర్ న్యూస్)-** మండల కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే వెనుకబడిన తరగతుల సంక్షేమ బాలుర డిగ్రీ గురుకుల కళాశాలలో ఖాళీగా ఉన్న సబ్జెక్టులకు అతిథి అధ్యాపక పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానం పలుకుతున్నట్లు ఉమ్మడి ఖమ్మం జిల్లా గురుకులాల రీజనల్ కోఆర్డినేటర్ రాంబాబు, కళాశాల ప్రిన్సిపల్ షేక్ బురాన్ సంయుక్తంగా గురువారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కళాశాలలో గణితం01, ఫిజిక్స్01, కామర్స్01, తెలుగు01 పోస్టులు ఖాళీగా ఉన్నాయని, (నెట్- సెట్- పీహెచ్డీ బోధనలో అనుభవం ఉన్న వారికి ప్రాధాన్యత ఇవ్వబడును) ఆసక్తి గల అభ్యర్థులు ఈనెల 7వ తేదీన సోమవారం ఖమ్మం జిల్లా రఘునాధపాలెం లోని మహాత్మ జ్యోతిబాపూలే బిసి మహిళా డిగ్రీ కళాశాలలో జరిగే డెమో- ఇంటర్వ్యూకు సంబంధించిన అన్ని సర్టిఫికెట్లతో హాజరుకావాలని తెలిపారు. ఆసక్తి గల అభ్యర్థులు సంబంధిత వివరాల కోసం 9059490623, 8500006021, ఫోన్ నెంబర్లు సంప్రదించాలన్నారు.

# కూరం వారి వివాహ వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..



దమ్మపేట, సూర్య(మేజర్‌న్యూస్) - మండల పరిధిలోని అర్లపెంట గ్రామంలో గురువారం కూరం వారి ఇంట జరిగిన వివాహ వేడుకలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని లక్ష్మణ్ వీరభద్రమ్మ నూతన దంపతులను అక్షింతలు వేసి ఆశీర్వదించారు. ఈ సందర్భంగా వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జారే తోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆటో డ్రైవరుకు జైలు శిక్ష విధిస్తూ తీర్పు




**కొత్తగూడెం, సూర్య(మేజర్ న్యూస్)-** ఆటో డ్రైవరుకు జైలు శిక్ష విధిస్తూ కొత్తగూడెం రెండవ అదనపు జ్యుషల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కే సాయి శ్రీ గురువారం తీర్పు చెప్పారు. కేసు వివరాలు ఇలా.....2017 జూలై 4న తిరువూరు కు చెందిన బిస్తు లాల్ బహదూర్ తన కుమారుడగు ధన్ బహదూర్ ఏపీ 16 టీ వై 8651 ఏపీఈ ఆటో నందు తన భార్య బిస్తూ రమాదేవి తన వదిన పసగల జయమ్మ ను ఆటోలో వ్యవసాయ భూముల ముంపు ప్రాంత పరిహారం తీసుకునుటకు ఆటోలో కుక్కునూరు వెళ్లారు. రాత్రి 9 గంటల ప్రాంతంలో తిరుగు ప్రయాణంలో మద్దుకూరు దాటాక కట్టుగూడం మూలమలుపు వద్ద ఆటోను డివైడర్‌కు అతివేగం అతివేగముగా అజాగ్రత్తగా వచ్చి ఆటోను డివైడర్ కు డాష్ ఇవ్వగా తన భార్య బిస్తూ రమాదేవి అక్కడికక్కడే చనిపోయినదని, వి. ఎమ్. బజారకు చెందిన తన వదిన పసగల జయమ్మ తన కుమారుడగు డ్రైవరు బిస్తూ ధన్ బహదూర్ కు తీవ్ర గాయాలైన అని అప్పటి అన్నపురెడ్డిపల్లి సబ్ ఇన్స్పెక్టర్ ఈ చంద్రమౌళి ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేయగా,అప్పటి సబ్ ఇన్స్పెక్టర్ ఏ.శ్రీను దర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. కోర్టులో 11 మంది సాక్షుల విచారణ అనంతరము బిస్తూ ధన్ బహదూర్ కు 7 నెలల జైలు శిక్ష, రూ 2000 ల జరిమానా విధిస్తూ తీర్పు చెప్పారు. కోర్టులో 11 మంది సాక్షులను విచారించారు ప్రాసెక్యూషన్ ను జి.విశ్వశాంతి నిర్వహించారు.కోర్టు లైజాన్ ఆఫీసర్ ఎస్. కే .అబ్దుల్ ఘని కోర్టు పిసి ( కోర్టు డ్యూటీ ఆఫీసర్ )కే. సురేష్ లు సహకరించారు.

# కళ్లకు గంతలు కట్టుకుని బిఆర్ఎస్





**యువజన, విద్యార్థి సంఘాల వినూత్న నిరసన**

**హెచ్ సి యు విద్యార్థులు, ప్రొఫెసర్లపై లాఠీచార్జి అమానుషం**

ఇల్లందు సూర్య ( మేజర్ న్యూస్)-హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలోని 400 ఎకరాల పై ప్రభుత్వ ఊచకోతను నిరసిస్తూ పర్యావరణాన్ని కాపాడాలంటూ ఉద్యమించిన హెచ్ సి యు విద్యార్థుల,ప్రొఫెసర్లపై ప్రభుత్వ లాఠీ చార్జీ అమానుషమని ఇల్లందు నియోజకవర్గ మాజీ ఎంఎల్ఏ హరిప్రియ ఆదేశాల మేరకు భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ %డ% మండల యువజన విద్యార్థి విభాగం వారి ఆధ్వర్యంలో గురువారం నాడు కళ్ళకు నల్లగంతలు ధరించి వినూత్న ప్రదర్శన నిర్వహించారు.ప్రభుత్వ వ్యతిరేక నినాదాలు చేస్తూ ఇల్లందు నియోజకవర్గ కేంద్రమైన ఇల్లందు పట్టణం కొత్త బస్టాండ్ వద్ద గల భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహం ఎదుట నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా భారత రాష్ట్ర సమితి యువజన మరియు విద్యార్థి విభాగ నాయకులు మాట్లాడుతూ, పర్యావరణాన్ని పరిరక్షించాలంటూ కాంగ్రెస్ సర్కార్ గుండాగిరిని నిరసిస్తూ హెచ్ సి యు లో విద్యార్థులు ప్రొఫెసర్లు శాంతియుత ర్యాలీ పై విరుచుకుపడ్డ ఖాకీల లాఠీచార్జి అనేది అమానుషమని అన్నారు.హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ లో సర్కారి గుండా గిరి కొనసాగుతుందని అన్నారు. నెమళీలు, జింకలు, పక్షులు, చెరువులు, శిలలకు నిలవైన 400 ఎకరాల భూములను కొట్టేయాలని చూస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా శాంతియుతంగా నిరసనలు చేస్తున్న విద్యార్థులపై లాఠీ చార్జీలు జరుగుతుంటే తమ జీవితాలను పణంగా పెట్టి విద్యార్థులు పోరాడుతుంటే తెలంగాణ మేధావులు, ఉన్నత విద్యావంతులు ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో భారత రాష్ట్ర సమితి ఇల్లందు పట్టణ మరియు మండల యువజన, విద్యార్థి విభాగం నాయకులు గిన్నారపు రాజేష్,సత్తాల హరికృష్ణ, కాసాని హరిప్రసాద్ యాదవ్, భూక్య సురేష్, కొండు రవి కాంత్,నీలం రాజశేఖర్,లలిత్ కుమార్ పాసి, ఎస్ కే . చాంద్ పాషా, నెమలి నిఖిల్, ఇమ్రాన్,వాంకుడోత్ బిపిన్ నాయక్, మలగుండ్ల ఉపేందర్, తోటకూర శ్రీకాంత్, ఎం వైకుంఠం,శనిగరపు శ్రీరామ్, గండమల్ల రామకృష్ణ, ఎండి ఇంతియాజ్,ఈర్ల శ్రీకాంత్,వార రమేష్, అజ్మీర రాజశేఖర్, ధనరాజ్, మీరజ్ బేగ్,తదితరులు పాల్గొన్నారు.

# గుండాల సొసైటీలో జరిగిన అవినీతిపై సమగ్ర విచారణ జరపాలి

**అవినీతికి పాల్పడిన అధికారిపై చర్యలు తీసుకోవాలి**

**సిపిఐ (ఎంఎల్ )మాస్ లైన్ ( ప్రజాపంథా)డిమాండ్**



**గుండాల,సూర్య (మేజర్‌న్యూస్)-** ఏజెన్సీ ప్రాంతంలోని మారుమూల మండలమైన గుండాల మండల కేంద్రంలో ఉన్న కోపరేటివ్ సొసైటీ లో అనేక అవినీతి ,అక్రమాలు చోటు చేసుకుంటున్నాయని సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ ఇల్లందు డివిజన్ కార్యదర్శి ఈశం శంకర్ , సిపిఐ ( ఎంఎల్) మాస్ లైన్ గుండాల మండల కార్యదర్శి కొమరం శాంతయ్య లు అన్నారు. గుండాల మండల పరిధిలోని ఆదివాసి గిరిజన రైతులు, గిరిజనేతర రైతులకు సొసైటీ ద్వారా ఎరువు కట్టలు, ఫెర్టిలైజర్ అందిస్తూ ఈ ప్రాంత రైతులకు న్యాయం చేయాలని ఉద్దేశంతో ఏర్పడిన గుండాల సొసైటీ అవినీతికి అడ్రస్ గా మారిందని వారన్నారు. గుండాల సొసైటీలో జరిగిన అవినీతిపై న్యాయ విచారణ జరిపేందుకు వచ్చిన అధికారులను గురువారం ఆ పార్టీ నేతలు కలిసి సమగ్ర విచారణ జరపాలని అవినీతికి పాల్పడ్డ అధికారిని సస్పెండ్ చేయాలని వినతి పత్రాన్ని అందజేశారు. ఒకవైపు దళారుల దోపిడీ, మరోవైపు సొసైటీ అవినీతి అక్రమాలతో రైతులు తమ పంటను ఎక్కడ అమ్ముకోవాలో దిక్కుతోచని స్థితిలో రైతులు ఉన్నారన్నారు. గత 2020 సంవత్సరం నుండి నేటి వరకు గుండాల సొసైటీలో సుమారు కోటి రూపాయల అవినీతి జరిగిందన్నారు. ఈ అవినీతిపై ఉన్నతాధికారులు స్పందించి అవినీతికి పాల్పడిన వారి నుండి సొసైటీ డబ్బులు రికవరీ చేయాలని , అవినీతికి పాల్పడిన అధికారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలనివారు డిమాండ్ చేశారు. గుండాల సొసైటీ పై మార్కుఫేడ్ డిస్ట్రిక్ మేనేజర్ గారిని, జిల్లా కలెక్టర్ గారిని, వ్యవసాయ శాఖ మంత్రి లను కలిసి విషయాలు వివరిస్తామని వారుఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో పి వై ఎల్ రాష్ట్ర కార్యదర్శి వాంకుడోత్ అజయ్ సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ మండల నాయకులు పూనెం మంగయ్య, తెల్లం రాజు ,ఈసం కృష్ణ ,సనప కుమార్ కోడూరి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# ఉమ్మడి రాష్ట్రంలో క్రైస్తవుల, ముస్లింలపై బిజెపి ఆర్ఎస్ఎస్ దాడులను ఖండించండి





**పాస్టర్ పగడాల ప్రవీణ్ హత్యపై న్యాయవిచారణ జరిపించాలి**

**క్రైస్తవులపై వాట్సాప్ గ్రూపుల్లో ఇల్లందు బీజేపీ నేతల తప్పుడు ప్రచారాలు మానుకోవాలి**

**మాల మహానాడు ఇల్లందు అధ్యక్షులు కాలే పుల్లయ్య**

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)-** భారతదేశంలోని క్రైస్తవ, ఇతర మతస్తులపై బిజెపి, ఆర్ఎస్ఎస్ నేతలు దాడులు జరుపుతూ హత్యలు చేస్తున్నారని మాల మహానాడు ఇల్లందు నియోజకవర్గ అధ్యక్షులు కాలే పుల్లయ్య అన్నారు. రాజమండ్రి ప్రాంతంలో పాస్టర్ పగడాల ప్రవీణ్ ని రోడ్డు ప్రమాదం పేరుతో హతమార్చిన ఘటన జరిగినదని, పాస్టర్ పగడల ప్రవీణ్ నీ అతి కిరాతకంగా హత్య చేసి, కప్పిపుచ్చుకునేందుకు, మతతత్వ బిజెపి పార్టీ నేతలు తప్పుడు వీడియోలను తయారు చేస్తూ, వాట్సప్ గ్రూపులలో పోస్ట్ చేస్తూ, వారి హత్యను రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించే ప్రయత్నాన్ని చేయడం జరుగుతున్నదని అన్నారు. ఆంధ్రప్రదేశ్ ,తెలంగాణ రాష్ట్రాలలో క్రైస్తవ ముస్లిం మతస్తులపై దాడులు చేస్తూ, తీవ్రంగా హింసిస్తూ, వారిని వివిధ రూపాలుగా హత్యలు చేస్తున్నారని మాల మహానాడు ఇల్లందు పట్టణ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు వేమూరి సాల్మన్ రాజ్,అబ్బూరి సునీల్ కుమార్ అన్నారు. భారతదేశంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంలోని, మత స్వాతంత్ర హక్కుని, వ్యక్తిగత స్వేచ్ఛ హక్కుని హరిస్తున్న బిజెపి పార్టీ నేతలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని అవమాన పరుస్తూ మత స్వేచ్ఛ హక్కును కాలరాస్తున్నారనీ విమర్శించారు. అదేవిధంగా ఇల్లందు ప్రాంతంలో కూడా కొంతమంది బీజేపీ నేతలు క్రైస్తవ మతస్తులపై వాట్సప్ గ్రూపులలో తప్పుడు పోస్ట్ పెడుతూ వేధింపులకు గురి చేస్తున్నారని, ఇది దుర్మార్గమైన చర్య అని వారన్నారు.ఇల్లందు ప్రాంత బిజెపి,ఆర్ఎస్ఎస్ ఆగడాలను ప్రశ్నించేందుకు కలిసి వచ్చే రాజకీయ పార్టీల నేతలను కలుపుకొని పోరాడేందుకు ముందుకొస్తామని, మా హక్కులకు భంగం కలిగిస్తే చూస్తూ, ఊరుకునే ప్రసక్తి లేదని, ఇల్లందు ప్రాంత బిజెపి నేతలకు తెలియజేస్తున్నామని అన్నారు.క్రైస్తవ పాస్టర్ పగడాల ప్రవీణ్ హత్యపై ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సంద ప్రవీణ్, మలిపెద్ది కమలాకర్, మంద శ్యామ్, వీరభత్తుల నవీన్, రాజేష్, జ్ఞాన సుందర్, గుర్రం బిక్షపతి, వేమూరి రాజు, కమటం చంద్రకళ, కమలాకర్, తదితరులు పాల్గొన్నారు.

## జెకె 5 విస్తరణ ప్రాజెక్టు నిర్వాసితులకు 2013 భూ చట్ట ప్రకారం పరిహారం చెల్లించాలి

### ఇల్లందు ఎమ్మెల్యే కోరం ఆధ్వర్యంలోమంత్రివర్యులు పొంగులేటిని కలిసి వినతి పత్రం అందించిన అఖిలపక్షం నాయకులు



**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్న్యూస్)-** ఇల్లందు జేకే 5 ఎక్స్టెన్షన్ ఓపెన్ కాస్ట్ విస్తరణ ప్రాజెక్టు లో భూములు, ఇండ్లు కోల్పోతున్న వారికి 2013 భూ నిర్వాసిత పునరావాస చట్టం ప్రకారం పరిహారం చెల్లించాలని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఇల్లందు ఎంఎల్ఏ కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఖమ్మంలో సాయంత్రం స్వగృహ మందు కలిసి అఖిలపక్షం, భూ నిర్వాసితులు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు సమస్యను వివరిస్తూ ఇల్లందు జే కే 5 ఎక్స్టెన్షన్ ఓపెన్ కాస్ట్ పూసపల్లి, విజయ లక్ష్మీ నగర్ తిలక్ నగర్ 21 ప్రాంతంలో నిర్వాసితులుగా మారుతున్న ప్రజలకు జెకె 5 ఓసిలో ఇచ్చిన విధంగా ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ఇవ్వాలని కోరారు. స్పందించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గతంలో ఇచ్చిన మాదిరిగానే ప్యాకేజీ యధావిధిగా కొనసాగించేట్లు కృషి చేస్తానని హామీ ఇచ్చారని అఖిలపక్ష నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, విజయలక్ష్మి నగర్ మాజీ సర్పంచ్ పూనెం కవిత, అఖిల పక్ష నేతలు అబ్దుల్ నబి,వెన్నంపల్లి శ్రీనివాస్, ఎట్టి హరికృష్ణ, క్లింట్ రోచ్, సదరం మహేష్ స్థానిక అడ్వకేట్ సూర్ణపాక సత్యనారాయణ, దనసరి రాజు, పూనెం మధు వడ్డేపల్లి సురేష్, సదరం రాజు, సూరజ్ మౌర్య, వట్టం రాజు, బండి సతీష్, ఉబ్బని ఈశ్వర్, హరిసింగ్, కనకయ్య, పోకల రాధ,కళ్యాణి, ఎట్టి శ్రీలత, పూనెం రాంబాయి మనోజ్ సాహు, మాదాసు రమేశ్, జమున, తదితరులు పాల్గొన్నారు.

## నూతనంగా బాధ్యతలు స్వీకరించిన హెచ్ఆర్డి జీఎంని మర్యాదపూర్వకంగా కలిసిన ఐఎన్టియుసి నాయకులు



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)-** కొత్తగూడెం,కార్పొరేట్ ఏరియాల వైస్ ప్రెసిడెంట్లు రజాక్, పీతంబార్ రావు ల ఆధ్వర్యంలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన హెచ్ ఆర్ డి జీఎం రఘుపతి కి సెంట్రల్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ త్యాగరాజన్ సూచనల మేరకు పుష్పగుచ్ఛంతో శుభాకాంక్షలు తెలియజేసారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ కార్మికులకు సంబంధించిన శిక్షణను త్వరగా పూర్తిచేయాలని, అప్రెంటిస్లల వేతనాలని వెంటనే చెల్లించాలని, ఇంకా అనేక విషయాలపై చర్చించారు. జీఎం హెచ్ఆర్ డి సానుకూలంగా స్పందించటం జరిగింది. ఈ కార్యక్రమంలో రీజినల్ జనరల్ సెక్రెటరీ ఆల్బర్ట్, సెంట్రల్ సెక్రటరీ అభిషేక్, ఐఎన్టియుసి నాయకులు విప్లవరెడ్డి, గోపు కుమారస్వామి, ఎస్ కే గౌస్,కాలువల శ్రీనివాస్, నాగుల శంకర్, అదేం రాజు, జె. శ్రీనివాస్, సురేష్, సురేందర్, కృష్ణప్రసాద్, వెంకటేశ్వర్లు, నాక్వి, రాజేందర్ పాల్గొన్నారు.

## రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం ప్రకృతిని జీవరాసులను హరిస్తారా





### ముఖ్యమంత్రికి జ్ఞానోదయం చేయండి

### బిఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం ఇచ్చిన బిఆర్ఎస్ యువజన విభాగం విద్యార్థి విభాగం

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)-** రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం పచ్చటి ప్రకృతిని అలాగే వందల సంఖ్యలో ఉన్న జీవరాశు లను హరిస్తారా ముఖ్యమంత్రి అంటూ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం, విద్యార్థి విభాగం, యువత ప్రశ్నించింది. బుధవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ యువజన విభాగం, విద్యార్థి విభాగం ఆధ్వర్యంలో హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ భూముల ధ్వంసము చేయడాన్ని వ్యతిరేకిస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి జ్ఞానోదయం కలిగించాలని అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తన సొంత స్వలాభం కోసం హైదరాబాద్ సెంటర్ యూనివర్సిటీ లో విస్తరించిన ప్రకృతిని జీవరాసులను విధ్వంసం చేస్తూ జీవరాసుల స్వేచ్ఛను హరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రకృతిని విధ్వంసం చేయొద్దని విద్యార్థులు ప్రయత్నిస్తున్నప్పటికీ విద్యార్థులపై అమానుషంగా లాఠీచార్జి చేయడంతో పాటు, వారిపై అక్రమ కేసులు కూడా పెట్టారని ఇది ముమ్మాటికి హేయమైన చర్య అన్నారు. ముఖ్యమంత్రి ఎవరు చెప్పిన వినకపోవడంతో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు వినతి పత్రం ఇచ్చి అతని జ్ఞానోదయం చేయాలని వినతి పత్రం ఇచ్చి కోరడం జరిగిందన్నారు. ఇప్పటికైనా చట్టసభలను గౌరవించి ముఖ్యమంత్రి నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో.. జిల్లా యువజన నాయకులు బడికల శ్రావణ్ కుమార్, విద్యార్థి విభాగం అధ్యక్షులు ఉప్పతల గణేష్, మండల యువజన మైనారిటీ నాయకులు సయ్యద్ యాకుబ్, జిల్లా మైనారిటీ నాయకులూ సయ్యద్ బాద్ షా, టౌన్ యూత్ నాయకులు షెక్ చోటు, మండల యూత్ ఉపాధ్యక్షులు మంద అనిల్, ఉస్మానియా యూనివర్సిటీ విద్యార్థులు భుక్య లింగ్య నాయక్, సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, జిల్లా నాయకులు మెడా మోహన్ రావు టౌన్ పార్టీ అధ్యక్షులు సురా వెంకటేశ్వర్లు, మంగయ్య రామ కృష్ణ, అరవింద్, జగదీష్ తదితరులు పాల్గొన్నారు.

## 24 సంవత్సరాలుగా రాములోరి భక్తులకు అన్నదానం

### రైతు సంఘం నాయకుడు అంకత ఉమామహేశ్వరరావు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) -** సామాజిక సేవలో ముందుండి... ఆధ్యాత్మిక కార్యక్రమాలతో అటు భక్తులను, వ్యవసాయ పంటలలో మెళు కువలను రైతులకు నేర్పి అత్యధిక స్థాయిలో పంటలు పండించే రైతులకు వెన్నుముకగా నిలుస్తూ లైన్స్ క్లబ్ అధ్యక్షులుగా పేద ప్రజలకు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల హృదయాలలో చిరస్థాయి ముద్ర వేసుకున్న పామాయిల్ రైతు సంఘం నాయకుడు, మండల లైన్స్ క్లబ్ అధ్యక్షులు అంకత ఉమామహేశ్వరరావు. గత 24 సంవత్సరాలుగా శ్రీరామనవమికి భద్రాచలం కాలినడకన వెళ్లే భక్తులకు అన్నదానం నిర్వహిస్తూ



భక్తుల ఆకలిని తీరుస్తున్నారు. ప్రతి సంవత్సరం శ్రీరామనవమి పండుగను పురస్కరించుకొని పది రోజులు ముందుగానే పలు రాష్ట్రాల నుండి భద్రాచలం శ్రీరామనవమి సీతారామ కళ్యాణాన్ని కన్నుల పండగగా చూడడం కోసం వస్తున్న భక్తులకు అంకత ఉమామహేశ్వరరావు మురళి కుమారి దంపతులు భక్తులకు అన్నదానం నిర్వహించి పలు రాష్ట్రాలకు చెందిన భక్తుల మన్ననలు పొందుతున్నారు. ప్రజా సేవలో ముందుండే అంకత ఉమామహేశ్వరరావు ఇటీవల లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కంటి పరీక్షలు ఆపరేషన్ లతో పాటు చిరు వ్యాపారులకు తోపుడుబండ్లు సహాయం చేసి ఆర్థికంగా వారి ఎదుగుదలకు తోడ్పాటునందిస్తూ మహా మనిషిగా నిలిచారు. పేద ప్రజల అభివృద్ధి కోసమే రాజకీయాలను చేస్తూ పలు కుటుంబాలలో వెలుగులు నింపిన అంకత ఉమామహేశ్వరరావు ఎన్నో స్వచ్ఛంద కార్యక్రమాలలో విజయం సాధించారు.

## విద్యార్థుల అరెస్టులకు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఖండన





**ఇల్లందు టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-** రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు చలో సెక్రెటరీయేట్ పిలుపు సందర్భంగా విద్యార్థి సంఘాల నాయకులపై లాటి చార్జ్, అరెస్టుల ను ఖండించాలని సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ ఇల్లందు పట్టణ కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సటీ భూములు 400 ఎకరాల భూమిని అమ్మకానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకోవడాన్ని నిరశిస్తూ గురువారం చలో సెక్రటేరియట్ నిర్వహిస్తున్న విద్యార్థుల, విద్యార్థి సంఘాల నాయకుల అరెస్టు సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తీవ్రంగా ఖండిస్తున్నదన్నారు. హెచ్ సి యు లో విద్యార్థులు చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేసేందుకు దుర్మార్గమైనటువంటి, అమానుషమైన రీతిలో లారీచార్జికి, అరెస్టులకు పూనుకున్నదన్నారు. అనేక మంది తలలు పగిలాయని,ఈ అణిచివేత చర్యలను సీపీఐ (ఎం.ఎల్) మాస్ లైన్ తీవ్రంగా ఖండిస్తున్నది. రాష్ట్ర వ్యాప్తంగా విద్యార్థి సంఘాలు ఇచ్చిన ఛలో సెక్రటేరియట్ పిలుపులో భాగంగా విద్యార్థి సంఘాల నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. పిడిఎస్ యు నాయకులు రాష్ట్ర అధ్యక్షుడు కాంపాటి పృథ్వీ, ప్రధాన కార్యదర్శి సాయిజోల అనిల్ కుమార్, నరసింహారావు, వెంకటేష్, అలానే రాష్ట్ర వ్యాప్తంగా ఏఐఎస్ఎఫ్, ఎస్ఎఫ్ఐ ఇతర పిడిఎస్యు విద్యార్థి నాయకుల అరెస్టు ఖండిస్తూ వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. హెచ్సియులో విద్యార్థిని, విద్యార్థులపై పోలీస్లు లాఠీఛార్జ్ చేయడం,పోలీస్ పహారాలో వుంచడం, చెట్లు, జంతువుల విధ్వంసం రాష్ట్ర ప్రభుత్వ విద్యా వ్యతిరేక, పర్యావరణ వ్యతిరేక విధానంలో భాగం అని అన్నారు. విద్యా సంస్థలను, క్యాంపస్లను పరిశోధనా కేంద్రాలుగా చూడకుండా, వాటి స్థలాలను కార్పొరేట్ వ్యాపార వర్గాలకు కట్టబెట్టే విధానం ప్రమాదకరమైనదన్నారు. కాంగ్రెస్ సర్కార్ మోదీ బీజేపీ లాగానే కార్పొరేట్ వర్గాల ప్రయోజనం చూస్తూ ప్రజా హక్కులను, ప్రజల హితాన్ని విస్మరించడం అన్యాయమని,వెంటనే ప్రభుత్వం తన చర్యలను వెనుకకు తీసుకోవాలని డిమాండ్ చేశారు. నిర్బంధ విధానాన్ని విడనాడాలని, విద్యార్థులపై పెట్టిన అక్రమ కేసులను రద్దు చేయాలని,అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.

## పేటలో బిఆర్ఎస్ యువజన విభాగం ఆందోళన



**అశ్వారావుపేట సూర్య, మేజర్న్యూస్)-** మండల కేంద్రం అశ్వారావుపేటలో హెచ్సియు భూములను పరిరక్షించాలంటూ బిఆర్ఎస్ పార్టీ యువజన విభాగం ఆధ్వర్యంలో గురువారం ఆందోళన నిర్వహించారు. స్థానిక రింగ్రోడ్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహం వద్ద బిఆర్ఎస్ యువజన విభాగం నాయకులు కళ్ళకు గంతలు కట్టుకొని ప్లకార్డులను ప్రదర్శించి నిరసన తెలిపారు. హెచ్సియు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన ప్రకృతి విధ్వంసాన్ని ఆపాలాని, అటవీ సంపదను, వన్యప్రాణులను పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకురాలు వగ్గెల పూజ, నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు మోటూరి మోహన్, టౌన్ ప్రెసిడెంట్ సత్యవరపు సంపూర్ణ, నారం రాజశేఖర్, సోమాని రమేష్, శెట్టిపల్లి రఘురామ్, తగరం హరి, బాలికిరణ్, బుజ్జిబాబు, సురేష్, శివ, గణేష్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## పద్మావతి ఖనిని తనిఖీ చేసిన డైరెక్టర్(పా)వెంకటేశ్వర్లు



కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)- నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన తర్వాత డైరెక్టర్ (ప్రాజెక్ట్, ప్లానింగ్) డైరెక్టర్ (పా) కే.వెంకటేశ్వర్లు కొత్తగూడెం ఏరియాలోని పద్మావతి ఖనిని గురువారం తనిఖీ చేశారు. డైరెక్టర్ (ప్రాజెక్ట్, ప్లానింగ్) డైరెక్టర్ (పా) పద్మావతి ఖని మైన్ ను తనిఖీ చేసి, మైన్ లో బొగ్గు ఉత్పత్తి వివరాలను మైన్ మేనేజర్, ఏజెంట్ లతో సమీక్షించడం జరిగింది. మైన్ లోని సర్వేస్ టన్నెల్ పనుల పురోగతిని సమీక్షించారు. అనంతరం వారు అండర్ గ్రౌండ్ మైన్ నందు దిగి మన్ రైడింగ్ సిస్టం, అండర్ గ్రౌండ్ పని స్థలాలను సంబంధిత అధికారులతో సమీక్షించారు. కంటిన్యూషన్ మైనర్ వర్కింగ్ కండిషన్స్ ను సంబంధిత అధికారులతో చర్చించి కంటిన్యూషన్ మైనర్ పనితీరును మెరుగుపరచుటకు తీసుకోవాల్సిన చర్యల గురించి సీఎం సెక్షన్ వారికి సలహాలను సూచనలను ఇచ్చారు. మైన్ నందు బొగ్గు ఉత్పత్తి ని పెంచుటకు ఎల్ హెచ్ డి యంత్రాలను పెంచాలని ఏజెంట్, మేనేజర్ అడగగా అందుకు డైరెక్టర్ సానుకూలంగా స్పందించి యంత్రాలను పెంచే విధంగా చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఏరియా జీఎం షాలెం రాజు, జీఎం (సేఫ్టీ) కొత్తగూడెం రీజియన్ తివారి, కొత్తగూడెం ఏరియా సేఫ్టీ ఆఫీసర్ ఎం వెంకటేశ్వర్లు, పద్మావతి ఖని ఏజెంట్ బి. రవీందర్, మేనేజర్ శ్యాం ప్రసాద్, సర్వేయర్ ఏం ప్రదీప్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## పెనాల్టీ విధానంలో మార్పులు చేసిన సింగరేణి యాజమాన్యం



అన్ని విభాగాలకు వర్తింపచేయాలని విజ్ఞప్తి చేసిన ఏఐటీయూసీ నాయకులు

కొత్తగూడెం సింగరేణి సూర్య( మేజర్ న్యూస్)- సింగరేణిలో కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానంలో యూనిట్ రేట్ సిస్టం క్రింద సివిల్ విభాగం ద్వారా కాంట్రాక్ట్ కార్మికులు చేస్తున్న పనిలో కార్మికుల హాజర శాతం తక్కువ అయినప్పుడు కాంట్రాక్టర్లకు పెనాల్టీ విధించే విధానంలో సింగరేణి యాజమాన్యం మార్పులు తీసుకు వచ్చిందని,దీనివల్ల అనేక సంవత్సరాల నుండి ఇబ్బందులు పడుతున్న కాంట్రాక్టర్లు, కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపసమనం కలుగుతుందని,సింగరేణి యాజమాన్యం ఈ నిర్ణయం తీసుకోవడం పట్ల ఏఐటీయూసీ నాయకులు కృతజ్ఞతలు తెలియజేశారు. గురువారం కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ లో డైరెక్టర్ పా కే వెంకటేశ్వర్లు ని చూసి సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీ గౌరవాధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య ఆధ్వర్యంలో యూనియన్ ప్రతినిధులు పలు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా సీతారామయ్య మాట్లాడుతూ సింగరేణిలో అనేక సంవత్సరాలుగా కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ విధానంలో పాత పద్ధతులే కొనసాగుతున్నాయని వాటిల్లో మారుతున్న పరిస్థితులకనుగుణంగా కొన్ని మార్పులు తీసుకురావాలని కోరారు. అనేక దఫాలుగా సింగరేణి చైర్మన్ కి, ఉన్నతాధికారులకు చేసిన విజ్ఞప్తి మేరకు పెనాల్టీ విధానములో తీసుకువచ్చిన మార్పుల వల్ల కాంట్రాక్టర్లకు తద్వారా కాంట్రాక్ట్ కార్మికులకు కొంత ఉపయోగము ఉంటుందని,దీనివల్ల హాజరు కావలసిన కాంట్రాక్ట్ కార్మికుల్లో 25% వరకు గైరాజరైనప్పటికీ పెనాల్టీ ఉండదని తెలిపారు.కాంట్రాక్ట్ కార్మికుల పైన ఒత్తిడి తగ్గుతుందని అన్నారు.ఈ మార్పులను కేవలం సివిల్ డిపార్ట్మెంట్ లోనే కాకుండా పర్చేజ్ టెండర్స్,ఫారెస్ట్ విభాగం లో కూడా వర్తింప చేయాలని కోరారు. రెగ్యులర్ గా నడిచే టెండర్ లను గ్యాప్ లేకుండా కంటిన్యూ చేయాలని, వెంటనే టెండర్లు పిలవాలని కోరారు.

-కన్వేయన్స్ వాహనాల 15% అడహక్ పేమెంటు సమస్యను వెంటనే పరిష్కరించాలి

సింగరేణిలో నడుస్తున్న ప్రైవేటు వాహనాల డ్రైవర్ల సీఎంపీఎఫ్ క్రింద సింగరేణి యాజమాన్యం కట్ చేసుకుని తమ దగ్గర పెట్టుకున్న 15% అడహక్ పేమెంట్ వల్ల అనేకమంది యజమానులు,డ్రైవర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు.యూనియన్ లు ఐక్యంగా చైర్మన్ ని ఒప్పించి పరిష్కారానికి వేయించిన కమిటీ సమస్యల పరిష్కరించడానికి కృషి చేయాలని,ఈ విషయంలో తీవ్ర కాలయాపన జరుగుతుందని డైరెక్టర్ పా జోక్యం చేసుకొని సమస్య పరిష్కారానికి కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.అందుకు డైరెక్టర్ పా సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యు కృష్ణ ఫర్,సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం బ్రాంచ్ కార్యదర్శి రమణ మూర్తి పాల్గొన్నారు.

# రైతుల కొంప ముంచుతున్న మొక్కజొన్న



సీడ్స్ లోపంతో ఖాళీ కంకులు.. ఆవేదన చెందుతున్న రైతులు



రైతులకు ముఖం చాటేస్తున్న సీడ్స్ కంపెనీలు, ఏజెంట్లు

అగ్రిమెంట్ బాండ్ పత్రాలు సైతం కంపెనీ ఏజంట్ ల వద్దనే

జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) - మండలంలోని రైతాంగం ఈ సంవత్సరం ఆడ మగ మొక్కజొన్న( మేల్ ఫిమేల్ ) పంటను సుమారు 1400 ఎకరాల విస్తీర్ణంలో సాగు చేశారు.గత సంవత్సరంతో పోల్చితే ఈ సంవత్సరం అధికంగా ఆడ మగ సాగు వైపు రైతులు మొగ్గు చూపారు.అందుకు కారణాలు అనేకం ఉన్నాయి.వివిధ కార్పొరేట్ కంపెనీలకు చెందిన ఆడ మగ మొక్కజొన్న విత్తనాలు సాగు చేస్తే ఎకరాకు 30 వేల రూపాయలు లాభం గడించవచ్చనీ..వివిధ కంపెనీల వారు విస్తృత ప్రచారం నిర్వహించడం,తమ కంపెనీకి చెందిన విత్తనాలు వాడితే అధిక దిగుబడి సాధించవచ్చనే మాయ మాటలు నమ్మడం,నమ్మకం కుదరకపోతే అగ్రిమెంట్ బాండ్ కాగితం రాసిస్తామని ఏజెంట్లు రైతులను ప్రోత్సహించిన సందర్భాలు,ఇతర కారణాలు అనేకం ఉన్నాయి.తీరా రైతులు ఏజెంట్లు మాటలు నమ్మి వారు సూచించిన కంపెనీలకు చెందిన విత్తనాలను సాగు చేయడం జరిగింది.తీరా మొక్కజొన్న పంట చేతికి వచ్చే సమయంలో వచ్చిన పంట సరిగా గింజలు వేయకపోవడం,కంకుల సైజ్ తగ్గడం జరిగాయి.దీంతో ఆడ మగ మొక్కజొన్న సాగు చేస్తున్న రైతులు కొంప మునిగినట్లు అయింది.దీంతో రైతులు ఆందోళన చెంది తమను తొలిత ప్రోత్సహించిన వివిధ కార్పొరేట్ సీడ్స్ కంపెనీలను, ఏజెంట్లను ఫోన్ ద్వారా సంప్రదిస్తే సమాధానం ఇవ్వడంలేదని, ఒకవేళ స్పందించిన మాట దాటవేసే ప్రయత్నం చేస్తున్నారని రైతులు తెలుపుతున్నారు.తమతో అగ్రిమెంట్ కుదుర్చుకున్న కాగితాలు సైతం వారి వద్దనే ఉంచుకున్నారని పలువురు రైతులు తెలుపుతున్నారు.విత్తనాల కంపెనీలు,ఏజెంట్ల మాటలు నమ్మి తాము మోసపోయామని వాపోతున్నారు.రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా తయారైందని, జిల్లా,మండల వ్యవసాయ శాఖ అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఆడ మగ మొక్కజొన్న పంటను సాగు చేస్తున్న పొలాలను పరిశీలించి రైతులకు న్యాయం జరిగేలా చూడాలని కోరుతున్నారు.మోసపూరిత ప్రకటనలతో రైతులను మభ్యపెడుతున్న విత్తనాల కంపెనీలపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని మండల రైతులు కోరుతున్నారు.

## నిపుణులను తయారు చేయడంలో కీలకపాత్ర వహిస్తున్న పాలిటెక్నిక్ విద్య

సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ సూర్యనారాయణ.



కొత్తగూడెం సింగరేణి సూర్య, (మేజర్ న్యూస్)- పరిశ్రమ డిమాండ్లను తీర్చగల నైపుణ్యం కలిగిన నిపుణులను తయారు చేయడంలో ఎస్ సి పాలిటెక్నిక్ కీలక పాత్ర పోషిస్తోంది. సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్ ఎల్వి సూర్యనారాయణ పేర్కొన్నారు. డైరెక్టర్ ఆపరేషన్ సింగరేణిగా నాయకత్వం, విద్యా, పారిశ్రామిక రంగాలలో అభివృద్ధికి తోడ్పడేందుకు నిబద్ధతకు పేరుగాంచింది అన్నారు. గురువారం సింగరేణి మహిళా డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన సమావేశంలో తన జ్ఞానవంతమైన మాటలతో ఆకట్టుకున్నారు. ఆయన తన జీవితంలో కఠిన క్రమశిక్షణ, గురువులు,తల్లిదండ్రుల పట్ల గౌరవం వంటి విలువలతో పెరిగినట్లు పేర్కొన్నారు. పూర్వం లక్ష్యాలను సాధించడానికి అపారమైన కృషి, ఓపిక, బలమైన విలువల వ్యవస్థ అవసరమని, కానీ నేటి రోజుల్లో అధునాతన సాంకేతికత ద్వారా అందుబాటులో ఉన్న సౌలభ్యాల కారణంగా లక్ష్యాల సాధన సులభతరమైందని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సాంకేతికత స్వీయ అభివృద్ధికి, ఉన్నత స్థానాలను సాధించాలనే ఉత్సాహాన్ని పెంపొందించడానికి ఒక సులభమైన మార్గంగా మారిందని ఆయన వివరించారు."విజయం అనేది మనకు బహుమానంగా లభించేది కాదుబీ అది కఠిన శ్రమ, స్థిరత్వం, నేర్చుకోవాలనే ఆసక్తితో పెంచుకునే తోటలాంటిది," అని సూర్యనారాయణ అన్నారు. సవాళ్లను అవకాశాలుగా మలచుకోవాలని, తమ సాంకేతిక నైపుణ్యాలను సమాజానికి సానుకూలంగా ఉపయోగించాలని విద్యార్థులను ఆయన ప్రోత్సహించారు. తన విస్తృత అనుభవం నుండి అడ్డంకులను అధిగమించిన సంఘటనలను పంచుకుంటూ, యువతను గొప్ప కలలు కనమని, అదే సమయంలో వారి విలువలలో స్థిరంగా ఉండమని స్ఫూర్తినిచ్చారు.ఈ సందర్భంగా ఆయన ఒక ప్రేరణాత్మక ఉదాహరణను ప్రస్తావించారు. ఎస్సిసిఎల్ చైర్మన్,మేనేజింగ్ డైరెక్టర్ (సిఎండి) ఎన్. బాలరాం ఆత్మకథను పరిశీలిస్తే, ఆయన జీవితంలో ఎన్నో కష్టాలను ఎదుర్కొని విజయం సాధించిన విధానం ఆశ్చర్యకరంగా ఉంటుంది. కుటుంబ సమస్యల కారణంగా తన చదువును అడపాదడపా ఆపవలసి వచ్చింది. అయినప్పటికీ, ఆయన తన చదువును ఎన్నటికీ వదులుకోలేదు. అపారమైన సంకల్పంతో, దూరవిద్యా విధానం ద్వారా బిఏ, ఎంఏ పూర్తి చేసి, యుపిఎస్సి సివిల్ సర్వీసెస్ పరీక్షల్లో విజయం సాధించారు. ఇండియన్ రెవెన్యూ సర్వీస్ (ఐఆర్ఎస్)లో చేరిన ఆయన, నేడు ఎస్సిసిఎల్ సిఎండిగా ఉన్నత స్థానానికి చేరుకున్నారు. ఈ అద్భుతమైన సాఫల్యం ఆయన స్థిరమైన చదువు, క్రమశిక్షణ, నిబద్ధత మరియు లక్ష్యం పట్ల అంకితభావం వల్ల సాధ్యమైంది. ఈ కథతో పాటు, బాలరాం విజయానికి దోహదపడిన కొన్ని అదనపు అంశాలను సూర్యనారాయణ ఉదాహరించారు. ప్రతికూల పరిస్థితులకు అనుగుణంగా మారడం, పరిమిత వనరులతో ఎక్కువ సాధించడం ఆయన స్థితిస్థాపకతను చూపిస్తుంది. తాత్కాలిక వైఫల్యాల కంటే దీర్ఘకాలిక లక్ష్యాలపై దృష్టి సారించడం, స్వీయ విశ్వాసం, సమాజ అంచనాలను ధిక్కరించే ధైర్యం ఆయన విజయంలో కీలక పాత్ర పోషించాయి. "విద్య అనేది ఒక పరివర్తన సాధనం. సరైన మనస్తత్వంతో ఎంత కష్టమైన ప్రారంభమైనా అసాధారణ ఫలితాలకు దారితీస్తుంది," అని ఆయన నొక్కి చెప్పారు.సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ను కూడా సూర్యనారాయణ ప్రశంసించారు. "పరిశ్రమ డిమాండ్లను తీర్చగల నైపుణ్యం కలిగిన నిపుణులను తయారు చేయడంలో ఈ సంస్థ కీలక పాత్ర పోషిస్తోంది. ఇటువంటి సంస్థలు మన దేశ పురోగతికి వెన్నెముకలాంటివి, జ్ఞానం, అనువర్తనం మధ్య అంతరాన్ని తగ్గిస్తాయి," అని ఆయన అన్నారు. ఉపాధ్యాయులు తదుపరి తరాన్ని మార్గదర్శనం చేయడంలో తమ కృషిని కొనసాగించాలని సూచించారు. విద్య, క్రీడలు, ఇతర కార్యకలాపాలలో రాణించిన విద్యార్థులకు అవార్డుల పంపిణీతో కార్యక్రమం సమాప్తమైంది. సూర్యనారాయణ హాజరు, ప్రేరణాత్మక మాటలకు, అలాగే సాయంత్రాన్ని గుర్తుండిపోయేలా చేసిన అందరికీ కృతజ్ఞతలు తెలిపారు.సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ 17వ వార్షికోత్సవం గత విజయాలను జరుపుకోవడమే కాకుండా, ఎల్.వి. సూర్యనారాయణప్రసంగం విద్యార్థులు, ఉపాధ్యాయులపై శాశ్వత ముద్ర వేస్తూ భవిష్యత్తుకు ఆశాజనక దిశను చూపింది. ఈ వేడుకలు సంస్థ ఉత్కృష్టతకు, శ్రీరాంపూర్ ప్రాంత విద్యా రంగంలో దాని కీలక పాత్రకు సాక్ష్యంగా నిలుస్తాయి. ఎల్వి సూర్యనారాయణ తన చిన్నప్పటి నుండి క్రమశిక్షణతో కూడిన చదువు చదివి, ఈ స్థాయికి చేరుకున్నారని వివరించారు. తన ఇద్దరు పిల్లలను కూడా చెడు వ్యసనాలకు అలవాటు పడకుండా క్రమశిక్షణతో పెంచి, వారు అత్యున్నత స్థానాలను అధిరోహించారని చెప్పారు. చిన్న వయస్సులో పిల్లలు చెడు వ్యసనాలకు పోకుండా ఉండటం వారి జీవితాలను చక్కగా దిద్దుతుందని వివరించారు. సూర్యనారాయణ సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్లో ప్రేరణాత్మక ప్రసంగం చేసి, క్రమశిక్షణ, గురువులు, తల్లిదండ్రుల పట్ల గౌరవం వంటి విలువలతో పెరిగినట్లు పేర్కొన్నారు. విద్య అనేది పరివర్తన సాధనం అని, సరైన మనస్తత్వంతో అసాధారణ ఫలితాలకు దారితీస్తుందని నొక్కి చెప్పారు.

# ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత

- సత్తుపల్లి మండల ప్రత్యేక పాలన అధికారి టి.సునీల్ రెడ్డి.
- ఆడపిల్లల సంరక్షణ ఐసిడిఎస్ ధ్యేయం.
- సత్తుపల్లి ఐసిడిఎస్ సిడిపిఓ కనకదుర్గ.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సమాజంలో ఆడపిల్లల రక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత అని సత్తుపల్లి ప్రత్యేక పాలన అధికారి టి సునీల్ రెడ్డి అన్నారు, బేటి బచావో బేటి పడావో మా పాప మా ఇంటి మణిదీప్వం కార్యక్రమంలో భాగంగా స్థానిక జహార్ నగర్ అంగన్వాడి కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆడపిల్ల జన్మోత్సవ వేడుకల లో భాగంగా పాల్గొన్న ఆయన మాట్లాడుతూ, నేటి సమాజంలో తల్లిదండ్రులు మగ సంతానం కు ఎక్కువ ప్రాముఖ్యత నిస్తున్నారని సృష్టిలో ఆడ మగ సమానమని పిల్లలు లేకపోతే సృష్టి మనుగడే ప్రశ్నార్థకంగా మిగిలిపోతుందని ఆయన పేర్కొన్నారు, ఆడపిల్లల తల్లిదండ్రులు పిల్లలను చక్కగా చదివిస్తే ఉద్యోగాలలో స్థిరపడతారని అందుకు ప్రభుత్వం అన్ని విధాల సహాయ సహకారాలు అందిస్తుందని ఆయన తెలిపారు, అనంతరం ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ కనకదుర్గ మాట్లాడుతూ, ఆడపిల్లల సంరక్షణ ఐసిడిఎస్ ముఖ్య ఉద్దేశమని ఆడపి ల్లల దృష్టిలో ఉంచుకొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనేక సంక్షేమ పథ కాలు ప్రవేశపెట్టడంతో పాటు వారి బంగారు భవిష్యత్తుకు తోడ్పాటున



అందిస్తుందని ఆమె తెలిపారు. ఆడపిల్లల తల్లిదండ్రులు 18 సంవత్సరాల నిండిన బాలికలకు మాత్రమే వివాహం జరిపించాలని 18 సంవత్సరాల లోపు మైనర్ బాలికలకు వివాహం జరిపిస్తే అది చట్టరీత్యా నేరం అవుతుందని ఆడపిల్లల తల్లిదండ్రులు ఈ విషయాన్ని గుర్తు చుకోవాలని ఆమె హెచ్చరించారు, అనంతరం ఆడపిల్లల తల్లిదండ్రులు మామిళ్ల వీరబాబు నరసమ్మ దంపతుల ను అంగన్వాడి సూపర్వైజర్ మహాలక్ష్మి, టీచర్ స్వాతి ఆధ్వర్యంలో ఘనంగా నూతన వస్త్రాలు బహుకరించి సన్మానించారు. ఈ కార్యక్రమంలో హెల్త్ అసిస్టెంట్ శారా దేవి, ఏఎన్ఎం. తాయమ్మ, అంగన్వాడి టీచర్స్, స్వప్న, రహమాన్ బేగం, రాధా అరుణ, కమల ,మంగతాయారు, పలువురు అంగన్వాడీ టీచర్లు, ఆశా కార్యకర్తలు స్థానిక అంగన్వాడి గర్భిణీ బాలింతలు, చిన్నారులు తదితరులు పాల్గొన్నారు.

# 110 కార్యకలాపాలు....110 మంది విద్యార్థులు

- ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధన కోసం, - విశ్వశాంతి విద్యార్థుల ప్రయత్నం.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

"ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్"సాధన కొరకు విశ్వశాంతి విద్యార్థులు " దు సంథింగ్ గ్రేట్" పేరిట గత 2 నెలలుగా కృషి చేస్తున్నారు. ఇందుకు సంబంధించి ఇప్పటికే రెండు విడుతలుగా విద్యార్థులకు పరీక్ష నిర్వహించారు. ఈ నెల 1, 2 తేదీలలో తుది పరీక్ష జరిగింది.మొత్తం 110 మంది విద్యార్థులు 110 యాక్టివిటీస్ కి సంబంధించి తక్కువ సమయంలో విజువల్స్ తో సహా వివరించారు.ఈ పరీక్షలో ఉత్తీర్ణులైన విద్యార్థులకు ఈనెల 5వ తేదీన సర్టిఫికెట్స్ అందజేయనున్నట్లు ఛాంపియన్స్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్స్ ఫౌండర్ డా. తుర్లపాటి పట్టాభిరామ్ తెలిపారు. విద్యార్థులలో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికి తీసి వారిని ప్రోత్సహించడానికి విశ్వశాంతి విద్యాలయం చేపట్టిన ఈ కార్యక్రమం దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.గంగారం 15వ బెటాలియన్ దళాధిపతి పెద్ద బాబు ముఖ్య అతిథిగా పోటీలో ఉత్తీర్ణులైన వారికి సర్టిఫికెట్స్ అందజేయనున్నారు.గత సంవత్సరం "తెలుగు బుక్ ఆఫ్ రికార్డ్స్" సాధన కొరకు 62 విద్యార్థులచే 120 నిమిషాల వ్యవధిలో విజయవంతంగా పూర్తి చేసిన " దు సంథింగ్ డిఫరెంట్" కార్యక్రమం స్ఫూర్తితోఈ సంవత్సరం ఛాంపియన్ బుక్ ఆఫ్ రికార్డ్స్ సాధన కొరకు





"దు సంథింగ్ గ్రేట్ " పేరిట ఈ కార్యక్రమం చేపట్టినట్లు విశ్వశాంతి విద్యాలయం ప్రిన్సిపల్ పసుపులేటి నాగేశ్వరరావు తెలిపారు. ఈ పోటీలో పాల్గొన్న విద్యార్థులు ప్రదర్శించిన యాక్టివిటీస్ మచ్చుకు కొన్ని. గుండెపోటు రావడానికి మూడు గంటల ముందు కనిపించే లక్షణాలు ఏమిటి?,హై టెన్షన్ కరెంట్ తీగల నుంచి హమ్మింగ్ సౌండ్ ఎందుకు వస్తుంది?,ప్లాస్టిక్ ఎందుకని త్వరగా భూమిలో కరిగిపోదు?, మానవ శరీరంలోని మెదడు, కళ్ళు, తదితర అవయవాలు చనిపోయిన తర్వాత ఎన్ని గంటల పాటు బతికి ఉంటాయి?,, సముద్రంలో జంతువులు, మొక్కలు ఎక్కువ కాలం ఎలా జీవించగలుగుతున్నాయి?,వేడి చేసినప్పుడు పాలు పొంగుతాయి, నీళ్లు ఎందుకు పొంగవు?, గోరింటాకు ఎలా పండుతుంది?, సముద్రపు లోతు ఎలా పరిగణిస్తారు?, మట్టి కుండలో నీరు ఎందుకు చల్లగా ఉంటుంది?, లైవ్ డిటెక్టర్ ఎలా పనిచేస్తుంది? ,ఇండియన్ కరెన్సీ నోట్లు వెనక ఉన్న చిత్రాలు, వాటి చరిత్ర....తదితర 110 అంశాలకు సంబంధించి110 విద్యార్థులు సంబంధిత వీడియోలతో సహా ప్రజెంటేషన్ చేశారు.

# లక్ష్మీ సాహితీని సన్మానించిన ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత

వైరాసూర్యమేజర్ న్యూస్::-

వైరా మండలం స్థానాల లక్ష్మీపురం గ్రామానికి చెందిన సంగేపు వెంకటేశ్వర్లు కవితా దంపతులకు కొడుకు కూతురు ఉన్నారు రెండవ కూతురు సంగేపు లక్ష్మీసాహితి ఇటీవల ప్రకటించిన గ్రూప్ వన్ లో 129 ర్యాంకు మల్టీ జోన్ 1 లో 69 ర్యాంకు సాధించింది సందర్భంగా. ఐదో వార్డు మాజీ కౌన్సిలర్ మాదినేని సునీత గురువారం వారి ఇంటికి వెళ్లి గ్రూపు వన్ ర్యాంకర్ లక్ష్మీ సాహితీని శాలువాతో ఘనంగా సన్మానించి స్వీట్స్ తినిపించారు ఈ సందర్భంగా సునీత మాట్లాడుతూ కృషి అంకిత భావం పట్టుదలతో ర్యాంకు సాధించటం పట్ల లక్ష్మీ సాహితీని అభినందించారు పట్టుదలతో ఎలాంటి కోచింగ్ సెంటర్ కు వెళ్లకుండా చదువుకుంటూ శరత్ చంద్ర ఐఏఎస్ అకాడమీ టెస్ట్ సిరీస్ లను రాసి ముందుకు సాగి సాధించటం గొప్ప విషయమని ఆమె అన్నారు గ్రూప్ వన్ ఫలితాల్లో వైరా పట్టణం పేరును చిరస్థాయిలో నిలిపారని సామాన్య మధ్యతరగతి. కుటుంబం నుంచి చదివి ఈ ఉన్నత స్థాయికి చేరుకోవడం బలహీన వర్గాలకు చెందిన సంగేపు లక్ష్మీసాహితి అభినందనీయమని ఆమె అన్నారు మరెన్నో ఉన్నత శిఖరాల



అవరోధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు ఈ సందర్భంగా లక్ష్మీ సాహితీ మాట్లాడుతూ భవిష్యత్తులో ఐఏఎస్ కావడమే తన లక్ష్యమని అన్నారు ప్రస్తుతం గ్రూపులో ర్యాంకు సాధించానని ఐఏఎస్ లక్ష్యంగా ముందుకు సాగుతానని సాహితి తెలిపింది ఈ కార్యక్రమంలో మాదినేని దుర్గాప్రసాద్ నల్లమోతు లక్ష్మీనారాయణ రంగా సత్యనారాయణ ఏడు నూతల బుచ్చి రామారావు మాదినేని లక్ష్మణరావు పాల్గొన్నారు.

# నూతన ప్రభుత్వ నర్సింగ్ కళాశాల భవనం కు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మట్ట....





సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్: సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రి ప్రాంగణంలో బుధవారం నాడు నూతన ప్రభుత్వ నర్సింగ్ కాలేజీ భవనం కు సత్తుపల్లి నియోజకవర్గం శాసనసభ్యులు శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ , రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ శంకుస్థాపన చేసినారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ సత్తుపల్లి నియోజకవర్గం అభివృద్ధి కి తోడ్పడుతున్న తెలంగాణ మంత్రులకు ప్రత్యేక ధన్యవాదములు తెలుపుతూ నర్సింగ్ కాలేజీ నిర్మాణం చేపట్టటం ఎంతో సంతోషం గా వుంది అని, అందరు మంచిగా విద్యా రంగం లో రాణించి జీవితంలో స్థిరపడాలి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ అధికారులు, సత్తుపల్లి ఏ ఎమ్ సి చైర్మన్ దోమ ఆనంద్,సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నారావు,సత్తుపల్లి మాజీ కౌన్సిలర్స్ తోట సుజాల రాణి, కంటే నాగలక్ష్మి, గ్రాండ్ మౌలాలి, దూదిపాల రాంబాబు, నాగుల్ మీరా, పద్మ జ్యోతి,సీనియర్ నాయకులు చల్లగుళ్ల నరసింహారావు, దొడ్డా శ్రీను,చల్లగుళ్ల కృష్ణారావు, ఇమ్మనేని ప్రసాద్ రావు,కమల్ పాషా, ప్రభుత్వ ఆసుపత్రి సిబ్బంది మరియు సత్తుపల్లి మండలం, సత్తుపల్లి పట్టణం కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్ కాంగ్రెస్ నాయకులు, పట్టణ వాసులు పాల్గొన్నారు..

# చలివేంద్రంను ప్రారంభించిన సత్తుపల్లి డిపో మేనేజర్



సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

సత్తుపల్లి బస్టాండ్ ఆవరణలో బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన చలివేంద్రాన్ని సత్తుపల్లి ఆర్ టీ సి డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి సంవత్సరం వేసవిలో ప్రయాణికుల దాహార్తిని తీర్చేందుకు సత్తుపల్లి బస్టాండ్ అడ్డా ఆటో యూనియన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం హర్షనీయమని అన్నారు. వేసవిలో వడదెబ్బకు గురి కాకుండా ప్రయాణికులకు ఉపశమనం కలిగించేందుకు చల్లటి మంచినీరు మరియు మజ్జిగ ఏర్పాటు చేస్తున్న ఆటో యూనియన్ నాయకులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ యు రాజ్యలక్ష్మి తో పాటు అసిస్టెంట్ మెకానికల్ ఇంజనీర్ ఎస్ సాహితి, స్టేషన్ మేనేజర్ ఆనందం, ఆటో యూనియన్ అధ్యక్షులు అంబోజు శ్రీనివాసరావు, వైస్ ప్రెసిడెంట్ ఎస్.కె గుమ్ షావలి, సెక్రటరీ నందిపాటి రవి, జాయింట్ సెక్రెటరీ ఇనపనూరి అబ్రహం, గౌరవ సలహాదారు ఎస్కే బాజీ, ఇనపనూరి వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

# పంట మార్పిడితో అధిక దిగుబడి

**–డి సి యం యస్ ఆధ్వర్యంలో కొనుగోలు కేంద్రం ప్రారంభంలో ఏఎంసీ చైర్మన్**

**కల్లూరు ఏప్రిల్ 3(సూర్య న్యూస్)**



ఏకధాటిగా ఒకే రకమైన పంటను వేయడం వల్ల భూసారం తగ్గటమే కాకుండా దిగుబడిలో వ్యత్యాసం వస్తుందని సాధ్యమైనంత వరకు పంట మార్పిడి వ్యవస్థ వల్ల భూసారాన్ని పెంచుకుంటూ వ్యవసాయం చేయాలనిఅప్పుడే అధిక దిగుబడి వస్తుందని ఎర్రబోయినపల్లి గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజ దేవి అన్నారు. గురువారం ఎర్రబోయినపల్లి గ్రామ పంచాయితీ నందు డి సి యం యస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, వ్యవసాయ అధికారిణి రూప సంయుక్తంగా ప్రారంభించారు . ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు మద్దతు ధర కల్పించాలనే లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నారని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పంటకు కనీస మద్దతు ధర పొందాలంటే ధాన్యాన్ని బాగా ఆరబెట్టి, చెత్త, తాలు, మట్టి పెడ్డలు, రాళ్ళు లేకుండా శుభ్రపరచాలని అన్నారు.తెలంగాణ ప్రభుత్వం ధాన్యం కొనుగోలు, చెల్లింపులలో మధ్యవర్తుల ప్రమేయం లేకుండా ఆన్ లైన్ విధానాన్ని తీసుకువచ్చి దేశానికి ఆదర్శంగా నిలిచిందని అన్నారు. ధాన్యాన్ని కొనుగోలు చేసి నేరుగా రైతు బ్యాంక్ ఖాతాలోనికి ధాన్యం డబ్బులు జమచేయబడునని అన్నారు. కావున ధాన్యాన్ని డిసిఎంఎస్ ద్వారానే అమ్మకాలు చేసి గిట్టుబాటు ధర పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో డీసీఎంఎస్ సూపర్వైజర్ నాగరాజు,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆళ్ళకుంట నరసింహారావు,సొసైటీ డైరెక్టర్ దొడ్డపునేని శ్రీనివాసరావు, మండల కాంగ్రెస్ సీనియర్ నాయకులు భాగం ప్రభాకర్ చౌదరి,బత్తుల రాము,పోట్రూ అర్జున్ రావు,మాజీ ఎంపీటీసీ పోట్రూ శ్రీనివాసరావు,వెంకటేశ్వరావు,ఏనుముల రాము యాదవ్,దొడ్డపునేని సుబ్బారావు,కాకర్ల కృష్ణ,ఏగుపాటి రాంబాబు, మునగ అప్పారావు,నల్లగట్ల వసంతరావు రైతులు పాల్గొన్నారు.

# బిజెపి నాయకులు తహసిల్దార్ కు వినతి

**– మండల చౌక దుకాణాల్లో దేశ ప్రధాని మోడీ చిత్ర పటాన్ని ఉంచాలి**

**– మండల భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు గూమ్మా రామకృష్ణ**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 3 :**



భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షులు గుమ్మా రామకృష్ణ ఆధ్వర్యంలో గురువారం మండల తాహసీల్దార్ కి వినతి పత్రాన్ని అందజేశారు అనంతరం రామకృష్ణ మీడియాతో మాట్లాడుతూ దేశ ప్రధాని గరీబ్ కళ్యాణ్ అన్న యోజన పథకం కింద తెల్ల రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం అందించడం జరుగుతుందని ఉచిత సన్న బియ్యం అందించే మండలంలో ప్రతి చౌక దుకాణాల్లో భారత దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చిత్ర పటాన్ని తప్పకుండా ఉంచాలని లబ్ధిదారులకు ఇచ్చే బిల్ రిసిప్ట్ విషయంలో దుకాణ దారులు అలసత్వం వహిస్తున్నారని మూడు చిత్రపటాన్ని, రిసిప్ట్ విషయంలో జిల్లా కలెక్టర్ ఆదేశాలు ఉన్నా , చౌక దుకాణ దారులు ఈ నిబంధనను తుంగలో తొక్కుతున్నారని గుమ్మ ఫైరయ్యారు అందులో భాగంగా ఇట్టి విషయమై మండల తాహసీల్దారు , ఈ నిబంధనను తుంగలో తొక్కే దుకాణ దారుల పై చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సిందిగా కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులుమండవ వెంకట్రామిరెడ్డి, జాల అప్పారావు, కల్లేపల్లి భీమరాజు రెడ్డి వినయ్ దొడ్డపునేని వెంకటేశ్వరరావు తుమ్మలపూడి పుల్లారావు దేవరాజ్ కుమార్ భానోతు రామకృష్ణ చిన్న వెంకటేశ్వరరావు ఆనంగి నరసింహారావు కొండపల్లి అనిల్ కుమార్ దేవుళ్ళ గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పెరిగిన పంట దిగుబడి...

**- 15 నెలల్లో 800 కోట్ల రూపాయల అభివృద్ధి...**

**- రానున్న రోజుల్లో రైతులదే బంగారు భవిష్యత్...**

**-ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద్**

**కల్లూరు ఏప్రిల్3(సూర్య న్యూస్)**



గతం కంటే ప్రస్తుతం వరి పంట దిగుబడి పెరిగిందని, రానున్న కాలంలో రైతులదే బంగారు భవిష్యత్ అని పుల్లయ్య బంజార గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంలో ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ రైతుల శ్రేయస్సు కొరకు రేవంత్ ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు ప్రభుత్వం అని, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో దాదాపు 800 కోట్ల అభివృద్ధి పనులు జరిగాయని అన్నారు. రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పిస్తూనే, అదనంగా బోనస్ ఇవ్వడం దేశ చరిత్రలోని తెలంగాణదే అన్నారు. ఖమ్మం జిల్లాలో 136 కోట్ల రూపాయల బోనస్ వస్తే, సత్తుపల్లి నియోజకవర్గానికి 76 కోట్ల రూపాయలు రాగా అందులో కల్లూరు మండలానికి 21 కోట్ల 16 లక్షల బోనస్ వచ్చిందని అన్నారు. గతంలో నీటి ఎద్దడితో ఇబ్బందులు పడుతూ పంటలు పండించారని ప్రస్తుతం జిల్లాకి కృష్ణా జలాలతో పాటు,గోదావరి జలాలు కూడా తోడై పంటలకు ఎటువంటి ఇబ్బంది కలుగకుండా పండించేందుకు సహకరించింది కాంగ్రెస్ ప్రభుత్వం. రానున్న రోజుల్లో కల్లూరు రూపురేఖలే మారనున్నాయని అన్నారు. 200 కోట్ల రూపాయలతో ఇంటిగ్రేటెడ్ స్కూల్,అంతేకాకుండా ఐటిఐ కాలేజ్, పాలిటెక్నిక్ కళాశాల నిర్మాణాలకు అనుమతి ఇచ్చిందని, త్వరలో పనులు ప్రారంభించడానికి సిద్ధంగా ఉన్నమని అన్నారు. మేజర్ పంచాయతీని మున్సిపాలిటీ చేయడం ,15 నెలల్లోన అనుకున్న దాని కంటే ఎక్కువ అభివృద్ధి చేశామని, రానున్న మూడున్నర సంవత్సరాలలో మంత్రుల సహకారంతో మరింత అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. ప్రజా సంక్షేమం కోసం పనిచేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలిపించి అభివృద్ధికి పట్టం కట్టాలని అన్నారు. రాజీవ్ యువ వికాస్ పథకం ద్వారా రాష్ట్రవ్యాప్తంగా ఐదు లక్షల మంది నిరుద్యోగులకు ఉపాధి చూపించడం జరుగుతుందని అర్హులందరూ కూడా ఈ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ భాగం నీరజాదేవి, ఆర్డిఓ రాజేంద్ర గౌడ్ ,తాసిల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో రూప ,ఏ పి ఎం బీరవల్లి రాంబాబు, మండల కాంగ్రెస్ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయుని చలించిన హృదయం

**- ప్రార్థించే పెదవుల కన్నా సహాయం చేసే చేతులు మిన్న**

**కల్లూరు సూర్య టౌన్ న్యూస్ ఏప్రిల్ 3 :**

ప్రార్థించే పెదవులు కన్నా సాయం చేసే చేతులు మిన్న అన్న మదర్ తెరిసా ఆశయాల మేరకు ఖమ్మం జిల్లా కల్లూరు పట్టణంలోని ప్రభుత్వ హాస్పటల్ గోడ వద్ద . ఏర్పాటుచేసిన వాల్ ఆఫ్ కైండ్ నెస్ (దయ గల గోడ )ను ఈరోజు సత్తుపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ప్రారంభించారు అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పేద ప్రజల సహాయార్థం ఇంత మంచి కార్యక్రమాన్ని ఏర్పాట ుచేసిన వాల్ ఆఫ్ కైండ్ నెస్ నిర్వాహకులు ప్రభుత్వ ఉపాధ్యాయులైన దంతాల సుధాకర్, అమర్లపూడి చక్రవర్తి లను అభినందించారు. ఎక్కడో పాశ్చాత్య దేశాల్లో ఉన్నటువంటి ఇటువంటి వినూత్న సేవా కార్యక్రమాన్ని కల్లూరులో ఏర్పాటు చేయడం పేద ప్రజలకు ఉపయోగకరమని అన్నారు ప్రజలందరూ ఇక్కడ పెట్టి నటువంటి బట్టలు పుస్తకాలు చెప్పులు ఇతర వస్తువులు తీసుకుని వినియోగి ంచుకోవాలని అదేవిధంగా దాతలు స్పందించి మీ వద్ద ఉన్న వస్తువులను ఈ దయ గల గోడ వద్ద ఉంచాలని కోరారు . ప్రజలు కూడా రోజు వారి జీవితం లో కాస్త సమయం సేవా కార్యక్రమాలకు ఉపయోగస్తే ఎంతో మంది పేద వారికీ సహాయం చేసినవారం అవుతాము అని తెలిపారు మీ ఇంట్లో




మీకు ఉపయోగపడని వస్తువులు ఉంటే ఇక్కడ ఇచ్చి 10 మందికి అందించండి అని ఎమ్మెల్యే తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు దంతాల సుధాకర్, అమర్లపూడి చక్రవర్తి మాట్లాడుతూ ఈ దయగల గోడ వద్ద షెడ్డు నిర్మించడానికి జక్కంపూడి వెంకటేశ్వరరావు ముందుకు వచ్చారని, అదేవిధంగా ఫ్రిజ్ ఏర్పాటు చేస్తామని దాతలు హామీ ఇచ్చారని, ఇక్కడ జీ వీ మాల్ ఖమ్మం వారు అందించే కొత్త బట్టలు కూడా పేద ప్రజలకు అందుబాటులో ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమం లో కల్లూరు తహసిల్దార్ పులి సాంబశివుడు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ కల్లూరు ప్రభుత్వ హాస్పిటల్ వైద్యులు నవ్య కాంత్, ఉపాధ్యాయులు కొడిసేన విజయ్ కుమార్, రాయల నాగేశ్వరరావు, కే వెంకటేశ్వర్లు కల్లూరు మండల గ్రామ కాంగ్రెస్ పార్టీపార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళా, యూత్, ఎన్ ఎస్ యు ఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కోట మైసమ్మ హుండీ లెక్కింపు

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



దేవాదాయ ధర్మాదాయ శాఖ ఖమ్మంజిల్లాకామేపల్లిమండలం కొత్త లింగాల గ్రామం శ్రీ కోట మైసమ్మ అమ్మవారి దేవస్థానం. సదరు దేవాలయం యొక్క హుండీలను శ్రీ యం.అనిల్ కుమార్ గారు పరిశీలకులు దేవాదాయశాఖ ఖమ్మం విభాగము గారి పర్యవేక్షణ లో తేది 03/04/2025 గురువారం రోజున కార్యనిర్వహణ అధికారి శ్రీనల్లమోతు శేషయ్యగారు సమక్షంలో విప్పుట జరిగినది. సదరు(జాతర) హుండీలను విప్పగా రూ: 51786 అక్షరాల యాభై ఒక్క వేల ఏడు వందల ఎనభై ఆరు రూపాయలు మాత్రమే వచ్చినవి . మరియు జాతర సందర్భముగా పూజ రుసుములు ద్వారా రూ: 17710/- వచ్చినవి. గత సంవత్సరం కంటే ఈ సంవత్సరం ఆదాయం రూ.5916/- ఎక్కువుగా వచ్చినది. కార్యక్రమంలో , బాచిమంచి. పుల్లయ్య శర్మఅర్చకులు , శ్రీ బి.వర ప్రసాద్ జునీయర్ అసిస్టంట్ సిబ్బంది, భక్తులు శ్రీ చేరుకుమల్ల రాంబాబు గారు, పి. సైదులు గారు, గుడవర్తి.చైతన్యగారు . కొత్తగట్టు శ్రీకాంత్ , గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com



## ఉచిత సన్న బియ్యం పంపిణీ చేసిన డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:



మండల పరిధిలో రామనగరం గ్రామంలో చౌక దుకాణం ద్వారా ఉచిత సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు ప్రారంభించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఉచిత సన్న బియ్యం పథకాన్ని లబ్ధిదారులకు స్వయంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ మట్టా దయానంద్ మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపేందుకు తీసుకువస్తున్నాం. అందులో భాగంగా, ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు నాణ్యమైన బియ్యాన్ని అందించాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు వచ్చింది" అని తెలిపారు. రైతుల కష్టానికి గౌరవాన్ని కల్పించడంతో పాటు, పేద ప్రజలు ఆకలికి గురికాకుండా పోషకాహారాన్ని అందించడమే ఈ పథక ప్రధాన ఉద్దేశమని వారు అన్నారు. ఈ పథక ఫలాలు ప్రతి అర్హత కుటుంబానికి చేరేలా తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి ఏ ఎమ్ సీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు,సత్తుపల్లి మండలం కాంగ్రెస్ నాయకులు చల్లగుళ్ళ నరసింహరావు, దొడ్డా శ్రీనివాసరావు, మండలం కాంగ్రెస్ నాయకులు, గ్రామ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు..

## సమ్మక్క సారలమ్మ గద్దెల ఏర్పాటుకు శంకుస్థాపన



బోనకల్, సూర్య (మేజర్ న్యూస్): మేదారంలో కొలువై ఉన్న వన దేవతలు సమ్మక్క-సారలమ్మ గద్దెల ఏర్పాటు శంకుస్థాపన కార్యక్రమం మండల పరిధిలోని ముష్టికుంట్ల గ్రామంలో వైభవంగా జరిగింది. శంకుస్థాపన కార్యక్రమం వద్ద అమ్మవార్లకు అర్చకులు, గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గ్రామంలో సమ్మక్క-సారాలమ్మ మొక్కులు చెల్లించుకునే విధంగా అమ్మవార్ల గద్దెల ఏర్పాటు చేయటం అభినందనీయమని భక్తులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు బంధం నాగేశ్వరావు, పిల్లలమర్రి నాగేశ్వరరావు, దొడ్డా మురళి, బంధం హుస్సేన్, కార్మిక సంఘం నాయకులు బంధం నాగేశ్వరరావు, లాల్ బహుదూర్ శాస్త్రి, కొప్పుల తిరుపతిరావు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి 'కోనంగి' ముందస్తు అరెస్ట్

బోనకల్ సూర్య (మేజర్ న్యూస్):



ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కోనంగి వెంకటేశ్వరావును గురువారం స్థానిక పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా అరెస్టయిన కోనంగి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల ప్రభుత్వ భూముల వేలాన్ని ప్రభుత్వం వెంటనే ఆపాలని, భూముల అమ్మకం ద్వారా ఆదాయం సమకూర్చుకోవాలని ఆలోచన ప్రభుత్వానికి మంచిది కాదని ఆయన పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రియల్ ఎస్టేట్ వ్యాపారం ఆపి ప్రజా పాలన కొనసాగించాలన్నారు. వామపక్ష విద్యార్థి యువజన నాయకులు ముందస్తులు చేయడం తగదన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు పర్చాలి

-రైతు రుణమాఫీ వెంటనే చేయాలి

-మహిళలకు రూ.2500 ఇవ్వాలి

- కొత్త పెన్షన్లు అమలుపరచాలి

- సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు



మధిర, సూర్య మేజర్ న్యూస్ :

అబద్ధపు హామీలతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని సిపిఎం పార్టీ మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు డిమాండ్ చేశారు. గురువారం ఆరు గ్యారంటీల అమలు కోసం సీపీఎం పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక తాసిల్దార్ కార్యాలయం ఎదుట మహిళలతో కలిసి ధర్నా చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ప్రజలకు హామీలిచ్చి ఇప్పుడు వాటిని ఎగనామం పెడుతుందనిదుయ్యబట్టారు. ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పి వాటిని రేవంత్ రెడ్డి విస్మరిస్తున్నట్లు తెలిపారు. రైతులు 2 లక్షల రుణమాఫీ కాక పెట్టుబడికి సకాలంలో సహాయం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అప్పుల బాధతో రైతుల ఆత్మహత్యలు ఆగటం లేదని ఎలాంటి షరతులు లేకుండా వెంటనే రెండు లక్షల రూపాయల రుణాలను మాఫీ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పింఛన్లు పెంచాలని, అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డు మంజూరు చేయాలన్నారు. ప్రతి మహిళకు రూ.2500, కూలీలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా అందజేయాలన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చకపోతే రానున్న రోజుల్లో ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని రాంబాబు అందజేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కమిటీ సభ్యులు శీలం నరసింహారావు మండల కార్యదర్శులు మురళి, మందా సైదులుపాపినేని రామ నరసయ్య మందడపు ఉపేంద్ర ఓట్ల శంకర్రావు వడ్రానపు మధు, గ్రామ, మండల నాయకులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ కేంద్రాలకు సోలార్ ఇన్వెర్టర్ల వితరణ!

-అభికి అభినందనల వెల్లువ.

-జిల్లా కలెక్టర్ గారిచే అంగన్వాడి కేంద్రాలకు సోలార్ ఇన్వర్టర్ ల ప్రారంభోత్సవం.

కామేపల్లి సూర్య మేజర్ న్యూస్



16 సంవత్సరాల అభి కి చిన్నపిల్లల కోసం ఏదైనా చేయాలి అనేటువంటి ఒక కోరిక ఉంది. అది ఏం చేయాలి ఎలా చేయాలి అనే ఆలోచనలోంచి ఉత్పన్నమయిందే సోలార్ ఇన్వర్టర్ ప్రీ ప్రైమరీ చదువుతున్నటువంటి చిన్న పిల్లలు వారికి గాలి, వెలుగు అందిస్తే ఎలా ఉంటుంది ఎంతో కొంత ఎన్నో కొన్ని ఇన్స్టిట్యూషన్స్ కి వెలుగు అందించగలిగితే బాగుంటుంది అనేటువంటి మంచి ఉద్దేశంతోటి వారి నానమ్మ తాతయ్య అయినటువంటి డాక్టర్ బత్తుల జానకి రామయ్య గారు డాక్టర్ సరోజినీ గారు ఇద్దరితో తన అభిప్రాయాన్ని పంచుకోగా వారు అభి యొక్క ఆలోచనలని ఆచరణలో పెట్టటానికి ఐసిడిఎస్ ప్రాజెక్టు కామేపల్లి సిడపిఓ నారపరాజు దయామని తో మాట్లాడి ఎక్కడ వీటిని ఏర్పాటు చేస్తే బాగుంటుంది అని చర్చించి కరెంటు సప్లై లేనటువంటి కొన్ని అంగన్వాడీ కేంద్రాలని (పూర్వ ప్రాథమిక పాఠశాలలను) ఎంపిక చేసుకుని వాటికి సోలార్ ఇన్వర్టర్ మరియు ఒక ఫ్యాన్ రెండు ట్యూబ్ లైట్స్ వితరణగా అందించడం జరిగింది.

మొత్తం పది అంగన్వాడీ కేంద్రాలకి వారు సోలార్ ఇన్వర్టర్ ని అందించడం జరిగింది. వీటి విలువ ఐదు లక్షల పై మాటే. ఇదే విషయాన్ని గౌరవ జిల్లా కలెక్టర్ గారి దృష్టికి తీసుకువెళ్లగా వారు చాలా సంతోషాన్ని వ్యక్తం చేసి ఆ ఇన్వెర్టర్స్ ని ఇనాగరేషన్ చేయడానికి ఈరోజు మన మండలానికి విచ్చేసి అంగ న్వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సోలార్ ఇన్వర్టర్ ని ప్రారంభించి నారు ఈ కార్యక్రమంలో గౌరవ జిల్లా కలెక్టర్ గారు శ్రీయుత ముజామిల్ ఖాన్ ఐఏఎస్. డి డబ్ల్యూ ఓ రామ్ గోపాల్ రెడ్డి మండల స్పెషల్ ఆఫీసర్ మధ ుసూదన్ రావు సోలార్ ఇన్వర్టర్ వితరణ ఇచ్చిన బత్తుల అభి యొక్క డాక్టర్ జానకి రామయ్య నాయనమ్మ డాక్టర్ సరోజిని ,ఐసిడిఎస్ ప్రాజెక్టు కామేపల్లి సిడిపిఓ నారప రాజు దయామణి మండల తాసిల్దార్ సుధాకర్ ఎంపీడీవో రవీందర్ ఎంఈఓ జి. వెంకట్ గారు, ఏవో తాంాదేవి ఇరిగేషన్ డి. ఈ శంకర్ , ఎంపీవో ప్రభాకర్ రెడ్డి ,ఏ సతీష్ , కామేపల్లి ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్స్ , స్థానిక పంచా య తీ సె ్రకటరీ అంగన్వాడీ టీచర్స్ ,ఆశా కార్యకర్త అంగన్వాడీ కేంద్ర ంలోని ప్రీ స్కూల్ బాలబాలికలు వారి తల్లిదండ్రులు గర్భిణీలు బాలింతలు పాల్గొన్నారు.

## సొమ్ము కేంద్రానిది సోకు కాంగ్రెస్ ప్రభుత్వానిది

- బి.జే.పి.జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ రుద్ర ప్రదీప్

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



సొమ్ము కేంద్రానిది పేరు రాష్ట్రాని అని బిజెపి జిల్లా నాయకులు రుద్ర ప్రదీప్ పేర్కొన్నారు. ఖమ్మం నగరం లోని 24వ డివిజన్లో రేషన్ షాప్ ను సందర్శించి పేద ప్రజలకు రేషన్ బియ్యం అందించి వారికి పూర్తి వివరాలు తెలియ జేశారు. తెలంగాణ రాష్ట్రంలో పేదలకు అందించే సన్న బియ్యం పథకం కేజీకి 40రూపాయలు కేంద్ర ప్రభుత్వం అందిస్తుండగా పది రూపాయలు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుండగా, కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కింద సంవత్సరానికి 10 వేల కోట్లు ఖర్చు చేస్తుందనీ,పేదలకు అందించిన ఈ పథకం కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పథకం పూర్తిగా కాంగ్రెస్ ప్రభుత్వమే ద్వారానే అమలు అవుతుంద ని అబద్ధాలు చెప్పటం చాలా బాధాకరం సొమ్ము కేంద్రాన్ని సోకు కాంగ్రెస్ ప్రభుత్వానిది లాగా వ్యవహరించటం చాలా బాధాకరం. రేషన్ షాపుల వద్ద భారత ప్రధాని నరేంద్ర మోడీ ఫోటో కూడా పెట్టకపోవడం చాలా బాధాకరమన్నారు. కేంద్ర మంత్రివర్యులు కిషన్ రెడ్డి బండి సంజయ్ పిలుపుమేరకు రేషన్ షాపుల వద్దకు వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు మారుతి వీరభద్ర ప్రసాద్ , మంద సరస్వతి ,పిల్లలమర్రి వెంకట్ , గడిల నరేష్ , డికొండ శ్యామ్ దారుణ శంకర్ రుద్ర ప్రతాప్ చలువాది శ్రీనివాసరావు, షేక్ సోహెల్ దార్ల రాజేష్ పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం అమ్మినా..కొన్న కఠిన చర్యలు

## -సన్న బియ్యం పంపిణీ ప్రారంభించిన తాసిల్దార్ గంట ప్రతాప్.

పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....





చౌక ధరల దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పెనుబల్లి మండలంలో ఆయా గ్రామాలలో స్థానిక నాయకులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు అధికారులు ప్రారంభించారు. సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. పెనుబల్లి గ్రామంలో పొట్లపల్లి వెంకటేశ్వరరావు, బొర్రా కోటేశ్వరరావు ఆధ్వర్యంలో ఏరుగట్ల, రామచంద్రపురం గ్రామంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు షేక్ కరిముల్లా ఆధ్వర్యంలో తాళ్లపెంట గ్రామంలో రేషన్ దుకాణాలలో సన్న బియ్యం పంపిణీ ని తాసిల్దార్ గంట ప్రతాప్ ప్రారంభించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పేదలకు సన్న బియ్యం పంపిణీ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని తాసిల్దార్ గంట ప్రతాప్ కోరారు. రేషన్ బియ్యాన్ని దుర్వినియోగానికి పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి, స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్ట రాగమయి దయానంద లకు, జిల్లా మంత్రులకు పెనుబల్లి మండల గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేషన్ డీలర్ రామారావు, స్థానిక గ్రామ పెద్దలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పాత కారాయి గూడెంలో సన్న బియ్యం పంపిణీ




పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని పెనుపల్లి మండలం పాత కారాయగూడెంలో ప్రారంభించారు. సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ల ఆదేశాలతో కాంగ్రెస్ నాయకులు దూదిపాళ్ళ ప్రసాద్ ఆధ్వర్యంలో సౌక ధరల దుకాణం వద్ద గురువారం ప్రారంభించారు. స్థానిక నాయకులు గ్రామ పెద్దలు పాల్గొని లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రేషన్ దుకాణాల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేయడం దేశ చరిత్రలో స్థిరస్థాయిగా నిలిచిపోతుందని తెలిపారు. రేషన్ బియ్యాన్ని దుర్వినియోగానికి పాల్పడకుండా ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్కు,మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే మట్ట రాగమయి దయానంద లకు గ్రామస్తుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి వెంకటేశ్వరరావు, నరకుల్ల వెంకటేశ్వర్లు, తేళ్లూరి వెంకటేశ్వరరావు, సింగి సాల శివ, కరెంటు రాము, నరకుళ్ళ శ్రీనివాసరావు, దూదిపాల వెంకటేశ్వరరావు, ఎర్రగుంట శేషగిరిరావు, జిజ్జారపు రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# దొడ్డికొమురయ్య ఆశయాల సాధన కోసం పనిచేయాలి..చిన్నం మల్లేశం

ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)



తెలంగాణ సాయుధ పోరాటాల వీరుడు తొలి అమరుడైన కురుమ జాతి పిత దొడ్డి కొమురయ్య ఆశయాల సాధనకై ప్రతి ఒక్కరూ పనిచేయాలని కురుమ సంఘం జిల్లా అధ్యక్షులు చిన్నం.మల్లేశం కురుమ పిలుపునిచ్చారు.దొడ్డి కొమరయ్య జయంతి వేడుకలను జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఏర్పాటు చేశారు.జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి గుడికందుల.జ్యోతి అధ్యక్షతన నిర్వహించిన ఈ జయంతి వేడుకల కార్యక్రమంలో బీసీ సంఘం నాయకులు మేకల.సుగునరావు,మాయరా గంగయ్య తో పాటు పలువురు మాట్లాడారు.జనగామ జిల్లా దేవరుప్పల మండలం కడవెండి గ్రామానికి చెందిన గొర్రెలు కాస్తూ జీవించే ఓ నిరుపేద కురుమ కుటుంబంలో పుట్టిన కొమరయ్య భూమికోసం భుక్తి కోసం ఆధిపత్యం,వెట్టిచాకిరి విముక్తి కోసం అహంకార ధోరణి అవలంబించే దొరలకు వ్యతిరేకంగా పోరాటాలు చేసిందనీ గుర్తు చేశారు.వెట్టి చాకిరికి వ్యతిరేకంగా తెలంగాణ సాయుధ పోరాటం ప్రపంచ పోరాటాల కంటే భిన్నమంగా వుందని కొమరయ్య చరిత్రను సువర్ణ అక్షరాలతో లికించదగినిదన్నారు.సాయుధ పోరాటంలో దొరల తుపాకీ గుండుకు బలైన కొమరయ్య చేసిన పోరాటం తో దొరల పోకడలు అగలేదని ఆ ప్రాంతాన్ని ఆక్రమించుకోవాలని జానమ్మ దొరసాని చేసిన ప్రయత్నాన్ని తిప్పికొట్టాలని ఆ ప్రాంతం ప్రజలు తిరుగుబాటు చేసి 4వేల మంది అమరులైనారాన్నారు.ఆకోవాలోనే అమరుడైన తెలంగాణ సాయుధ పోరాటానికి తొలి అమరత్వాన్ని ఇచ్చి స్ఫూర్తినిచ్చే వారే దొడ్డి కొమరయ్య పేర్కొన్నారు.ఆయన చేసిన భూ సమస్యల పోరాటం దేశ వ్యాప్తంగా చర్చ జరిగిందని గుర్తు చేశారు.గంగయ్య మాట్లాడుతూ...ఆయన కురుమ జాతికే కాకుండా దొరల చేతుల్లో బందీగా వుండి బానిసలుగా బ్రతుకుతున్నసబ్బండ బీసీ వర్గాల విముక్తి కోసం ధైర్యంగా దొరలను వ్యతిరేకించి అన్ని వర్గాల ప్రజలకు అండగా నిలిచిందన్నారు.ఇప్పుడున్న పరిస్థితుల్లో భూ పోరాటాలు లేవని బీసీల అభివృద్ధికోసం ప్రభుత్వం ఆలోచించి విద్య పరంగా,సామాజిక రాజకీయ రంగాల్లో బీసీలకు అవకాశం కల్పించాలని కోరారు.బీసీ కులలపై కేంద్రప్రభుత్వానికి ఏమాత్రమైన చింత సుద్ది వుంటే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ఆమోదించిన 42 శాతం రిజర్వేషన్ బిల్లుపై కేంద్రం కూడ ఆమోదించాలని డిమాండ్ చేశారు.ఇంకా బిసిలను అనగా దొక్కలని చూస్తే సహించేది లేదని అన్ని రాజకీయాల పార్టీ ప్రజా ప్రతి నిధులు బీసీ బిల్లుకు సహకరించాలని ఆయన కోరారు.ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి దొడ్డి కొమరయ్య చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ అధికారులు నరసయ్య,చంద్రశేఖర్,కురుమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పగడాల మధు,ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు మామిడి.వేంకటేశ్వర్లు,మాజీ జెడ్పీటీసీ సభ్యులు యర్ర.బాబు,వైరా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుమ్మరోశయ్య,బారిమల్సూర్, ఉపేందర్,వెంకటరమణ,గొర్రెల కాపరి సంఘం నాయకులు నరసింహారావు తదితర బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# గిరిజనుల ట్రైకార్ రుణాలను రద్దు చేయడం దారుణం..

## -తెలంగాణ గిరిజనులను రాష్ట్ర ప్రభుత్వం మోసం చేస్తుంది.. అజ్మీర శోభన్,
## -ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం..
## -సింగరేణి మండల అధ్యక్షులు అజ్మీర శోభన్..గిరిజన సంఘం కార్యదర్శి బానోత్ బన్సీలాల్ నాయక్.
## -ఈనెల 7వ తేదీన చలో హైదరాబాద్

సింగరేణి సూర్య మేజర్ న్యూస్



సింగరేణి(కారేపల్లి ఏప్రిల్) సింగరేణి మండలంలో 2022 - 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి గిరిజనులకు ట్రైకార్ ద్వారా మంజూరు చేసిన రుణాలను నేడు రాష్ట్ర ప్రభుత్వం రద్దు చేయడం పట్ల గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు అజ్మీరా శోభన్ నాయక్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గిరిజనుల ట్రైకార్ రుణాలను రద్దు చేయడాన్ని నిరసిస్తూ మండల పరిషత్తు కార్యాలయం ముందు ట్రైకార్ రుణాల లబ్ధిదారులు,గిరిజనులు ధర్నా నిర్వహించారు.ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చలేని కాంగ్రెస్ ప్రభుత్వం..అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీడీవోకి అందజేశారు.ఈ సందర్భంగా అజ్మీర శోభన్ నాయక్ మాట్లాడుతూ 2022- 23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మండల పరిధిలోని గిరిజనులకు ట్రై కార్ కార్పొరేషన్ ద్వారా ఒక్కొక్కరికి లక్ష రూపాయల చొప్పున రుణం మంజూరు చేసినట్లు తెలిపారు.అ రోజు నుంచి లబ్ధిదారులు రుణం కోసం మండల పరిషత్తు కార్యాలయం చుట్టూ,జిల్లాలోని ట్రైకార్ కార్యాలయం చుట్టూ చెప్పులు అరిగేలా తిరుగుతూనే ఉన్నారన్నారు. కానీ ఇప్పుడు వచ్చిన ప్రభుత్వం మంజూరైన ట్రైకార్ రుణాలను రద్దు చేయడం దారుణమని పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో జరిగిన సంగం నాయకులు జాటోత్ కిషన్ నాయక్ మాల శ్రీను నాయక్ అజ్మీర శ్రీను నాయక్ భూక్య పవన్ భూక్య లక్ష్మణ నాయక్ మాలతి మంచా తదితరులు పాల్గొన్నారు.

# రాములోరి కళ్యాణంకు గోటి తలంబ్రాలు సిద్ధం

నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్



శ్రీరామనవమి సందర్భంగా రామదాసు ధ్యాన మందిరం లో శ్రీరాములోరి కళ్యాణం నిర్వహించేందుకు అర్చకులు తగిన ఏర్పాట్లు చేశారు. కళ్యాణం కు అవసరమైన తలంబ్రాలు స్థానిక భక్తులు సిద్ధం చేశారు.గత మూడు రోజులుగా ధ్యాన మందిరంలో గోటి తలంబ్రాలు తయారు చేశారు.వాటిని గురువారం మందిరంలో ప్రత్యేకంగా పసుపు-కుంకమ ను కలిసి తలంబ్రాలను సిద్ధం చేశారు.ఈ నెల 6 న శ్రీరామనవమి ని రామదాసు ధ్యాన మందిరంలో వైభవంగా నిర్వహించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు. భక్తులు శ్రీరామ నామంతో భజన చేస్తూ ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సౌమిత్రి రమేష్, స్థానిక భక్త మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక సమతా జ్యోతి - బాబు జగ్జీవన్ రామ్

**-" ఆత్మవిశ్వాసం, మనోధైర్యం మనిషిని మహనీయునిగా, పరిపూర్ణ విజేతగా నిలుపుతుంది".**

**- బాబు జగ్జీవన్ రామ్.**

బాబుజీ గా ప్రసిద్ధి చెందిన జగ్జీవన్ రామ్ భారత దేశ స్వాతంత్ర పోరాటంలో కీలక వ్యక్తి, ప్రముఖ కేంద్ర మంత్రి, అణగారిన వర్గాల సామాజిక న్యాయం కోసం పోరాడిన యోధుడు, అత్యుత్తమ పార్లమెంటేరియన్, అద్భుత వక్త, హరిత విప్లవ మార్గదర్శి, అహింసావాది,భారత రాజకీయంలో అర్థ శతాబ్దం పైగా నిబద్ధత, అంకిత భావంతో అనేక పదవులు నిర్వహించి వన్నెతెచ్చిన మహోన్నత వ్యక్తి. బాబు జగ్జీవన్ రామ్ జననం 1908 ఏప్రిల్ 5న ప్రస్తుత బీహార్ లోని చాంద్వాలో శోభిరామ్ మరియు బసంతి దేవి దంపతులకు జన్మించారు. సమీపంలోని అర్రా పట్టణంలో తన పాఠశాల విద్యను కొనసాగించాడు. పాఠశాలలో త్రాగునీటి కోసం పెట్టిన ప్రత్యేక కుండను పగలగొట్టి నిరసన తెలిపి ఆ విధానాన్ని రద్దు చేయించాడు. 1925లో పండిట్ మదన్మోహన్ మాలవ్యను కలవడంతో ఎంతో ప్రేరణ పొంది మాలవ్య ఆహ్వానం మేరకు బనారస్ హిందూ విశ్వవిద్యాలయంలో చేరాడు. ఆ తర్వాత కలకత్తా విశ్వవిద్యాలయంలో చేరి 1931లో బీఎస్సీ డిగ్రీని పొందాడు. కోల్కత్తా లోని వివిధ ప్రాంతాలలో గురు రవిదాస్ జయంతి సమ్మేళనాలను జరిపించాడు. సామాజిక బహిష్కరణలకు వ్యతిరేకంగా అనేక ర్యాలీలు నిర్వహించాడు. 1931లో ఇండియన్ నేషనల్ కాంగ్రెస్ పార్టీలో సభ్యుడు అయ్యాడు. 1934లో బీహార్ భూకంప సహాయక చర్యలో పాల్గొని మొదటిసారిగా మహాత్మా గాంధీని కలిశారు. హరిజనుల విముక్తి కోసం గాంధీ చేస్తున్న పోరాటం ఆయనను గణనీయంగా ప్రభావితం చేసింది. 1937లో జగ్జీవన్ రామ్ ఖేతీహార్ మజ్దూర్ సంఘ్ స్థాపించారు. వ్యవసాయ కార్మికుల ప్రయోజనాల కోసం స్థాపించిన మొదటి సంస్థ ఇది. కోల్కతాలోని వెల్లింగ్టన్ స్క్వేర్ మజ్దూర్ ర్యాలీకి 35 వేలకు పైగా హాజరయ్యారు. ఇది బాబు జగ్జీవన్ రామ్ ను గొప్ప పోరాట వీరునిగా వెలుగులోకి తెచ్చింది. నేతాజీ సుభాష్ చంద్రబోస్ దీన్ని గమనించి ఎంతో ప్రోత్సహించారు. యూరోపియన్ దేశాల మధ్య జరుగుతున్న యుద్ధంలో భారత్ పాల్గొనడాన్ని నిరసిస్తూ బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా బహిరంగ ఉపన్యాసం చేసినందుకు బ్రిటిష్ వారు 1940లో ఆయనను జైల్లో పెట్టారు. శాసనోల్లంఘన ఉద్యమం, ఉప్పు సత్యాగ్రహం, మరియు బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా క్విట్ ఇండియా ఉద్యమంలో రెండుసార్లు జైలు శిక్ష అనుభవించాడు. 1936లో 28 సంవత్సరాల చిన్న వయసులోనే బీహార్ లెజిస్లేటివ్ కౌన్సిల్ ఎన్నికై దేశ జాతీయ ప్రభుత్వంలో అతిపిన్న వయస్కుడైన మంత్రిగా పేరు గాంచారు. రాజ్యాంగ రచనకై ఏర్పాటైన రాజ్యాంగ సభ సభ్యునిగా ప్రాతినిధ్యం వహించి తనదైన ముద్రవేశారు.

**నిర్వహించిన పదవులు**

కార్మిక మంత్రిగా( 1946 - 52 మరియు 1966 - 67) కమ్యూనికేషన్లు( 1952 - 56), రైల్వేలు (1956- 62) రవాణా మరియు కమ్యూనికేషన్లు (1962- 63) కార్మిక ఉపాధి, ఆహారం మరియు వ్యవసాయం (1967- 70 ) రక్షణ శాఖ (1970 - 74), మరియు( 1977- 79), వ్యవసాయం,నీటిపారుదల (1974 - 77 )నిర్వహించారు. 1935లో అంటరాని వారికి సమానత్వం సాధించడానికి ఆలిండియన్ డిప్రెసెడ్ క్లాస్ లీగ్ అనే సంస్థ స్థాపనలో కీలకపాత్ర పోషించారు. తాగునీటి బావులు, దేవాలయాలు, అణగారిన వర్గాల వారికి తెరిచి ఉండాలని ప్రతిపాదించారు. 1935లో రాంచీలో హేమండ్ కమిషన్ ముందు హాజరై దళితులకు ఓటు హక్కు ఇవ్వాలని డిమాండ్ చేశారు. స్వాతంత్రం తర్వాత ఆయన దేశ తొలి కార్మిక మంత్రిగా నియమితులయ్యారు. జగ్జీవన్ రామ్ రక్షణ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే 1971లో జరిగిన ఇండో -పాక్ యుద్ధంలో భారత్ పాకిస్తాన్ ను ఓడించింది. పాకిస్తాన్ తో యుద్ధం జరుగుతున్నప్పుడు సియాచిన్ పర్వతశ్రేణుల్లో సైనికులతో కలిసి మెలిసి తిరిగారు. భారత్-బంగ్లాదేశ్ దళాల జాయింట్ కమాండ్ ను సృష్టించడంలో కీలకపాత్ర పోషించారు. సైనికుల్లో సైనికుడిగా మెలిగి రక్షణ మంత్రిగా చరిత్రలో తనదైన ముద్ర వేసుకున్నాడు. ఆ సమయంలో ప్రపంచ చిత్రపటం లో స్వతంత్ర బంగ్లాదేశ్ అనే కొత్త దేశం ఆవిర్భవించింది. బంగ్లాదేశ్ జగ్జీవన్ రామ్ ను 1971 యుద్ధ వీరునిగా అభివర్ణించింది. కేంద్ర కార్మిక శాఖ మంత్రిగా కార్మికుల భద్రత కోసం కార్మిక భీమా పథకం, జాతీయ కార్మిక కమిషన్ చట్టం, కాంట్రాక్ట్ లేబర్ బిల్లు, కార్మికుల పని గంటల నియంత్రణ విధానాలను ప్రవేశపెట్టారు. %జు ూ ×% చట్టాల రూపంలో నూతన శకానికి పునాది వేశారు. ఫ్యాక్టరీస్ చట్టం ద్వారా మహిళలు బాలలు ప్రమాదకర పరిశ్రమల్లో పనిచేయడాన్ని నిషేధించారు. అదనపు పనికి అదనపు చెల్లింపులకు శ్రీకారం చుట్టారు. రక్షణ శాఖ మంత్రిగా ఉన్న సమయంలో మానవీయ కోణంలో అనేక పథకాలు సైనికుల సంక్షేమం కోసం ప్రవేశపెట్టారు. కుటుంబ పెన్షన్, ఆశ్రయ



నియామకాలు, యుద్ధ గాయాల వేతనం, కుటుంబాలకు ఉచిత వైద్య చికిత్స, ఉచిత భూమి పంపిణీ మొదలగునవి. రైల్వే చార్జీల పెంపు భారం పేదవ ర్గాలపై పడకుండా సంస్కరణలు చేపట్టారు. గ్రామీణ ప్రాంతాలకు తపాల సౌకర్యం విస్తరించారు. పౌర విమానయానా మంత్రిగా ఉన్నప్పుడు విమానయాన సంస్థలను జాతీయం చేయడం జరిగింది. అణగారిన కులాలకు తెగలకు రాజ్యాంగంలో రిజర్వేషన్లు కల్పించడంలో జగ్జీవన్ రామ్ కీలక పోరాటం చేశారు. 1977లో కాంగ్రెస్ ను విడిచిపెట్టి కాంగ్రెస్ ఫర్ డెమొక్రసీ( సి ఎఫ్ డి) అనే పార్టీ ఏర్పాటు చేసి జనతా పార్టీ కూటమిలో చేరారు. 1979లో భారత ఉప ప్రధానిగా పనిచేశారు. ఆ తర్వాత జనతా పార్టీతో విడిపోయి 1981లో కాంగ్రెస్( జె)ను స్థాపించారు. సెప్టెంబర్ 1976 నుండి ఏప్రిల్ 1983 వరకు భారత స్పోర్ట్స్ అండ్ గైడ్స్ అధ్యక్షుడిగా ఉన్నారు. 1952లో జరిగిన తొలి ఎన్నికల నుండి 1986 లో మరణించే వరకు పార్లమెంటు సభ్యునిగా కొనసాగారు.1936 నుండి 1986 వరకు 50 సంవత్సరాలు నిరంతరాయంగా పార్లమెంటులో ప్రాతినిధ్యం వహించడం ప్రపంచ రికార్డు. భారతదేశంలో అత్యధిక కాలం 30 సంవత్సరాలు కేబినెట్ మంత్రిగా పనిచేసిన వ్యక్తిగా మరో రికార్డు కలిగి ఉన్నారు. 1986 జూలై 6 న న్యూఢిల్లీలో బాబు జగ్జీవన్ రామ్ మరణించారు ఆయన అంత్యక్రియల స్థలానికి స్మారక చిహ్నాన్ని ఏర్పాటు చేసి సమతా స్థల్ ( సమానత్వ స్థలం ) అనే పేరు పెట్టారు. ప్రతి సంవత్సరం ఏప్రిల్ 5న భారతదేశం ఆయన పుట్టిన రోజును పురస్కరించుకొని సమతా దివస్ జరుపుకుంటుంది. వారి ఆదర్శాలను త్యాగాలను గుర్తు చేసుకుంటూ ఘన నివాళి అర్పించుకుంటాము. బాబు జగ్జీవన్ రామ్ ఆచరించిన ఆదర్శాలు, ప్రమాణాలు, అంకిత భావం దేశానికి ముఖ్యమైన వారసత్వం. బాబు జగ్జీవన్ రామ్ ప్రజ్ఞ, కుల వివక్ష విముక్తి పోరాటం, ప్రజలతో వారి అనుబంధం వారిని రాజకీయంలో శిఖరాగ్రస్థాయికి చేర్చింది. సామాజిక సంకెళ్లతో బంధించ బడిన వ్యవస్థను అద్భుత మేథో శక్తితో బద్దలు కొట్టి సమాజ అసమానతలను రూపుమాపిన సంఘ సంస్కర్త. వారి జీవితం భవిష్యత్ తరాలకు ప్రేరణ మరియు స్ఫూర్తిదాయకం.

**వేంకటరమణ గిలకత్తుల.**

**9866878769.**

# వ్యవసాయంపై రైతులకు తగ్గుతున్న ఆసక్తి.. అసలు కారణమిదే!

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

ఒకనాడు పల్లెలు అన్ని రకాల ధాన్యాలతో కళకళలాడేవి. ఆడంబరాలకు డబ్బు లేకపోయినా తినడానికి ఏ లోటు లేకుండా ఉండేది. కానీ, రోజులు మారాయి. రైతు కూడా పప్పులు సహా బియ్యం కూడా కొని తెచ్చుకోవాల్సిన పరిస్థితి వచ్చింది. గతంలో సాగుతోపాటు అంతరపంటలుగా కూరగాయల సాగు పల్లెల్లో జోరుగా సాగేది. ఏ ఇంటి ఆవరణలో చూసినా చిక్కుడు కాయ, సొరకాయ, బీరకాయ పాదులు సహజంగా కనిపించేవి. కానీ, ఇప్పుడు ఆ ఆసక్తి రైతుల్లో తగ్గిపోవడంతో నిత్యావసర సరుకులు చుక్కలనంటుతున్నాయి.మార్కెట్లో దొరుకుతున్న వాటిని తింటుండడంతో అదే స్థాయిలో రోగాలూ వెంటాడుతున్నాయి. ఫలితంగా వైద్యానికి బోలెడు ఖర్చు చేయాల్సిన పరిస్థితులు ఉన్నాయి.సారవంత భూములున్నా..దేశంలోని ఇతర రాష్ట్రాలతో పోలిస్తే తెలంగాణలో సారవంతమైన భూములు ఎక్కువ. ఇక్కడ పంటలు అధికంగా పండించే చాన్స్ ఎక్కువగానే ఉన్నది. కానీ.. సరైన సాగు పద్ధతులు లేకపోవడంతోపాటు పెట్టుబడి కూడా ఎక్కువ కావడంతో ధరల పెరుగుదలపై తీవ్ర ప్రభావం పడుతున్నది. గతంలో పల్లె జనాభాలో 70శాతానికిపైగా రైతు కుటుంబాలు ఉండేవి. ఆ కుటుంబాల్లోనూ దాదాపుగా అందరూ వ్యవసాయంలో భాగస్వాములు అయ్యేవారు. దీంతో రైతు కూలీలు, యంత్రాలతో అవసరాలు తక్కువగా ఉండేవి. కానీ, ఇప్పుడు పల్లెల్లో రైతులు 50శాతం కూడా లేరు. ఆ కుటుంబాల్లో ఒకరిద్దరు మినహా మిగితావారు వ్యవసాయ పనులకు దూరంగానే ఉంటున్నారు. నిజానికి పల్లెల్లో వ్యవసాయం ఇప్పుడు ప్రధాన వృత్తి కాదు. రియల్ ఎస్టేట్, రిటైల్ షాపులు సహా బట్టల దుకాణాలు, చికెన్ షాపులు ఇలా ఎన్నో ఉప వృత్తుల వైపు రైతు కుటుంబాలు దృష్టి సారిస్తున్నాయి. ఫలితంగా వ్యవసాయం, అంతరపంటలపై ఎవరికీ పెద్దగా ఆసక్తి ఉండటం లేదు. గతంలో ప్రతి ఇంటికీ కూరగాయల పాదులు, కోళ్లు, మేకలు, గొర్రెలు, ఆవులు, బర్రెల పెంపకం ఉండేది. కానీ, ఇప్పుడు వాటి పెంపకం రైతు కుటుంబాల జీవనశైలికి ఆటంకంగా మారింది. ఏదైనా పెళ్లి పేరంటానికి వేరే ఊరికి వెళ్లాల్సి వస్తే కోళ్లు, మేకలు, గేదెల కోసం ఎవరో ఒకరు తప్పక ఉండాల్సి వస్తుంది. అందుకు చాలామంది సిద్ధంగా లేకపోవడంతో వాటి పెంపకమే తగ్గిపోయింది. పల్లెల్లోకి కూడా ప్యాకెట్ పాలు వస్తుండటంతో ఆవులు, బర్రెలను పెంచాల్సిన అవసరం ఏమున్నది? అనే ప్రశ్నలు వస్తున్నాయి. గతంలో అంతరపంటలు సహా ప్రధాన పంటలకు విత్తనాలు సొంతంగా అభివృద్ధి చేసుకునేవారు. ఇప్పుడు కంపెనీలే విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుండటం.. అంతరపంటల విత్తనాలు నాసిరకంగా ఉంటుండటంతో చాలామంది రైతులు శ్రద్ధ చూపడంలేదు. ఫలితంగా గ్రామాల్లో ఆదాయం చాలా తగ్గిపోయింది. ఒకప్పుడు బోడకాకరకాయ పల్లెల్లో పెంటలపై మొలిచేది. వాటిని చాలామంది తినేవారు కూడా కాదు. కానీ, ఇప్పుడు పట్టణాల్లో దాని ధర కిలో 200పైమాటే. ఇలా అనేక కూరగాయల ధరలు పెరిగిపోవడానికి కారణం రైతులు ఆయా పంటల ఉత్పత్తిపై ఆసక్తి చూపకపోవడమే. ప్రభుత్వాలు, ప్రధానంగా వ్యవసాయాధికారులు తగిన సలహాలు ఇస్తే పల్లెలు సిరిసంపదలతో తులతూగుతాయిపూర్వం రైతులు వరి, పెసర, కంది సజ్జలు, నువ్వులు, ఉలవలు, రాగులు, మినుములు పజ్జొన్నలు, ఎర్ర జొన్నలు, తెల్ల జొన్నలు, మక్కజొన్న, బుడ్డ శనగలు, అలసంద, గోధుమ తదితర పంటలు సాగు చేసేవారు. ఈ సంప్రదాయ వ్యవసాయం వల్ల పల్లెల్లో గ్రామీణ స్వయం పోషక విధానం ఉండేది. కానీ.. ఇప్పుడు చిరుధాన్యాలు, ఆరుతడి పంటల సాగు తగ్గిపోయింది. దీంతో మనం చిరుధాన్యాలు, పప్పు దినుసులు దిగుమతి చేసుకోవాల్సిన




పరిస్థితి వచ్చింది. దాంతో లక్షల టన్నుల వ్యవసాయ ఉత్పత్తులు తగ్గిపోతున్నాయి. ఫలితంగా రాష్ట్రంలో ధరలు పెరుగుతున్నట్లు సర్వేలు చెబుతుండగా.. సామాన్యుడు బతకలేని పరిస్థితికి వచ్చింది.

**కార్పొరేట్ సాగు తప్పదా?**

చాలా రైతు కుటుంబాలు వ్యవసాయం నుంచి తప్పుకుంటుండటంతో రాబోయే రోజుల్లో కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంలోకి అడుగు పెడతాయి. రైతులనుంచి భూమి లీజుకు తీసుకుని వ్యవసాయం చేస్తాయి. పూర్తి యాంత్రీకరణతో ఆహార ఉత్పత్తులపై పూర్తి ఆజమాయిషీ సాధిస్తాయి. అప్పుడు కిలో రూ. 1000 అయినా ఆశ్చర్యం ఉండదు. పైగా కార్పొరేట్ కంపెనీలు అగ్రదేశాలకు ఎగుమతి చేయడానికే ఎక్కువ ఆసక్తి చూపుతాయి.. కాబట్టి మన దేశంలో పండే పంటలు మనం తినే అవకాశం కూడా మనకి దక్కుతుందో? లేదో?. కార్పొరేట్ కంపెనీలు వ్యవసాయంపై ఆజమాయిషీ సాధిస్తే దేశంలో ఆహార లభ్యత సహా ఆహారపుటలవాట్లు కూడా వారే నిర్దేశించే పరిస్థితి వస్తుంది. ప్రభుత్వాలు

# హెచ్ సి యు భూముల వేలాన్ని వెంటనే నిలిపివేయాలి....

**-అవునూరి మధు**

**-అక్రమ అరెస్టులను అక్రమ అరెస్టులను నిలిపివేయాలి..**

**-ఆరు గ్యారెంటీలను అమలు చేయండి..**

**-సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అవునూరి మదన్న జిల్లా నాయకుల అక్రమ అరెస్టులను ఖండించండి**

**-ఖమ్మం జిల్లా కార్యదర్శి వై ప్రకాష్**



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్**

సింగరేణి(కారేపల్లి ఏప్రియల్ 3)మండలం నుండి ముఖ్య కార్యకర్తలు ఖమ్మం పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో సింగరేణి మండల సిపిఐ ఎంఎల్ పార్టీ నాయకులు పాల్గొన్ని, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ హెచ్ సి యు 400 ఎకరాల భూములను కాంగ్రెస్ ప్రభుత్వం వేల వేయడాన్ని నిలిపి వేయాలని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న విద్యార్థులపై లాఠీచార్జిని అక్రమ అరెస్టులను నిర్బంధాలను నిలిపివేయాలని నిరసన కార్యక్రమం చేస్తున్న సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు కామ్రేడ్ అవునూరి మదన్న ఖమ్మం జిల్లా కార్యదర్శి ఎం రాజేంద్రప్రసాద్ జిల్లా నాయకులు కే లక్ష్మీనారాయణ జుబజ్జురి వెంకటరామిరెడ్డి ఐ వెంకన్న సుభాని పటేల్ తదితర పదిమంది నాయకులను గురువారం ఖమ్మం పార్టీ కార్యాలయంలో పోలీసులు నిర్బంధపు అక్రమ అరెస్టులను చేయటం జరిగింది. ఈ దాడులను చర్యలను అక్రమ అరెస్టులను ప్రజలు ప్రజాస్వామ్యవాదులు తీవ్రంగా ఖండించాలని అరెస్టు చేసిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూహెచ్ సి యు భూముల వేలాన్ని వ్యతిరేకిస్తూ విద్యార్థులు ప్రజలు ప్రజాస్వామ్యవాదులు మేధావులు వామపక్ష నాయకులు నిరసన వ్యక్తం చేస్తుండగా ఆరు గ్యారెంటీ లతోఏటు ఏడవ గ్యారెంటీ ప్రజాస్వామ్య పరిరక్షణ అమలు చేస్తానని ఎన్నికల ముందు ప్రగల్బాలు పలికి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ రేవంత్ రెడ్డి ప్రభుత్వం ప్రశ్నించే గొంతులను ప్రజాస్వామ్య హక్కులను కాలరాస్తూ నిర్బంధంగా ఉక్కుపాదంతో అలసివేయస్తుందని ఇలాగనే పాలన కొనసాగితే గత ప్రభుత్వాలకి పట్టిన గతే పడుతుందని తక్షణమే హెచ్ సి యు భూముల వేలాన్ని నిలిపివేయాలని అన్ని వర్గాల ప్రజలపై నిర్బంధాలను దాడులను అక్రమ అరెస్టులను ఆపివేయాలని అరెస్టు చేసిన నాయకులను విద్యార్థులను విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నాము.

---

# మా భూములను కాపాడండి సార్..

**-మంత్రి పొంగులేటికి వినతి చేసిన జీళ్లచెరువు రైతులు**

**-70ఏళ్ళ నుంచి సాగు చేసుకుంటున్న దళితుల భూములను సర్వే చేస్తున్న అధికారులు**

**-తమ బతుకుదెరువు లాక్కుంటే మరణమే అన్న రైతులు**

**-రైతుల పక్షాన మంత్రితో మాట్లాడిన పెండ్ర అంజయ్య..,-సానుకూలంగా స్పందించిన మంత్రి పొంగులేటి..**

**-రైతులకు అన్యాయం చేయొద్దంటూ ఆర్డీవో , తహసీల్దార్ కు ఆదేశించిన మంత్రి పొంగులేటి**





**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్....**

గత డెబ్బై సంవత్సరాలుగా తమ తాతల తండ్రుల కాలం నుంచి సాగుచేసుకుని జీవనం వెల్ల దీసుకుంటున్న జీళ్ళచెరువు గ్రామానికి చెందిన నిరుపేద దళిత, బీసీ రైతులు రాష్ట్ర రెవెన్యూ గృహనిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని కలిసి వినతి చేశారు. తమ భూములలో రెవెన్యూ అధికారులు అకస్మాత్తుగా సర్వే చేయడం తట్టుకోలేని రైతులు గురువారం మంత్రి కూసుమంచి మండల పర్యటనలో భాగంగా ధర్మతండాకు రావడంతో వినతిపత్రం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య ఆధ్వర్యంలో సుమారు 40మంది రైతులు మంత్రిని కలిసి గోడు వెళ్ళబోసుకున్నారు. జీళ్లచెరువులోని సర్వే నంబర్ 430లో సుమారు 40మంది రైతులు భూమి సాగు చేసుకుంటుంటే, గురువారం అకస్మాత్తుగా రెవెన్యూ అధికారులు భూమి సర్వే చేయడంతో ఏంటని వారు మంత్రికి వివరించారు. ఈ భూమిని గడిచిన 70ఏళ్ళ నుంచి సాగు చేసుకుంటున్నామని, దరణి వల్ల కొంతమందికి పాస్ పుస్తకాలు వచ్చాయి, కొంతమందికి రాలేదని మంత్రికి వివరించారు. మహిళా రైతులు మంత్రి ఎదుట కన్నీరు మున్నీరైయ్యారు. దీంతో స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి వారి సమస్య పట్ల సానుకూలంగా స్పందించారు. తక్షణమే ఆర్డీవో నర్సింహారావు, తహసీల్దార్ కరుణశ్రీ ని పిలిచి వివరాలు అడిగి తెలుసుకున్నారు. కూసుమంచి మండలానికి వందపడకల ప్రభుత్వ ఆసుపత్రి మంజూరైందని, దానిని నిర్మించేందుకు ప్రభుత్వ స్థలం అప్పగించాలని సర్వే చేస్తున్నామని వారు చెప్పడంతో రైతులంతా విస్మయానికి గురైయ్యారు. దీంతో పెండ్ర అంజయ్య మాట్లాడుతూ ఈ సర్వే నంబర్లో కుటుంబానికి ఒక ఎకరం, అర్థ ఎకరం భూమి జీవనాధారంగా మలుచుకుని వారంతా జీవితం ఎల్లదీస్తుంటే ప్రభుత్వ అధికారులు సర్వే చేస్తూ భయాందోళనకు గురి చేస్తున్నారని అన్నారు. ఆ భూముల విషయంలో సర్వే ఆపకపోతే ఆత్మహత్యే చరణ్యమని రైతులు మంత్రికి వివరించారు. ఇదే గనుక జరిగితే మరణమే శరణ్యమని మంత్రి పొంగులేటికి సమస్య విన్నవించారు. వినతి పరిశీలించిన మంత్రి వెంటనే ఆర్డీవో, తహసీల్దార్ కరుణ శ్రీని సమస్య పరిష్కారం అయ్యే విధంగా చూసి రైతులకు అన్యాయం జరగవద్దని సూచించారు. రైతులంతా దళితులని వారికి గతంలో ప్రభుత్వాలు అందజేసిన భూమి ఇప్పుడు తీసుకుంటే ఎలా అని మంత్రి అధికారులను హెచ్చరించారు సమస్య లేకుండా పరిష్కరించాలని, అవసరం అయితే వేరే అవకాశం ఉంటే చూడాలని వారిని ఆదేశించారు. వినతిపత్రం అందజేసిన వారిలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పెండ్ర అంజయ్య, కొండా శ్రీనివాస్ రావు, కాసాని వెంకన్న, బాలబోయిన శ్రీను, రైతులు మడిపల్లి ప్రసాద్, చింతలపాటి రామకృష్ణ, గోపి హరినాథ్, గోపి మల్లేష్, బాలబోయిన , గుమ్మడెల్లి వెంకన్న, నాగలక్ష్మి, దళిత రైతులు సుమారు 50మంది పాల్గొన్నారు.

---

# క్రిష్ణారెడ్డి జీవితం తెరిచిన పుస్తకం... సోమయ్య

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



అమరజీవి సీపీఎం పార్టీ సీనియర్ నాయకుడు శాఖం క్రిష్ణారెడ్డి జీవితం తెరిచిన పుస్తకమని సీపీఎం రాష్ట్ర నాయకులు పి సోమయ్య అన్నారు.మండల పరిధిలోని సిద్ధిక్ నగర్ గ్రామంలో గురువారం శాగం క్రిష్ణారెడ్డి సంస్మరణ సభ మండల కమిటీ సభ్యులు యరమాల మాధవరెడ్డి అద్యక్షతన గురువారం ఏర్పాటు చేసారు.ముందుగా క్రిష్ణారెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ క్రిష్ణారెడ్డి పార్టీ అభివృద్ధి కోసం పేద బడుగు బలహీన వర్గాలతోపాటు దళితుల అభ్యున్నతికి నిత్యం పరితపించే వాడన్నారు.ఒకవైపు పార్టీ మండల నాయకుడిగా మరోవైపు సొసైటీ ఉపాధ్యక్షుడు గా సంపూర్ణమైన బాధ్యతలు నిర్వహిస్తూ రైతులకు అందుబాటులో ఉంటూ మండలంలో ఉన్న రైతుల నుంచి మంచి వ్యక్తిగా గుర్తింపు పొందారని కొనియాడారు.తుదిశ్వాస విడిచేవరకు కుటుంబం కంటే పార్టీ నే మిన్నగా భావించే క్రిష్ణారెడ్డి లాంటి నాయకుడు మరణించడం అత్యంత బాధకరమన్నారు. నిజాయితీ నిబద్ధత కలిగిన క్రిష్ణారెడ్డి ని కోల్పోవడం మార్కిస్టు పార్టీ కి కుటుంబానికి గ్రామానికి తీరని లోటని ఆయన ఆశయ సాధన కోసం నాయకులు కార్యకర్తలు పాటుపడలన్నారు. క్రిష్ణారెడ్డి కుటుంబానికి పార్టీ అండగా ఉంటుందన్నారు. ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు కొప్పుల క్రిష్ణయ్య జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు భూక్యా వీరభద్రం బొంతు రాంబాబు జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి క్రిష్ణ డివిజన్ కమిటీ సభ్యులు దుగ్గి క్రిష్ణ చింతనిప్పు చలపతిరావు,మండల కార్యదర్శి చెరుకుమల్లి కుటుంబరావు బాణాల శ్రీనివాస్ రావు సుంకర సుధాకర్ సొసైటీ డైరెక్టర్ సంక్రాంతి నర్సయ్య బోయినపల్లి శ్రీనివాస్ రావు పగిడపల్లి కాటయ్య షేక్ అఫ్జల్ మిద్దె రామారావు పురుషోత్తం మోత్కూరి వెంకటేశ్వర్లు ఆనుమోలు రామారావు అన్నారపు వెంకటేశ్వర్లు యరమాల రాజశేఖర్ రెడ్డి జయబలమాల యోహాను గోపయ్య గుడిమెట్ల మోహన్ రావు గుమ్మా నరసింహ రావు మాజీ సర్పంచ్ లు పాముల వెంకటేశ్వర్లు అప్పం సురేష్ మట్టా బాబు తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలి

**సూర్య ప్రతినిధి ఖమ్మం**




ఖమ్మం నియోజకవర్గ పరిధిలో ఖమ్మం నగర పాలక సంస్థ 3వటౌన్ డివిజన్ కార్పొరేటర్లు, డివి జన్ అద్యక్షులు ముఖ్యనాయకు లతో స్థానిక ఎమ్మెల్యే వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ స్థానిక జిల్లా పార్టీ కార్యాల యంసంజీవరెడ్డి భవన్ లో సమావేశమయ్యారు జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నందు ఖమ్మం నియోజకవర్గం పరిధిలోని ఖమ్మం నగర పాలక సంస్థ డివిజన్ కార్పొరేటర్లతో సమావేశమైన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ.... కాంగ్రెస్ పార్టీ ఈ దేశానికి ఎనలేని సేవ అందించిందని ఆ సేవ అభివృద్ధి ఫలాలతోనే ఈనాడు దేశం నడుస్తుందని అది మరిచిన బిజెపి నిరంకుశ పాలనకు చరమగీతం పాడాలని ఏఐసీసీ బృహత్కర కార్యక్రమాన్ని తీసుకొని గ్రామ గ్రామాన, డివిజన్లో ప్రతి బూత్ స్థాయిలో కార్యకర్తలు నాయకులు జాతీయ జెండాను చేత బోని జై బాపు! జై భీమ్!! జై సంవిధాన్!!! యాత్ర పేరుతో పాదయాత్ర చేయాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అందిస్తున్న సంక్షేమ పథకాలను అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తూ బిజెపి ప్రభుత్వం రాజ్యాంగంపై దాడి అంబేద్కర్ ఆశయాలను నీరుగారుస్తూ మహాత్మా గాంధీ స్ఫూర్తిని దెబ్బతీసే విధంగా వారి పరిపాలన కొనసాగుతుందని, ఈ యాత్ర ఉద్దేశమని ఈ దేశానికి భావితరాలకు మంచి జరగాలని వారి భవిష్యత్ కు ఎప్పటినుంచో పునాదులు పడాలని అది కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని ఈ సభ ముఖ్యంగా ముఖ్య కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడినారు కార్యక్రమంలో పాటు 3 వ టౌన్ ఇంచార్జి, బ్లాక్ కాంగ్రెస్ అద్యక్షులు యర్రం బాలగంగాధర్ తిలక్,కార్పొరేటర్లు కమర్తపు మురళీ,గజ్జల లక్ష్మీ వెంకన్న, కన్నం వైష్ణవిప్రసన్న, జిల్లా ఐ ఎన్ టియు సి అద్యక్షులు కొత్తా సీతారాములు,నగర ఓబిసి సెల్ అద్యక్షులు బాణాల లక్ష్మణ్, మార్కెట్ కమిటి డైరెక్టర్ బోజెడ్ల సత్యనారాయణ, నల్లపు శ్రీనివాస్, జాకీర్ హుస్సేన్, సాదె శంకర్,యాసబోయిన శ్రీశైలం, బొమ్మ ఉదయ్. లక్కీ. బెజ్జం గంగాధర్ తదితర త్రీ టౌన్ కాంగ్రెస్ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారు

**-ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందించడమే ప్రభుత్వ ధ్యేయం**

**-పాలేరు ప్రజలు ఏ కష్టం వచ్చినా నా ఇంటి తలుపులు తెరిచే ఉంటాయి**

**-ఖమ్మం రూరల్, ఎదులాపురం మున్సిపాలిటీ లో పర్యటించిన మంత్రి పొంగులేటి**







**ఖమ్మం రూరల్ సూర్య మెజార్ న్యూస్**

ఇందిరమ్మ రాజ్యంలో ప్రతి పేదవాడు సుఖసంతోషాలతో ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ఉండాలన్నదే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయం. పాలేరు ప్రజలకి తల తాకట్టు పెట్టి అయినా ఇచ్చిన మాట నిలబెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం. పాలేరు ప్రజలకు ఏ కష్టం వచ్చినా నా ఇంటి తలుపులు 24గంటలు తెరిచే ఉంటాయి అని రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. గురువారం ఆయన మండలం లో విస్తృత పర్యటన చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా మెరుగైన విద్యుత్ ను అందించేందుకు ప్రభుత్వం సబ్ స్టేషన్లను డెవలప్ చేస్తుందని, రెవిన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఇందులో భాగంగా ఏదులాపురం మున్సిపాలిటిపరిధిలోని మద్దులపల్లిలోబీటీరోడ్డు, వరంగల్ క్రాస్ రోడ్ లో విద్యుత్ సబ్ స్టేషన్, ఖమ్మం రూరల్ మండలంలోని గూడూరుపాడు లో బీటీరోడ్డు, కస్నతండలో బీటీరోడ్డుకు శంకుస్థాపనలు చేశారు. అలాగే కాచిరాజుగూడెం, ఎంవీ, పాలెంలో పరామర్శలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు.. సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడెద్దుల గుర్రంలా పరుగులు పెడుతుందన్నారు. ఆర్థిక పరిస్థితులు సరీగా లేకున్నా ప్రజల అవసరాలను తల తాకట్టు పెట్టి%ష్ట్ర% తీరుస్తామన్నారు. ప్రజా ప్రభుత్వం ఏర్పటైన 16 నెలల కాలంలో అన్ని శాఖలను ప్రక్షలన చేసి, ప్రజలకు మేలు చేసే పనులను ప్రభుత్వం చేస్తుందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలు ఏమి కోరుకుంటున్నారో వాటినే చేస్తామన్నారు. ఇందిరమ్మ రాజ్యం అంటే పేదల రాజ్యం అని ఇందులో అందరు సుఖసంతోషాలతో జీవిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, రాష్ట్ర కాంగ్రెస్ యువజన సంఘం నాయకులు రాంరెడ్డి శ్రీచరణ్ రెడ్డి, జిల్లా కలెక్టర్ ముజ్జిల్ఖాన్, ఆర్డిఓ నర్సింహారావు, తహశీల్దార్ రాంప్రసాద్, ఏసీపీ తిరుపతి రెడ్డి, విద్యుత్ శాఖ ఏడీ రామకృష్ణ, ఏఈ జిల్లా ప్రభాకర్రావు, సిపిఐ సహాయకార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర సమితి సభ్యులు సిద్ధినేని కర్లకుమార్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజ్మీర రామ్మూర్తి, జిల్లా సమితి సభ్యులు పుచ్చకాయల కమలాకర్, చెరుకుపల్లి భాస్కర్, సీపీఐ మండల కార్యదర్శి పుచ్చకాయల సుధాకర్, మండల సమతి సభ్యులు దండి రంగారావు, వెంపటి సురేందర్, వెన్నల భాస్కర్, పొన్నెకంటి రామకృష్ణ, వెంపటి రాము, యువజన సంఘం సభ్యులు మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి, ఘనపొరపు ఉపేందర్, మిరియాల నరుణ్ తేజ్, మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మెన్ బైరు హరినార్బాబు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తేజావత్ పంతులానాయక్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మద్ది మల్లారెడ్డి, ధరావర్ రామ్మూర్తినాయక్, బండి జగదీష్: తమ్మినేని నవీన్, భూక్య సురేష్ నాయక్, అజ్మీర అశోక్ నాయక్, తిప్పని రాజశేఖర్రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెం వెంకట్ రెడ్డి, కుమకూరి వెంకటనారాయణ, చింతమళ్లడవి, కరుపుల రామయ్య, పొన్నెకుటి యాకూబ్, గునిగంటిటీ సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించింది

**- నిర్వాసితుల పునరావాసానికి సమగ్ర ప్రణాళిక ఆచరిస్తున్నారా..?**

**-లోక్ సభలో ప్రశ్నించిన ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి**

**-సమాధానమిచ్చిన కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్. పాటిల్**



**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**

నదుల అనుసంధానం పై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి పురోగతి సాధించిందో తెలపా ల్సిందిగా ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాం రెడ్డి గురువారం లోక్ సభలో ప్రశ్నించారు. నిర్వాసితుల పునరావసం కోసం సమగ్ర ప్రణాళికను రూపొందించి..ఆచరిస్తున్నారా అని అడిగారు. దీనికి కేంద్ర జల శక్తి మంత్రి సీఆర్.పాటిల్ లిఖిత పూర్వక సమాధానమిచ్చారు. కేంద్ర జల శక్తి మంత్రి.. ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డికి తెలిపిన వివరాలు ఇలా..లి భారత ప్రభుత్వం 1980లో జాతీయ దృక్పథ ప్రణాళిక (ఎన్ పీపీ)ని రూపొందించి, నదులను అనుసంధానం చేసే (ఐఎల్ ఆర్) పనిని నేషనల్ వాటర్ డెవలప్మెంట్ ఏజెన్సీ (ఎన్ డబ్ల్యూడీ ఏ) కి అప్పగించింది. లి 30 ఐ ఎల్ ఆర్ ప్రాజెక్టులు, పెనిన్సులర్ కాంపోనెంట్ కింద 16 లింక్ ప్రాజెక్ట్లు మరియు హిమాలయన్ కాంపోనెంట్ కింద 14 గుర్తించబడ్డాయి. జాతీయ దృక్పథ ప్రణాళిక కింద ఉన్న 30 ఐఎల్ ఆర్ ప్రాజెక్టలలో, 11 లింక్ ప్రాజెక్టల యొక్క వివరణాత్మక ప్రాజెక్ట్ నివేదికలు, 26 లింక్ ప్రాజెక్టల సాధ్యాసాధ్యాల, మొత్తం 30 లింక్ ప్రాజెక్టల ప్రీ-ఫీజిబిలిటీ నివేదికలు పూర్తయ్యాయి. లి ఐదు ప్రాజెక్ట్లు ప్రాధాన్యత లింక్ ప్రాజెక్ట్లుగా గుర్తించబడ్డాయి. అవి..కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్, గోదావరి-కావేరి లింక్ ప్రాజెక్ట్ (3 లింక్లను కలిగి ఉంటుంది) మరియు సవరించిన పర్బతి-కలిసింద్-చంబల్ (మార్పు చేయబడిన పీకేసీ) లింక్ ప్రాజెక్ట్. కెన్-బెట్వా లింక్ ప్రాజెక్ట్ మొదటి ఐఎల్ ఆర్ ప్రాజెక్ట్, దీని అమలు ప్రారంభమైంది. లి ఇక.. తెలంగాణ రాష్ట్రానికి సంబంధించి గోదావరి (ఇచ్ఛంపల్లి) - కృష్ణా (నాగార్జున సాగర్) లింక్, ప్రత్యామ్నాయ గోదావరి (ఇచ్ఛంపల్లి)-బీ. కృష్ణా (నాగార్జున సాగర్) లింక్.. ప్రాజెక్ట్ నివేదికలు పూర్తయినట్లు తెలిపారు.లి ప్రాజెక్ట్ ప్రభావిత ప్రజల స్థానభ్రంశం మరియు వారి పునరావాస సమస్యలను వివరణాత్మక అధ్యయనంతో వేగవంతంగ%=% పరిష్కరిస్తున్నాం.లి భూ సేకరణ, మరియు భూ పరిహారం చట్టం అమలు చేస్తూ..కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా పర్యవేక్షిస్తూ.. నిర్వహిస్తున్నట్లు వివరించారు.

# ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి....

**-రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి**

**-రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్న బియ్యం పంపిణీ**

**-యాసంగి సీజన్ లో కూడా రైతులకు బోనస్ చెల్లిస్తాం**

**-కస్నా తండా గ్రామంలో 8 కోట్ల 30 లక్షల రూపాయల అభివృద్ధి పనులు మంజూరు**

**-ఖమ్మం రూరల్ మండలం కస్నాతండాలో పర్యటించి బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి పొంగులేటి**

**ఖమ్మం సూర్య మేజర్ న్యూస్**



ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ ప్రజా సంక్షేమానికి కృషి చేస్తున్నామని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖామాత్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.గురువారం మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తో కలిసి ఖమ్మం రూరల్ మండలం కస్నాతండ గ్రామంలో కస్నాతండ - తోడేళ్ళ గూడెం రోడ్డు వయా మద్రికుంట వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ ప్రజా దీవెనలతో ఏర్పడిన ప్రభుత్వంలో మంత్రిగా ఉండటంలో పాలేరు ప్రజల ఆశీర్వాదం ఉందని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. 25 లక్షల 65 వేల 631 మంది రైతులకు 2 లక్షల వరకు రుణమాఫీ పూర్తి చేసామని అన్నారు.ఆర్థిక పరిస్థితిని బాగు చేసుకుంటూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం పెండింగ్ పెట్టిన 8 వేల 670 కోట్ల రూపాయలు రైతు బంధు నిధులను చెల్లించామని అన్నారు. వానాకాలం పంటలో సన్న రకం పండించిన ధాన్యానికి బోనస్ అందించామని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన పెట్టుబడి కంటే అధికంగా ఎకరానికి 12 వేల రూపాయలు రైతు భరోసా నిధులు అందిస్తున్నామని అన్నారు. యాసంగి లో కూడా రైతుల పండించిన ధాన్యానికి బోనస్ చెల్లిస్తామని మంత్రి తెలిపారు.ఉగాది పర్వదినం నుంచి రేషన్ కార్డు ద్వారా పేదలకు ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు. రాబోయే కొద్ది రోజులలో అర్హులైన వారికి నూతన రేషన్ కార్డుల జారీ చేస్తామని అన్నారు. పేదలకు దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లను అందిస్తామని, శ్రీరామ నవమి తర్వాత కస్నా తండా లో ఇండ్లు మంజూరు చేస్తామని అన్నారు. కస్నాతండ - తోడేళ్ళ గూడెం రోడ్ వరకు 3 కోట్ల 3 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసుకున్నామని, కస్నా తండా నుంచి ములకలపల్లికు 3 కోట్ల 74 లక్షల మంజూరయ్యాయని రాబోయే వారం రోజులలో ఈ పనులు ప్రారంభిస్తామని తెలిపారు. కస్నాతండా గ్రామంలో 8 కోట్ల 30 లక్షల విలువ గల పనులు మంజూరు చేసుకున్నామని, వీటిని క్రమపద్ధతిలో పూర్తి చేసుకుందామని అన్నారు. కమ్యూనిటీ హాల్, పల్లె దవాఖానా ఏర్పాటుకు చర్యలు





తీసుకుంటామని అన్నారు. జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, నేడు అనేక కార్యక్రమాల్లో మంత్రి పాల్గొన్నారని, విద్య , వైద్యం, వ్యవసాయ రంగాలలో ప్రజల సంక్షేమం కోసం దృష్టి సారించారని అన్నారు. వరదల సమయంలో 3 రోజుల వ్యవధిలో పది వేల రూపాయల పరిహారం అందించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అభివృద్ధి సంస్థ చైర్మన్ మువ్వా విజయ్ బాబు, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు, ఆర్డీఓ నరసింహా రావు, తహసీల్దార్ రామ్ ప్రసాద్, మండల వ్యవసాయ అధికారి, ప్రజా ప్రతినిధులు, సంబంధిత అధికారులు, పాల్గొన్నారు.